# ధాన్యం తూకంలో పారదర్శకంగా ఉండాలి


వివరాలు 22లో..

ప్రణాళికాబద్ధంగా ఏసంగి ధాన్యం కొనుగోలు కలెక్టర్

వరి కోతల ప్రకారం సకాలంలో ధాన్యం కొనుగోలు ప్రారంభం

నాణ్యమైన ధాన్యాన్ని చివరి గింజ వరకు మద్దతు ధరకు కొనుగోలు

తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | శుక్రవారం 28 మార్చి 2025 | పేజీలు-23

# కల్లలవుతున్న డాలర్ డ్రీమ్స్?




ఏ క్షణాన్నయినా ఏ కార్డయినా.. రద్దయే ప్రమాదం..!

ఎఫ్1 వీసాదారుల కష్టాలు ఇలా ఉంటే.. ఉద్యోగం చేస్తూ ఊ1ః వీసాలు తీసుకుని స్థిరపడ్డ తెలుగోళ్ల పరిస్థితి మరింత అగమ్యగోచరం.

అమెరికాలో జారీ అయ్యే హెచ్1బీ వీసాల్లో 78 శాతం మనోళ్లవే

తర్వాత గ్రీన్‌కార్డు తెచ్చుకోడానికి దీన్ని ప్రధాన ఆధారంగా వాడుకుంటారు.


ప్రస్తుతం 3 లక్షల 20 వేల మంది భారతీయులు హెచ్1బీ వీసాతో అమెరికాలో ఉంటున్నారు.



హైదరాబాద్

కల్లలవుతున్న డాలర్ డ్రీమ్స్.. ఏ క్షణాన్నయినా ఏ కార్డయినా.. రద్దయే ప్రమాదం..! ఎఫ్1 వీసాదారుల కష్టాలు ఇలా ఉంటే.. ఉద్యోగం చేస్తూ ఊ1ః వీసాలు తీసుకుని స్థిరపడ్డ తెలుగోళ్ల పరిస్థితి మరింత అగమ్యగోచరం. అమెరికాలో జారీ అయ్యే హెచ్1బీ వీసాల్లో 78 శాతం మనోళ్లవే. తర్వాత గ్రీన్‌కార్డు తెచ్చుకోడానికి దీన్ని ప్రధాన ఆధారంగా వాడుకుంటారు. ప్రస్తుతం 3 లక్షల 20 వేల మంది భారతీయులు హెచ్1బీ వీసాతో అమెరికాలో ఉంటున్నారు. కానీ.. ట్రంప్ సెకండ్ టర్మ్ స్టార్టయ్యాక వీళ్లకూడా సినిమా కష్టాలు స్టార్టయ్యాయి. ఉద్యోగాలకు భద్రతన్నదే కరువైపోయింది. ఇమ్మిగ్రేషన్- మిగతా 2లో

# సెర్ప్ లక్ష్యాల సాధనకు కట్టుదిట్టమైన చర్యలు



రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్

పెండింగ్ కమీషన్ బకాయిలు ఐకెపి కేంద్రాలకు చెల్లించేలా చర్యలు

స్టిచ్చింగ్ కేంద్రాల ద్వారా ప్రైవేటు ఆర్డర్లు సైతం చేపట్టాలి

నవంబర్ వరకు జిల్లా సమైక్య భవనాల నిర్మాణం పూర్తి చేయాలి

సెర్ప్ కార్యక్రమాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన పంచాయతీరాజ్ కార్యదర్శి

సంగారెడ్డి జిల్లాలో మహిళా సంఘాలకు పెట్రోల్ బంక్ కేటాయించడం రాష్ట్రానికే ఆదర్శం

## కల్లలవుతున్న డాలర్ డ్రీమ్స్?

-మొదటిపేజీ తరువాయి

చట్టాలు కఠినతరం, ఊడుతున్న ఉద్యోగాలు, అక్రమ వలసదారుల ఏరివేత, ప్రత్యేక విమానాల్లో పంపివేత, అమెరికా సరిహద్దు గోడ దూకుతూ భారతీయుడి మృతి..! అగ్రరాజ్యంలో మనోళ్ల సినిమా కష్టాలపై ఇలా వరుసబెట్టి వస్తున్న వార్తలకు పరాకాష్ట ఏంటంటే.. అమెరికాలో అప్పుల బాధ తట్టుకోలేక, మానసిక ఒత్తిడి భరించలేక గుడివాడ విద్యార్థి ఆత్మహత్య. మనోళ్ల డాలర్ డ్రీమ్స్ బద్దలైపోతున్నాయనడానికి ఇంతకంటే లైవ్ ఎగ్జాంపుల్ ఇంకేం కావాలి? టౌన్ పక్కకెళ్లొద్దురా.. డౌనైపోతావురా అని నెత్తీనోరూ బాదుకున్నా ఎవ్వరి చెవికీ ఎక్కలేదు. ఏ బంగారు సామీ విన్న పాపాన పోలేదు. మెరికాలో డొనాల్డ్ ట్రంప్ 2.0 పాలనలో దూకుడు, స్పీడ్‌తో ప్రపంచ దేశాలతోపాటు అమెరికన్లు కూడా ఇబ్బంది పడుతున్నారు. ఖర్చు తగ్గింపు పేరుతో అమెరికన్లను, మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్ పేరుతో విదేశీయులను ఇబ్బంది పెడుతున్నాడు. అక్రమ వలసదారులను దేశం దాటిస్తున్నారు. ఇమ్మిగ్రేషన్ నిబంధనలు కఠినతరం చేశారు. ఇక ఇప్పుడు వీసాల్లో కోత పెడుతున్నారు. తాజాగా విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసించాలనే కల చాలామంది విద్యార్థుల సొంతం. అందులోనూ అమెరికా వంటి అగ్రరాజ్యంలో చదువుకోవాలని ఆశపడేవారు ఎక్కువ. ఏటా ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు ఈ లక్ష్యంతో అమెరికా బాట పడుతుంటారు. అయితే, గత కొంతకాలంగా అమెరికా ప్రభుత్వం విద్యార్థి వీసాలు (ఈ?1)పై కఠిన వైఖరి అవలంబిస్తూ వీసా జారీల సంఖ్యను గణనీయంగా తగ్గిస్తోంది. 2023?24 ఆర్థిక సంవత్సరంలో ఏకంగా 41% వీసా దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యాయి, ఇది గత దశాబ్దంతో పోలిస్తే దాదాపు రెట్టింపు. అమెరికా విదేశాంగ శాఖ గణాంకాల ప్రకారం, 2023?24లో 6.79 లక్షల ఈ?1 వీసా దరఖాస్తులు వచ్చాయి. వీటిలో 2.79 లక్షలు (41%) తిరస్కరించబడ్డాయి. 2022?23లో 6.99 లక్షల దరఖాస్తుల్లో 2.53 లక్షలు (36%) ఆమోదం పొందలేదు. దీనికి భిన్నంగా, 2013?14లో 7.69 లక్షల దరఖాస్తుల్లో 1.73 లక్షలు (23%) మాత్రమే తిరస్కరణకు గురయ్యాయి. ఈ గణాంకాలు వీసా తిరస్కరణ రేటు గత పదేళ్లలో రెట్టింపు కంటే ఎక్కువగా పెరిగిందని స్పష్టం చేస్తున్నాయి. భారతీయ విద్యార్థుల విషయంలోనూ పరిస్థితి ఆందోళనకరంగా మారింది. 2024 తొలి 9 నెలల్లో ఈ?1 వీసాల జారీ 38% తగ్గినట్లు గణాంకాలు చెబుతున్నాయి. జనవరి నుంచి సెప్టెంబరు వరకు కేవలం 64 వేల మందికి వీసాలు మంజూరయ్యాయి, అంతకుముందు ఏడాది ఇదే కాలంలో ఈ సంఖ్య 1.03 లక్షలుగా ఉంది. కొవిడ్ తర్వాత భారతీయ విద్యార్థులకు వీసాలు ఇంతగా తగ్గడం ఇదే మొదటిసారి.

## పెండింగ్ కేసులపై సమీక్ష సమావేశం నిర్వహించిన

**పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ**

**సిద్దిపేట :** గజ్వేల్ డివిజన్ పోలీస్ అధికారులతో కమిషనర్ కార్యాలయంలో పెండింగ్ ఉన్న కేసులపై సమీక్ష సమావేశం నిర్వహించి 2023, 2024, 2025 అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులలో గ్రేవ్, నాను గ్రేవ్ కేసుల గురించి ఏసిపి. సీఐలను, ఎస్ఐలను పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధఅడిగి తెలుసుకున్నారు. ఎస్ఓపి ప్రకారం కేసుల పరిశోధన ఉండాలి.కేసులలో పరిశోధన పారదర్శకంగా ఉండాలి.ఫిర్యాదుదారుల మర్యాదకు భంగం కలిగించవద్దు,మహిళల రక్షణకు పెద్దపీట వేయాలి.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.ఎస్ఓపి ప్రకారం కేసుల పరిశోధన ఉండాలి,కేసులలో పరిశోధన పారదర్శకంగా ఉండాలి, ఫిర్యాదుదారుల మర్యాదకు భంగం కలిగించవద్దు, మహిళల రక్షణకు పెద్దపీట వేయాలి, ఫోక్సో క్రైమ్ అగ్నెస్ట్ ఉమెన్ కేసులలో నిందితులను వెంటనే అరెస్టు చేసి 60 రోజుల లోపు కేసు పరిశోధన పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలి, సిసిటిఎన్ఎస్ లో కేసులకు సంబంధించిన డేటా ప్రతిరోజు ఎంట్రీ చేయాలి.రోడ్డు ప్రమాదాల నివారణ గురించి స్పీడ్ లేజర్ గన్ తో కేసులు నమోదు చేయాలి, దొంగతనాల కేసులలో అరెస్టు చేసిన నిందితులపై సస్పెక్ట్ షీట్స్ ఓపెన్ చేయాలి,

# సెర్ప్ లక్ష్యాల సాధనకు కట్టుదిట్టమైన చర్యలు

**సంగారెడ్డి, మార్చి 27 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :7**

సెర్ఫ్ సంస్థ నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనకు కట్టుదటమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్ అన్నారు.

గురువారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి, సెర్ఫ్ కార్యక్రమాల పై సెర్ఫ్ సీఈఓ డి. దివ్య తో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, డిఆర్డిఓ జ్యోతి తో కలిసి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి మాట్లాడుతూ యాసంగి మార్కెటింగ్ సీజన్ లో సెర్ఫ్ ద్వారా ఏర్పాటు చేయబోయే ఐకెపి కొనుగోలు కేంద్రాల సంఖ్య గణనీయంగా పెంచాలని రాష్ట్ర ముఖ్య మంత్రి నిర్ణయించారని తెలిపారు. ప్రస్తుతం 33 శాతం ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఈ సీజన్ నుంచి 50 శాతానికి పెంచేలా ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు.

జిల్లాలలో ఇతర శాఖల ద్వారా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాలు చేయలేని పక్షంలో ఆ కేంద్రాలను ఐకెపి లకు బదిలీ చేయాలని, అదనపు వరి ధాన్యం దిగుబడి నేపథ్యంలో నూతన కేంద్రాల ఏర్పాటు సైతం స్వశక్తి మహిళా సంఘాలచే ప్రారంభించాలని కలెక్టర్ లకు తెలిపారు. ఐకెపి కొనుగోలు కేంద్రాలకు అవసరమైన తేమ శాతం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, వేయింగ్ యంత్రాలు, ఇతర సామాగ్రి అందించాలని అన్నారు.

నూతనంగా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల మహిళా సంఘాల సభ్యులకు అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేసినందుకు పౌరసరఫరాల శాఖ నుంచి రావాల్సిన కమీషన్ మహిళా సంఘాలకు అందడం లేదని దీనిపై జిల్లా స్థాయిలో కలెక్టర్లు సమీక్ష నిర్వహించి పెండింగ్ కమీషన్ చెల్లింపులు పూర్తయ్యేలా చూడాలని, గన్ని బ్యాగులు రీకన్సిలేషన్ ప్రక్రియ చేపట్టాలని అన్నారు. స్వశక్తి మహిళా సంఘాలచే రైస్ మిల్లుల ఏర్పాటు ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. పౌర సరఫరాల శాఖ, సెర్ఫ్ సమన్వయంతో భారత ఆహార సంస్థకు బియ్యం సరఫరా చేసే దిశగా కార్యాచరణ తయారు చేసుకోవాలని అన్నారు.

దివ్యాంగులకు యూ.డి.ఐ.డి. కార్డుల జారీ ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా సమీక్షించి దివ్యాంగులకు నిర్ధారణ పరీక్షల నిర్వహణ కోసం స్లాట్ బుకింగ్ ప్రక్రియ ప్రారంభించాలని అన్నారు.

నిర్ధారణ క్యాంపుల నిర్వహణ కోసం ఆసుపత్రిలో అవసరమైన సదుపాయాల కల్పనకు ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ లకు సూచించారు. దివ్యాంగులకు ప్రభుత్వ కార్యాలయాల్లో అవసరమైన వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని, అవసరమైన నిధులు విడుదల చేయడం జరుగుతుందని అన్నారు.

కుటుంబంలో వృద్ధాప్య పింఛన్ పొందుతున్న వృద్దులు ఎవరైనా మరణిస్తే, వారి జీవిత భాగస్వామికి అర్హత ఉంటే వెంటనే పెన్షన్ మంజూరు చేయాలని కలెక్టర్ లకు సూచించారు. డిఆర్డిఓ, ఎంపిడిఓ, పంచాయతీ కార్యదర్శి, మున్సిపల్ కమీషనర్లతో సమావేశం నిర్వహించి ఇటువంటి కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు.

3 నెలలు ఫించన్ తీసుకోని లబ్ధిదారులు వలస వెళ్లినట్లు సిస్టమ్ నమోదు చేస్తుందని అన్నారు. వలస వెళ్లినట్లు నమోదు అయిన వివరాలను అధికారులు పరిశీలన చేసుకొని పెన్షన్ తీసుకోక పోవడానికి గల కారణాలు తెలుసుకోవాలని, లబ్ధిదారులు మరణిస్తే వివరాలను అప్ డేట్ చేయాలని అన్నారు.

ప్రతి ప్రభుత్వ పాఠశాలను స్వశక్తి మహిళా సంఘాలతో ట్యాగింగ్ చేసి స్కూల్ యూనిఫాం కుట్టు ప్రక్రియ సకాలంలో జరిగేలా చూడాలని అన్నారు. స్కూల్ యూనిఫాం కుట్టు పనులకు సంబంధించి అవసరమైన కటింగ్ మిషన్, ఇతర పరికరాలు సిద్ధం చేసుకోవాలని, మహిళా సంఘాల ద్వారా కుట్టు పనులు వేగవంతం అయ్యేలా చూడాలని, జూన్ నెల వరకు ఈ పనులు పూర్తి కావాలని అన్నారు.

స్కూల్ యూనిఫామ్ కుట్టు పనులకు సంబంధించి కూలీ క్రింద 50 రూపాయలు మాత్రమే వచ్చినట్లు మహిళా సంఘాల సభ్యులు చెబుతున్నారని, దీనిని క్షేత్రస్థాయిలో కలెక్టర్లు పరిశీలన చేసి పెండింగ్ చెల్లింపులకు సంబంధించిన బిల్లులు సమర్పించేలా చూడాలని, ప్రభుత్వానికి సమర్పించిన ప్రతి బిల్లు చెల్లింపు పూర్తవుతుందని అన్నారు. స్వశక్తి మహిళ సంఘాల ద్వారా సృష్టించబడిన స్టిచ్చింగ్ సెంటర్ లు పూర్తి స్థాయిలో వినియోగించేలా ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాలకు యూనిఫామ్ కుట్టిన తర్వాత ప్రైవేట్ గా కూడా కుట్టు పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.

మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ బంకులను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించారని, ముందుగా జిల్లా స్థాయిలో పెట్రోల్ బంకుల ఏర్పాటుకు అనువైన భూములు గుర్తించాలని అధికారులకు సూచించారు.

సంగారెడ్డి జిల్లాలో మహిళా సంఘాలకు పెట్రోల్ బంక్ కేటాయించడం రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచిందని, అదే మాదిరిగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో భూమి సేకరణ చేపట్టాలని అధికారులకు ఆయన తెలిపారు.

మహిళలచే చేపట్టే పెట్రోల్ బంక్ లలో ఎలక్ట్రిక్ వాహనాల చార్జింగ్ స్టేషన్, పిల్లలు ఆడుకునేందుకు ఆట స్థలం, క్యాంటీన్, చిన్న హోటల్ ఏర్పాటు చేసేందుకు వీలుగా ఉండాలని అన్నారు. మహిళా శక్తి మాల్స్ ఏర్పాటు కూడా అవకాశాలు కల్పించాలని అన్నారు. జిల్లా సమాఖ్య భవన నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు.

ఇందిరా మహిళా శక్తి బజార్ కింద షాప్స్ ఏర్పాటుకు ప్రతి జిల్లాకు లక్ష్యాలు నిర్దేశించడం జరిగిందని అన్నారు. ఇందిరా మహిళా శక్తి బజార్ లలో ప్రజలకు అవసరమైన సామాగ్రి అందుబాటులో ఉండాలని, బజార్ ఎల్లప్పుడూ ప్రజలతో కిటకిటలాడేలా ఏర్పాటు చేయాలని అన్నారు.

జిల్లాలలో వివిధ సమయాలలో నిర్వహించిన తనిఖీలలో అవకతవకలు గమనించి లైసెన్స్ రద్దు చేసిన పెట్రోల్ బంక్ లను మహిళా సంఘాలకు కేటాయించాలని అన్నారు.

మహిళా సంఘాల సభ్యులకు ప్రమాద బీమా, సాధారణ బీమా పథకం ప్రభుత్వం అమలు చేస్తుందని, మరణించిన మహిళా సంఘాల సభ్యుల సరైన డాక్యుమెంట్ లను పరిశీలించి సరైన లబ్దిదారులకు ఈ సహాయం అందేలా చూడాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షించి జిల్లాలో ఎంతమంది మహిళా సంఘాల సభ్యులు మరణించారు, వారిలో ఎంత మందికి ప్రమాద బీమా, సాధారణ భీమా అమలు అవుతుంది పరిశీలించి సంబంధిత లబ్ధిదారులకు సహాయం అందజేయాలని అన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ లో పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ అంబదాస్ రాజేశ్వర్, డి.ఈ.ఓ వెంకటేశ్వర్లు, అదనపు డిఆర్డిఓ జంగారెడ్డి, జి జి హెచ్ సూపరింటెండెంట్ అనిల్ కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగబద్ధమైన బాధ్యతలను విస్మరించిన మాజీ సిఎం కేసీఆర్

**మండిపడ్డ బిజెపి తెలంగాణ రాష్ట్ర ప్రధాన అధికార ప్రతినిధి, మీడియా ఇంచార్జ్ ఎన్.వి.సుభాష్**

**హైదరాబాద్ :** బీఆర్ఎస్ అధినేత, గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్ అసెంబ్లీ సమావేశాలకు హాజరు కావడం లేదని, రాజ్యాంగబద్ధమైన బాధ్యతలను విస్మరించి, ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడం సరికాదని తెలంగాణ రాష్ట్ర ప్రధాన అధికార ప్రతినిధి ఒ మీడియా ఇంచార్జ్ ఎన్.వి. సుబాష్ మండిపడ్డారు. కె. చంద్రశేఖర్ రావు (కేసీఆర్) దశాబ్ద కాలం అధికారంలో ఉన్నప్పటికీ, అధికారాన్ని కోల్పోయిన తర్వాత శాసనసభ సమావేశాలకు హాజరయ్యే బాధ్యతను పూర్తిగా విస్మరించారని ఆయన ఆరోపించారు. ప్రజల గొంతుకగా ఉండాల్సిన నాయకులు, ప్రజా సమస్యలను చర్చించాల్సిన అసెంబ్లీలో గైర్హాజరు కావడం బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. అదే విధంగా, హైదరాబాద్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి 100 రోజులుగా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) సమావేశాలకు హాజరు కాలేదు, ఇది పరిపాలనా వైఫల్యానికి, ప్రజా సమస్యల పట్ల నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమని అన్నారు. తమ విధులను నిర్వర్తించకుండా జీతాలు, ప్రభుత్వ సదుపాయాలను ఆస్వాదించడం నైతికంగా సరైనదేనా?" అని ఆయన ప్రశ్నించారు.

# క్వారీల్లో అక్రమంగా డంప్ చేస్తున్న నిందితులను పట్టుకొని కఠినంగా శిక్షించండి.

**-సిపిఐ కుతుబుల్లాపూర్ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్ డిమాండ్**

**కుత్బుల్లాపూర్ మార్చ్ 27(ప్రజా జ్యోతి)**

గాజులరామారం లోని సర్వేనెంబర్ 305,307లలో ఉన్న క్వారీలను కబ్జాదారులు పోలీస్ అధికారులు, రెవెన్యూ అధికారులు అంటే భయం లేకుండా రాత్రి కాకుండా పగలు కూడా టిప్పర్లను పెట్టి చదును చేస్తున్నారని, వారిని వెంటనే పట్టుకొని శిక్షించాలని సిపిఐ నాయకత్వం నేడు మండల రెవెన్యూ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ మల్లికార్జున రావు కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. నెల క్రితం రెవెన్యూ అధికారులు, హైడ్రాధికారులు అక్రమంగా దంపు చేస్తున్న టిప్పర్లను పట్టుకొని జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్లో అప్పగించి సీజ్ చేసినప్పటికీ భూకబ్జాదారులు ఎటువంటి భయం లేకుండా నెల తిరగకముందే మళ్లీ రాత్రి కాకుండా, పట్టపగలు రెవెన్యూ కార్యాలయం ఎదురుగ నుంచి టిప్పర్లలో పెద్దపెద్ద బండరాలను తీసుకువచ్చి క్వారీలను పూడుస్తున్నారని, ఆ టిప్పర్లకు బండరాళ్లు పడిపోకుండా ఎటువంటి రక్షణ లేదని ఒకవేళ అనుకోకుండా ఆ బండరాళ్లు కింద పడితే మరణించే పరిస్థితి కూడా ఉన్నదని, అలాంటి వారిపై రెవెన్యూ



అధికారులు చుట్టపు చూపుగా చిన్న చిన్న సెక్షన్లు వేసి చేతులు దులుపుకుంటే సరిపోదని వెంటనే వారి పైన కఠినమైన శిక్షలు వెయ్యాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నిన్న టిప్పర్లు వాటి వీడియోలను మరియు టిప్పర్ నెంబర్లను కూడా వినతిపత్రంతో జతపరచడం జరిగింది. రానున్న రోజుల్లో హైడ్రా ప్రజావాణిలో కూడా ఫిర్యాదు చేస్తామని సిపిఐ నాయకులు అన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి సదానంద్, సిపిఐ నాయకులు రవి, సామెల్, ప్రభాకర్, జంబు, కార్తీక్ పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి రాజీవ్ యువ వికాసంపథకం పై వినతిపత్రం అందచేసి, వాయిదా లేకుండా ధ్రువీకరణ పత్రాలు జారీ చేయాలని కోరిన వేదిక

**కుత్బుల్లాపూర్ మార్చ్ 27(ప్రజా జ్యోతి)**



టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి సూచనల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతీ యువకులకు అండగా ఉండడానికి ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన రాజీవ్ యువ వికాసంపథకం కొరకు అవసరమైన ఆదాయము మరియు కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేయడంలో జాప్యం జరగకుండా చూడాలని,దరఖాస్తు చేసుకున్నవారికి విలయినంత తొందరగా వాటిని అందించాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని దుండిగల్. తహశీల్దార్ ,బాచుపల్లి తహశీల్దార్ మరియు కుత్బుల్లాపూర్ తహశీల్దార్ వినతిపత్రం అందచేసిన కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి,నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి,కొంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్, ఓబీసీ సెల్ రాష్ట్ర జాయింట్ కో ఆర్డినేటర్ భరత్ గౌడ్,జక్కుల మల్లేష్,పరశురాం గౌడ్, ధర్మారెడ్డి,శ్రీనివాస్,దుండిగల్ మున్సిపాలిటీ ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతకింది సురేష్,జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శి చిరంజీవి,

# ప్రజాసేవలో మరో మైలురాయి కాలనీ అభివృద్ధికి కౌన్సిలర్ కృషి

**-కాలనీ ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే తన కర్తవ్యం కౌన్సిలర్ హేమాదేవేందర్ ముదిరాజ్**

**నందిగామ, మార్చ్ 27(ప్రజాజ్యోతి):**



ప్రజా సంక్షేమమే ధ్యేయం భవాని నగర్ కాలనీలో విద్యుత్ సమస్యను పరిష్కరించిన కౌన్సిలర్ వీరమోని హేమాదేవేందర్ ముదిరాజ్. కాలనీ అభివృద్ధి ధ్యేయంగా మున్సిపల్ నిధులకు తోడుగా తన సొంత నిధులతో అభివృద్ధికి మరో ముందడుగు వేసిన కౌన్సిలర్ హేమా దేవేందర్. గురువారం కొత్తూరు పురపాలికలోని ఆరవ వార్డు భవని నగర్ కాలనీలో రెండు విద్యుత్ లైన్లు ఒకదానిపై నుండి మరొకటి వెళ్లడంతో పెద్దగా గాలి వచ్చినప్పుడు ఒకదానికి ఒకటి తగిలి షార్ట్ సర్క్యూట్తో వీధిలైట్లు కాలనీలోని టీవీలు ఫ్రిజ్లు కాలిపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇట్టి సమాచారం కౌన్సిలర్ హేమ దేవేందర్ ముదిరాజ్ కి తెలియడంతో వెంటనే స్పందించి తన సొంత నిధులతో రెండు విద్యుత్ స్తంభాల లైన్లను ఒకదానికి ఒకటి తగలకుండా ఇనుపరాడ్ల సహాయంతో విద్యుత్ అధికారులతో లైన్లను వేరుచేసి షార్ట్ సర్క్యూట్ జరగకుండా తగిన చర్యలు తీసుకున్నారు. అదేవిధంగా మున్సిపల్ అధికారులతో సంప్రదించి వీధి లైట్లు తెప్పించి దానికి సంబంధించిన సామాగ్రి తన సొంత నిధులతో తెప్పించి విద్యుత్ సమస్యను పరిష్కరించారు. కాలనీకి సంబంధించి సమస్యలను అధికారుల సహాయంతో పాటు తన సొంత నిధులతో అభివృద్ధి పనులను చేపడుతున్న కౌన్సిలర్ హేమ దేవేందర్ ముదిరాజ్ కి



కాలనీవాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనిల్ వెంకటేష్ మున్సిపల్ ఎలక్ట్రిషన్లు ఎం రాజు మరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు పనులు కల్పించాలి

**-ఎంపీడీవో రమేష్ బాబు**



**కల్హే ర్. 27.మార్చ్.ప్రజా జ్యోతి**

సంగారెడ్డి జిల్లాలోని కల్హే ర్ మండల పరిధిలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు తప్పనిసరిగా పనులు కల్పించాలని.. తమ పంట పొలాలకు ఫార్మేషన్ రోడ్ ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మించుకోగలరు. గుర్తించిన మూడు స్థలాలలో ఫార్మేషన్ రోడ్డు పనులు ఉపాధి హామీ కూలీలు ద్వారా నిర్మించడం జరుగుతుందని మరియు రెండు కొత్తవాటికి ప్రతిపాదనలు ఉన్నాయని. రైతులు ముందుకు వచ్చి తమకు సంబంధించిన పట్టా పాస్ బుక్ యొక్క జిరాక్స్ కాపీలు సమర్పించి ఫార్మేషన్ రోడ్లను నిర్మించుకోగలరని. నీటి గుంతల నిర్మాణం కచ్చితంగా ఉపాధి హామీ కూలీల ద్వారా తమకు సంబంధించిన ప్రాంతాలలో నిర్మించుకొని నీటిని వృధా కాకుండా ఇంకుడు గుంతలలో నింపడం వలన నీటి సాంద్రత లెవెల్ పెరుగుతుందని రైతులు ఇట్టి సౌకర్యాన్ని వినియోగించుకోగలరని ఎంపీడీవో రమేష్ బాబు ఆదేశించారు. కల్హేర్ మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ సెక్రటరీలు, ఉపాధి హామీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. మండలంలో జరుగుతున్న పనుల గురించి పూర్తి సమాచారం సేకరించి నాణ్యత పనులను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో ఏపీవో వేణుమాధవ్, పంచాయతీ కార్యదర్శులు ఉపాధి హామీ సిబ్బంది గొప్ప ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్లిప్‌కార్ట్ 'ఏసి డీల్స్ సో గుడ్-ఇండియా రహేగా కూల్' ప్రచారం

**ముషీరాబాద్, మార్చి 27 (ప్రజా జ్యోతి) :**




భారత దేశ స్వదేశీ ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్ అయిన ఫ్లిప్‌కార్ట్ తీవ్రమైన వేసవి వేడిని ఎదుర్కోవడానికి చమత్కారం, సాటిలేని ఆఫర్‌లను మిళితం చేసి 'ఏసి డీల్స్ సో గుడ్-ఇండియా రహేగా కూల్' అనే కొత్త ప్రచారాన్ని ప్రారంభించినట్లు ఫ్లిప్‌కార్ట్ హెడ్ మార్కెటింగ్, మీడియా ప్రతీక్ శెట్టి గురువారం నగరలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ భారతీయ గృహాలు ఎదుర్కొంటున్న వేసవి సవాళ్లను వెల్లడిస్తూ ఫ్లిప్‌కార్ట్ ఈ కొత్త ప్రచారాన్ని ప్రారంభించిందన్నారు. ప్రచార రూపకర్త, 22 ఫీట్ ట్రైబల్ వరల్డ్‌వైడ్‌కు చెందిన ఎన్‌సిడి విష్ణు శ్రీవాత్సవ్ మాట్లాడుతూ మండుటెండలు కలిగించే చికాకును సున్నితమైన హాస్యంతో ఆకట్టుకునే రీతిలో వెల్లడిస్తుందన్నారు. ఈ ప్రచారం మార్చి 26 నుంచి 31 వరకు జరిగే ఫ్లిప్‌కార్ట్ కూలింగ్ డేస్‌తో పాటుగా జరుగుతుందన్నారు.


# అవినీతి అధికారి అరెస్ట్

**-లంచం తీసుకుంటుండగా పట్టుకున్న ఏసీబీ అధికారులు...**

**కుత్బుల్లాపూర్ మార్చి 27 (ప్రజా జ్యోతి)**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని జీడిమెట్ల సబ్ స్టేషన్ లో ఏఓ గా విధులు నిర్వహిస్తున్న సురేందర్ రెడ్డి ఓ వ్యక్తి నుండి లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు ప్రత్యక్షంగా పట్టుకున్నారు. ఏసీబీ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం వినియోగదారుడు 11 కేవీపీ విద్యుత్ లైన్ కు కేబుల్ వేయడానికి అనుమతులను కోరుతూ దరఖాస్తు చేసుకున్నాడు. ఇట్టి అనుమతులను ఆమోదించడం కోసం ఏవో సురేందర్ రెడ్డి బాధితుని వద్ద నుండి 30 వేల రూపాయలను డిమాండ్ చేశాడు. బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. రంగంలోకి దిగిన అధికారులు గురువారం వినియోగదారుడు అధికారి సురేందర్ రెడ్డికి నగదు రూపేనా డబ్బులు చెల్లిస్తుండగా ఏసీబీ అధికారులు ప్రత్యక్షంగా పట్టుకున్నారు. ఈ మేరకు ఏసీబీ అధికారులు కరెన్సీ నోట్లపై ఉన్న అధికారి వేలిముద్రలను సేకరించి నాంపల్లిలోని ప్రత్యేక కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు. అదేవిధంగా అవినీతి నిర్మూలించడానికి మీ దృష్టికి వచ్చిన అంశాలను 1064 టోల్ ఫ్రీ నెంబర్ కు గాని, 9440 446106, వాట్సాప్ నెంబర్ ద్వారా సమాచారం ఇవ్వవచ్చని తెలిపారు.





Press Note No. 43 Date: 27.03.2025

ASST. ENGINEER, TGSPDCL, JEEDIMETLA DIVISION IN ACB NET

On 27.03.2025 at 1445 hrs the AO Sri S.Surrender Reddy, AE, TGSPDCL, Jeedimetla Division was caught by ACB, City Range Unit-2 when he demanded and accepted Rs **30,000/-** as bribe from the complainant for showing official favour i.e. "to give work estimation to shift 11KV line and to lay cable for complainant's building". The Accused Officer there by performed his public duty improperly and dishonestly.

The bribe amount was recovered from the AO at his instance. The right hand fingers of the AO and the contact portion i.e. right front pocket of AO's trouser yielded positive in chemical test.

The AO Sri S.Surender Reddy, AE, TGSPDCL, Jeedimetla Division is being arrested and produced before the Hon'ble Prl. Special Judge for SPE and ACB cases, Court at Nampally, Hyderabad. The Case is under investigation.

CALL PHONE NUMBER 1064 (TOLL FREE NUMBER)

In case of demand of bribe by any public servant, the public are requested to contact Toll Free Number of A.C.B, i.e. 1064 for taking action as per law. ACB, Telangana can also be contacted through social media platforms WhatsApp (9440446106), Facebook (Telangana ACB), X/formerly Twitter(@TelanganaACB). The name and details of the victim/complainant will be kept secret.

P.R.O.
Anti-Corruption Bureau,
T.G., Hyderabad

# దామరగిద్దలో 6వ జిల్లాస్థాయి వాలీబాల్ టోర్నమెంట్

**చేవెళ్ల మార్చి 27(ప్రజా జ్యోతి):**

చేవెళ్ల మండలం దామరగిద్ద గ్రామంలో 6వ జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ఈ నెల 29,30వ తేదీలలో నిర్వహించినున్నట్లు వాలీబాల్ నిర్వాహకులు తెలిపారు. వాలీబాల్ పోటీలకు ఎంట్రీ ఫీజు రూ.500 చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకుని ఆయా టీమ్ వివరాలను తెలియజేయాలన్నారు. రూరల్ విభాగంలో మొదటి బహుమతి రూ.30వేలు, ద్వితీయ బహుమతి రూ.20వేలు, తృతీయ బహుమతి రూ.10వేలు, అదేవిధంగా ఓపెన్ - టూ ఆల్ విభాగంలో మొదటి బహుమతి రూ.50వేలు, ద్వితీయ బహుమతి రూ.30వేలు, తృతీయ బహుమతి రూ. 20వేలు విజేతలకు ఇవ్వడం జరుగుతుందన్నారు. రూరల్ విభాగంలోని క్రీడాకారులు ఆధార్ కార్డు అందజేయాలని. క్రీడాకారులు తమ స్వంత గ్రామం తరపున ఆడాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ నియమనిబంధనలు పాటించి వాలీబాల్ టోర్నమెంట్లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. టోర్నమెంట్ వివరాల కోసం680988771.9032113340,9550164093.8074063420 సంప్రదించాలని తెలిపారు.




# ప్రజా వ్యతిరేకమైన ప్యారానగర్ డంపింగ్ యార్డ్ రద్దు చేయాల్సిందే





**-ప్రజా ప్రభుత్వం అంటూనే ప్రజల గోడు వినరా ?**
**-చెత్త పోసేందుకు ప్రత్యామ్నాయాలు వెతకండీ**
**-సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు**
**-ప్యారానగర్ డంపింగ్ యార్డు వ్యతిరేక పోరాటానికి మద్దతుగా సిపిఎం సామూహిక నిరహార దీక్ష... ఏవో కి వినతిపత్రం**

**సంగారెడ్డి , మార్చ్ 27 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**

ప్రజా వ్యతిరేకమైన ప్యారానగర్ డంపింగ్ యార్డ్ రద్దు చేయాల్సిందే నని, రేవంత్ రెడ్డి సర్కార్ ప్రజా ప్రభుత్వం అంటూనే ప్రజల గోడు వినరా అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు అన్నారు. ఈరోజు ప్యారానగర్ డంపింగ్ యార్డు వ్యతిరేక పోరాటానికి మద్దతుగా సిపిఎం సామూహిక నిరహార దీక్షలను సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు ప్రారంభించారు. ఈ సందర్భంగా చుక్క రాములు మాట్లాడుతూ ప్రజా ఉద్యమాలను నిర్బంధాలతో అణచివేయాలని చూస్తే ప్రజలు మరింత తిరగబడతారని అన్నారు. ప్యారానగర్‌లో డంపింగ్ యార్డ్‌ను రద్దు చేయాలని ప్రజలు కోరుతున్నందున అధికారంలో ఉన్న ప్రభుత్వం ప్రజల పక్షాన నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్థానిక ప్రజల అభిప్రాయాలకు భిన్నంగా ఏకపక్షంగా డంపింగ్ యార్డ్ పెట్టాలని నిర్ణయించడం సరైంది కాదన్నారు. గుమ్మడిదల ప్రాంతమంతా పచ్చటి పాడి పంటలతో కళకళలాడుతదని, నిత్యం కూరగాయలు, ఇతర పంటలు హైదరాబాద్‌కు సరఫరా అవుతాయన్నారు. ప్యారానగర్‌కు ఒక పక్క పచ్చటి అడవులు, మరో పక్క ఎయిర్‌ఫోర్స్ ఉన్నాయనే విషయాల్ని సైతం అధికారులు విస్మరించి గుడ్డిగా చెత్త డంపింగ్ యార్డ్ పెట్టాలని నిర్ణయాలు తీసుకోవడం అనాలోచిత చర్య అన్నారు. ప్రజలంతా రోడ్లెక్కి వివిద రూపాల్లో ఆందోళనలు చేస్తున్నా అటు ప్రభుత్వం కానీ జిల్లా అదికారులు కానీ స్పందించకపోవడం సరైంది కాదన్నారు. డంపింగ్ యార్డ్‌ను రద్దు చేయాలని కోరుతూ ప్రజలు పోరాడుతున్నందున వాస్తవ పరిస్థితుల్ని గమనించి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాల్సిన భాద్యత జిల్లా కలెక్టర్‌పై ఉన్నదన్నారు. పట్నంలో పోగయ్యే లక్షలాది మెట్రిక్ టన్నుల చెత్తను పోసేందుకు పచ్చటి అడవులు, పాడి పంటలు పండే పొలాలు, ప్రజలు జీవించే గ్రామాల మధ్య కాకుండా జనజీవనముండే ప్రాంతాల్లో కాకుండా దూరపు కొండల్లో డంపింగ్ యార్డ్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్యారానగర్-నల్లవల్లిలో డంపింగ్ యార్డ్ పెడితే ఆ ప్రాంతమంతా కాలుష్య కోరల్లో చిక్కి ప్రజలు జీవించే పరిస్థితి లేకుండా పోతుందన్నారు. ఇప్పటికే పరిశ్రమలు వెదజల్లే కాలుష్యం వల్ల జిన్నారం, బొంతపల్లి,పటాన్‌చెరు ప్రాంతమంతా పరిసరాలు, పర్యావరణం దెబ్బతినడం వల్ల అక్కడ ప్రజలు జీవించలేకపోతున్నారన్నారు. డంపింగ్ యార్డ్ పెట్టి పచ్చగా ఉన్న గుమ్మడిదల ప్రాంతాన్ని చెత్తకుంపటి చేయొద్దని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.మల్లేశం, కె.రాజయ్య, అతిమేల మాణిక్, జి.సాయిలు, ఎం.నర్సింహులు, జిల్లా కమిటీ సభ్యులు నాగేశ్వర్, ప్రవీణ్‌కుమార్, యాదగిరి, కృష్ణ, నాయకులు వీరస్వామి, ఖయ్యాం, రమేష్ గౌడ్, నాగభూషణం, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# పలు సమస్యలపై అభివృద్ధి పనులపై అసెంబ్లీ లో వినిపించిన పిఎస్ సి చైర్మన్ గాంధీ

**శేరిలింగంపల్లి,మార్చ్ 27 (ప్రజాజ్యోతి):**

శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో నెలకొన్న పలు సమస్యలపై,చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై, పెండింగ్ లో ఉన్న రోడ్ల విస్తరణ పనులు,పారిశుధ్య కార్మికుల సమస్యలు, వీధి దీపాలు వంటి అంశాల పై పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అసెంబ్లీ వేదికగా మాట్లాడటం జరిగినది.ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ...శేరిలింగంపల్లి నియోజకవర్గం దేశంలోనే పెద్ద నియోజకవర్గం అని,అత్యధిక ప్రజానీకం నివసిస్తున్న ప్రాంతం అని ,ముంబాయి జాతీయ రహదరికి ఇరువైపులా ఉన్న భాగం ఒక వైపు రోడ్లు పూర్తి స్థాయిలో అయినవి అని, మొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గచ్చిబౌలి ప్రాంతంలో రూ. 1650 కోట్ల నిధులు మంజూరు చేయడంజరిగినది.ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి నా తరుపున, శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను అని అదేవిధంగా ముంబాయి జాతీయ రహదారికి మరో వైపు గల రోడ్ల కు నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని పిఎసి చైర్మన్ గాంధీ కోరడం జరిగినది. ఉషముళ్ళపూడి రోడ్డు విస్తరణ పనులు, జే ఎన్ టి యు నుండి ప్రగతి నగర్ వరకు రోడ్డు విస్తరణ, ఫ్లై ఓవర్ నిర్మాణం ,నిజపేట్ రోడ్డు, గంగారాం హనుమాన్ దేవాలయం నుండి అపర్ణ అపార్టుమెంట్ వరకు నిర్మిచే లింక్ రోడ్డు వంటి రోడ్ల అభివృద్ధి చేయాలని,చాలా కాలం నుండి పెండింగ్ లో ఉన్నాయి అని, అత్యధిక జనవాసం కలిగి అత్యధిక ట్రాఫిక్ కూడిన ప్రాంతాలు కావున ఈ పెండింగ్ రోడ్ల పైన గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని నిధులు మంజూరిచేసి ఈ ప్రాంత అభివృద్ధికి సహకరించాలని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.పరిసరాలను పరిశుభ్రంగా చేసే పారిశుధ్య కార్మికుల



సంక్షేమం,వారి సమస్యలను పరిష్కరించాలని, 30 - 40 సంవత్సరాలుగా పారిశుధ్య కార్మికుల సమస్య తీవ్రంగా ఉంది అని ఒక సర్కిల్ లో 550 మంది కార్మికులు ఉంటే 200 నుండి 250 మాత్రమే పనిచేస్తున్నారు అని, అన్ని ప్రాంతాలు విస్తరించి ఉన్నాయి. శేరిలింగంపల్లి, చందానగర్, కూకట్పల్లి సర్కిల్ లలో ఎక్కడ 50 శాతం మించి పనిచేస్తాలేరు అని, గతంలో రిటైర్మెంట్ అయినవారు చనిపోయిన వారి కుటుంబాలలో ఒకరికి జోనల్ స్థాయిలో అపాయింట్మెంట్ ఇచ్చేవారు.కానీ ఆ పరిస్తితులు ఇప్పుడు లేవు అని 2-3 సంవత్సరాల నుండి ఆగిపోవడం జరిగినది. ప్రత్యేక శ్రద్ధ తీసుకుని అపాయింట్మెంట్ చేసి వారి కుటుంబాలలో వెలుగులు నింపాలని, పరిశుభ్రత తో కూడిన మంచి ప్రాంతాలుగా తిర్చిదిద్దే కార్యక్రమంలో బాగస్వామ్యం కావాలని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడిన వివిధ అంశాలను నోట్ చేసుకున్నాం అని మంత్రి సితక్క తెలియచేశారు.

# ప్రభుత్వ, పేదల భూములు కబ్జా చేసిన రామోజీ ఫిలింసిటీ యజమాన్యం పై కేసు నమోదు చేయాలి.

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, ఇతర నాయకుల అరెస్టు నిర్బంధం సిగ్గుచేటు

పేదలకు కేటాయించిన భూములను వెంటనే పేదలకు ఇవ్వాలి

సీపీఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు



మార్చ్ 27 (ప్రజాజ్యోతి):

ప్రభుత్వ, పేదల భూములు కబ్జా చేసిన రామోజీ ఫిల్మ్ సిటీ యాజమాన్యంపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు డిమాండు చేశారు. తమ స్థలాల్లో ఇండ్లు నిర్మించుకోవడానికి వెళ్ళిన పేదలను, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీతో పాటు, జిల్లా నాయకులను అరెస్టు చేయడాన్ని ఆయన ఖండించారు. రామోజీ ఫిలింసిటీ దగ్గర నాగన్‌పల్లి, పోల్కంపల్లి గ్రామాలకు చెందిన దాదాపు 700 మంది పేదలకు ఒక్కొక్కరికి 60 గజాల చొప్పున 2007 సంవత్సరంలో ప్రభుత్వం పట్టాలిచ్చిందన్నారు. కానీ ఆ భూమి మీదకు ప్రజలు వెళ్లి నివాసం ఏర్పాటు చేసుకోకుండా రామోజీ సంస్థ దారిని ఆక్రమించి, చుట్టూ గోడ నిర్మించి సెక్యూరిటీని పెట్టి అడ్డుకుంటున్నది. స్థలాలలోకి వెళ్ళిన 75 మంది పేదలపై గతంలో అక్రమ కేసులు పెట్టి సంవత్సరాల తరబడి కోర్టులు చుట్టూ తిప్పిందన్నారు. ప్రభుత్వం దీనిని పరిష్కరించకుండా జాప్యం చేస్తూ, రామోజీ సంస్థకే అనుకూలంగా వ్యవహరిస్తున్నదన్నారు. ఈ నేపథ్యంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో 400 మంది లబ్ధిదారులను వారికి ఇచ్చిన స్థలాల వద్దకు తీసుకెళ్లడంతో పోలీసులు నాయకులపై, పేదలపై కర్కశంగా ప్రవర్తించి అరెస్టులు చేశారన్నారు. ఈ దుశ్చర్యను సీపీఐ(ఎం) సంగారెడ్డి జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నదన్నారు. తక్షణమే ప్రభుత్వ భూమిని ఆక్రమించిన రామోజీ సంస్థపై కేసులు నమోదు చేయాలని, పేద ప్రజలకు తమ ఇంటి స్థలాలను అప్పగించి, అక్కడే నివాసం ఉండే విధంగా ఇండ్లు నిర్మించుకోవడానికి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె.రాజయ్య, మానిక్, సాయిలు, నర్సింలు, నాయకులు యాదగిరి, నాగేశ్వర రావు, వీరస్వామి, రమేష్ గౌడ్, తది తరులు పాల్గొన్నారు.

# పెంచిన ఇంటి పనులను తగ్గించండి

-శ్రీరాములు అందెల

-పేద ప్రజలపై వేసిన ఇంటి పన్నుల భారం వెంటనే తగ్గించాలి –

-మీర్పేట్ చేసిన అభివృద్ధి శూన్యం

-ఎక్కడ వేసిన గొంగడి అక్కడే

-భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు బిక్షపతి చారి,ముఖేష్ ముదిరాజ్




ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి

మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు బిక్షపతి చారి మరియు ముఖేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో పేద ప్రజల పై పెంచిన ఇంటి పన్నుల భారం వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి హాజరై తమ మద్దతును తెలిపారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ప్రజలపై ఇంటి పన్నుల రూపంలో కాంగ్రెస్ ప్రభుత్వం పెను భారం మోపుతుందని ధ్వజమెత్తారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కూడా పెంచిన పన్నులపై భారతీయ జనతా పార్టీ పోరాటం చేసిందని, అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ కూడా పోరాటం చేసిందని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు అదే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 15 నెలల్లో అప్పటి బి ఆర్ ఎస్ కంటే అధికంగా పన్నులు వసూలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పేద ప్రజలపై చిత్తశుద్ధి ఉంటే వెంటనే ప్రజల పక్షాన రోడ్డెక్కి నిలబడి పోరాటం చేయాలని డిమాండ్ చేశారు. చేతనైతే కాంగ్రెస్ ప్రభుత్వం పాతబస్తీలో అధికారులను ఇంటింటికి తిరుగుతూ పన్నులు వసూలు చేసేలా ఆదేశాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు. పెంచిన ఆస్తి పన్నును వెంటనే తగ్గించకపోతే తమ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. బిజెపి అధ్యక్షులు మాట్లాడుతూ మీర్పేట్ లో చేసిన అభివృద్ధి శూన్యమని పేద ప్రజల పై భారం మోపడం దుర్మార్గమని గత ప్రభుత్వం ఇప్పుడున్న ప్రభుత్వం పేదలపై భారాన్ని మోపడం చేతగాని తనానికి నిదర్శనమని అన్నారు హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపరిచి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఎంతోకాలం అధికారంలో ఉండాలని ఈ సందర్భంగా అన్నారు కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు పెండ్యాల నరసింహ, కీసర గోవర్ధన్ రెడ్డి, నీలా రవి నాయక్, మద్ది సబితా రాజశేఖర్ రెడ్డి, ఇంద్రవత్ రవి నాయక్, కీసర హరినాథ్ రెడ్డి, కీసర కృష్ణారెడ్డి, ఎం బాలకృష్ణ, చవ్వ శ్రవణ్ కుమార్, భీమ్ రాజ్, గౌరీ శంకర్, అనిత ప్రభాకర్ రెడ్డి, మల్లేష్ ముదిరాజ్, విజయలక్ష్మి రాజు, బిజెపి సీనియర్ నాయకులు గాజుల మధు, సోమేశ్వర్, సూల ప్రభాకర్, ధ్యాసాని తిరుపతిరెడ్డి, బీజేవైఎం జిల్లా నాయకులు చింతల రాఘవేందర్ ముదిరాజ్, శ్రీనివాస్ నాయక్, గోలి శ్రీనివాస్ రెడ్డి, బుచ్చి రాములు, విక్కీ సాగర్, సత్తయ్య, సుధాకర్ నేత, కొత్త రాజేష్ రెడ్డి, రవీందర్ రెడ్డి, నిఖిల్ సింగ్, మనీష్ ముదిరాజ్ మరియు కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 18 గ్రామపంచాయతీలలో 100% ఇంటి పన్నులు వసూలు

-ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి




కేశంపేట మార్చి 27 (ప్రజా జ్యోతి)

కేశంపేట మండల పరిధిలోని మొత్తం 29 గ్రామపంచాయతీలలో 2024 25 సంవత్సరాలకు గాను మొత్తం డిమాండ్ రూపాయలు 59 లక్షల 78 వేల 657 వసూలు అయ్యేది ఉండగా అట్టి అమౌంటు లో నుండి 54 లక్షల 43 160 రూపాయలు వసూలు చేయడం జరిగిందని ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి అన్నారు మిగతా 18 గ్రామ పంచాయతీలలో 100% పన్నులు వసూలు చేసినట్లు తెలిపారు అదేవిధంగా 11 గ్రామపంచాయతీలలో 100% ఇంటి పన్నులు వసూలు చేసేందుకు గ్రామపంచాయతీలలో కార్యదర్శులు ప్రతిరోజు ఇంటింటికి తిరిగి పనులు వసూలు చేస్తున్నట్లు తెలిపారు తూర్పు గడ్డ గ్రామపంచాయతీ పరిధిలోని ఎస్ ఎస్ రాజుపాలెం కంపెనీ కి నోటీసులు జారీ చేసి పన్నులు చెల్లించుటకు కోరడమైందని అన్నారు ఇంటి పన్నులు చెల్లించని ప్రజలందరూ పంచాయతీ కార్యదర్శులకు సహకరించి ఇంటి పన్నులు కట్టవలసిందిగా ఆయన కోరారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి కిష్టయ్య పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు

# జర్నలిస్టులకు రాయితీ కల్పించి ఆదుకోండి : ఎంపీ వద్దిరాజు రవిచంద్ర


శేరిలింగంపల్లి, మార్చి 27 (ప్రజాజ్యోతి)



రైల్వేలో జర్నలిస్టుల రాయితీ పథకాన్ని పునరుద్ధరించాల్సిందిగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.జర్నలిస్టులలో చాలా వరకు తక్కువ,మధ్య తరగతి ఆదాయ వర్గాలకు చెందిన వారేనని,తమ విధి నిర్వహణలో భాగంగా ప్రతినిత్యం రైళ్లలో ప్రయాణాలు చేస్తుంటారన్నారు.ఎంపీ వద్దిరాజు రాజ్యసభలో గురువారం మాట్లాడుతూ,కోవిడ్ కారణంగా ఎత్తేసిన రాయితీ పథకాన్ని తిరిగి ప్రవేశపెడుతూ వారిపై ఆర్థిక భారం పడకుండా సాయం చేయాల్సిందిగా రైల్వే మంత్రిత్వ శాఖను కోరారు.రైలు ప్రయాణాల సందర్భంగా గతంలో మాదిరిగా 50% రాయితీని పునరుద్ధరించాల్సిందిగా పాత్రికేయులు,వారి సంఘాలు మూడేళ్లుగా కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేస్తుండడాన్ని ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు గుర్తు చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో నాలుగో స్థంభంగా సమాజానికి తమ విలువైన సేవలందిస్తున్న జర్నలిస్టులకు రైల్వే టిక్కెట్లలో 50% రాయితీ కల్పించడమనేది సమంజసం,సముచితమని ఎంపీ రవిచంద్ర చెప్పారు.

# బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా శ్రీనివాస్ రెడ్డి

**– ప్రధాన కార్యదర్శిగా చేకూరి మహేష్ గౌడ్**

**చేవెళ్ల మార్చి 27(ప్రజా జ్యోతి):**

చేవెళ్ల బార్ అసోసియేషన్ ఎన్నికలను గురువారం నిర్వహించారు. బార్ అసోసియేషన్ ఎన్నికలకు పాండు రంగారెడ్డి ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. ఈ ఎన్నికల్లో 87 మంది న్యాయవాదులు పాల్గొన్నారు. చేవెళ్ల బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా జి శ్రీనివాస్ రెడ్డి(48)ఓట్లు పి మధుసూదన్ రెడ్డి(39)ఓట్లు పోటీ పడగా 9 ఓట్లతో శ్రీనివాస్ రెడ్డి విజయం సాధించారు.అలాగే ప్రధాన కార్యదర్శి పదవి కోసం చేకూరి మహేష్ గౌడ్ (45)బురాన్ సత్యా నందం(42) పోటీ పడిగా మహేష్ గౌడ్ విజయం సాధించారు. అలాగే ఉపాధ్యక్షుడిగా గౌండ్ల కృష్ణ గౌడ్ నర్సింలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జాయింట్ సెక్రెటరీగా కే యాదగిరి గౌడ్, ట్రెజరీగా రవీందర్ 53 ఓట్లు కుమార్ 33 ఓట్ల పోలవగా రవీందర్ గెలుపొందారు. స్పోర్ట్స్ కల్చరల్ ప్రభాకర్ రెడ్డి ముక్తార్ షరీఫ్ పై విజయం సాధించారు. లైబ్రేరియన్ గా పంతం మల్లేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా ప్రకాశం, ప్రవీణ్ రెడ్డి, శివరాజ్ గౌడ్, ఈశ్వరయ్య, రవీందర్ ఎన్నుకున్నారు. చేవెళ్ల బార్ అసోసియేషన్ ఎన్నికల్లో జి శ్రీనివాస్ రెడ్డి వరుసగా మూడోసారి విజయం సాధించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ.. మా ఎన్నికకు సహకరించిన న్యాయవాదులకు ధన్యవాదాలు తెలిపారు. న్యాయవాదుల సమస్యలపై తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.

# కారును ఢీకొట్టి పారిపోయిన ద్విచక్ర వాహనం

**మొయినాబాద్ మార్చి 27 ( ప్రజా జ్యోతి)**

మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని హిమాయత్ నగర్ రెవెన్యూలో కారుని ఢీకొన్న ద్విచక్ర వాహనం. గురువారం నాడు ఎం సత్యనారాయణ వయసు 64 సంవత్సరాలు మాదాపూర్ నివాసి ఫిర్యాదు మేరకు తేదీ 25.03.2025 నాడు సాయంత్రం 07.30 గంటలకు అతని కుమారుడు ఎం. ఫాల్గుణ వయసు 33 సంవత్సరాలు.హిమాయత్ నగర్ లో గల తెలంగాణ నాటు రుచులు రెస్టారెంట్ వద్ద అతని కార్ పార్క్ చేసి నడుచుకుంటూ వెళు తుండగా ఒక గుర్తుతెలియని ద్విచక్ర వాహనదారుడు అతని కారుని అతివేగంగా అజాగ్రత్తగా నడుపుతూ వెనకాల నుండి వచ్చి ఆక్సిడెంట్ చేసి పారిపోయాడు అని ఫిర్యాదు చేసారు. ఇట్టి విషయం పైన పోలీసు వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు అని తెలిపారు.

# ఏప్రిల్ 23 నుండి మే 1 వరకు ఆర్ వి ఎల్ ఎల్ బి ఎస్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ 2025

**–కేవలం వీరశైవ లింగాయత్ లింగ బలిజ, జంగమ కులాల వారికి మాత్రమే**

**–విన్నర్స్ కి రనర్స్ కి కూడా ప్రైజులు**

**–ట్రోఫీలు, మెడల్స్ మరియు వ్యక్తిగత ప్రైజులు**

**–ప్రతి మ్యాచ్కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్**

**–పలువురు వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘ నాయకులకు ఆహ్వానం పత్రికలు**

**–రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం క్రికెట్ టోర్నమెంట్ చీఫ్ ఆర్గనైజర్స్ శెట్టి శివకుమార్ జి. దినేష్ పాటల్**



**సంగారెడ్డి ,మార్చ్ 27 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**

ఏప్రిల్ 23 నుండి మే 1 వరకు ఆర్ వి ఎల్ ఎల్ బి ఎస్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ 2025 , రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని ది పెవిలియన్ క్రికెట్ గ్రౌండ్ లో క్రికెట్ టోర్నమెంట్ 2025 నిర్వహించనున్నట్లు క్రికెట్ టోర్నమెంట్ చీఫ్ ఆర్గనైజర్స్ శెట్టి శివకుమార్ , జి దినేష్ పాటిల్ లు వివరించారు. గురువారం సంగారెడ్డి చౌరస్తాలోని ఒక ప్రైవేట్ హోటల్ లో సంగారెడ్డి వీరశైవ లింగాయత్ నాయకులు మాజీ జిల్లా అధ్యక్షులు మధు శేఖర్ ఆయన బృందానికి క్రికెట్ టోర్నమెంట్ ఆహ్వాన పత్రికను వారు అందజేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా దినేష్ పాటిల్ శెట్టి శివకుమార్లు మాట్లాడుతూ ఈ క్రికెట్ టోర్నమెంట్ రాష్ట్రంలో ఉన్న కేవలం వీరశైవ లింగాయత్ లింగ బలిజ జంగమ కులాల వారికి మాత్రమే ఉంటుందన్నారు. ఈ టోర్నమెంట్లో విన్నర్స్ కి రనర్స్ కి కూడా ప్రైజులతో పాటు పలువురు క్రీడాకారులకు ట్రోఫీలు, మెడల్స్ మరియు వ్యక్తిగత ప్రైజుల కూడా ఉంటాయన్నారు . అలాగే ప్రతి మ్యాచ్కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ ఇవ్వడం జరుగుతుందని వారు వివరించారు . దేశ మరియు రాష్ట్ర చరిత్రలో ఎన్నడు లేని విధంగా ఒక కుల సంఘం అది కూడా బీసీ సామాజిక వర్గానికి చెందిన వీరశైవ లింగాయత్ లింగ బలిజ కుల సంఘం దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ప్రతిష్టాత్మకమైన బృహత్ కార్యక్రమమైన క్రికెట్ టోర్నమెంట్ 2025 ని నిర్వహించి, సమాజాన్ని కాకుండా అందరినీ అబ్బురపరిచి చరిత్ర పుటల్లో సగౌరవంగా కులం పేరును సువర్ణాక్షరాలతో లిఖించబడుతుందని , అలాగే వీరశైవ లింగాయత్ లింగ బలిజ క్రీడా క్రీడాకారుల స్ఫూర్తిని పెంపొందిస్తున్నదన్నారు. ఈ క్రికెట్ టోర్నమెంట్ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వెన్న ఈశ్వరప్ప, రాష్ట్ర అధ్యక్షులు పట్లోళ్ల సంగమేశ్వర్ నేతృత్వంలో నిర్వహించడం జరుగుతుందని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు కల్లపల్లి రాచప్ప , శివశరణ్ , అనిల్ కుమార్, ప్రవీణ్ కుమార్, శివప్రసాద్, అశోక్ బాబు, రాజు పాటిల్, శివరాజ్ పాటిల్, తదితరులు పాల్గొన్నారు.

# సిఎస్ఆర్ నిధులతో పట్టిన పనులు వేగవంతం చేయాలి

**–జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**

**–సిఎస్ఆర్ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనుల పై కలెక్టర్ సమీక్ష**



**సంగారెడ్డి , మార్చ్ 27 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**

సిఎస్ఆర్ నిధులతో జిల్లాల్లో చేపట్టిన అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. గురువారం సంగారెడ్డి కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో సిఎస్ఆర్ నిధుల వినియోగం పనుల పురోగతిపై కలెక్టర్ వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారుల ఉద్దేశించి మాట్లాడారు. జిల్లాలో సి ఎస్ ఆర్ నిధులతో ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రిలో అంగన్వాడి కేంద్రాలలో మౌలిక వసతుల మెరుగు కోసం వివిధ అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో అదనపు గదుల నిర్మాణం, మరుగుదొడ్ల నిర్మాణం ప్రహరీ గోడల నిర్మాణం మంచినీటి సరఫరా సదుపాయాల కల్పన, ప్రభుత్వ ఆసుపత్రులకు అవసరమైన అధునాతన పరికరాల కొనుగోలు ఆసుపత్రుల భవనాల మరమ్మత్తులు పేషంట్ల అదనపు బెడ్ల ఏర్పాటు అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధి చిన్నారుల కోసం బొమ్మల ఏర్పాటు భవనాలకు పెయింటింగ్ పరిశుభ్రత వాతావరణం కల్పించడం తదితర అవసరాల కోసం సిఎస్ఆర్ నిధులు జిల్లాలో కేటాయించినట్లు తెలిపారు. 2024- 25 ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో 25 కోట్ల సిఎస్ఆర్ నిధుల తో వివిధ అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. వాటిని వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా సమగ్ర అభివృద్ధికి జిల్లాలోని పరిశ్రమల యజమానులు సహకరించాలని కోరారు. పరిశ్రమల యజమాన్యాల సహకారంతో జిల్లాలో 2025-26 సంవత్సరానికి సంబంధించి సిఎస్ఆర్ నిధుల వినియోగాన్ని మరింత ప్రణాళికాబద్ధంగా చేయాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా పాఠశాలలు, వసతి గృహాలు, ఆసుపత్రుల అవసరాలను గుర్తించి, ముందస్తుగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారులు, జిల్లాలోని పరిశ్రమల యజమానులు, ప్రతినిధులు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వాకింగ్ చేస్తున్న వ్యక్తి మెడలో నుంచి గొలుసు లాకెళ్లిన దుండగులు

**– ముగ్గురు మైనర్ బాలురను అరెస్ట్ చేసిన మియాపూర్ పోలీసులు**

**శేరిలింగంపల్లి, మార్చ్ 27 (ప్రజాజ్యోతి):**

రోడ్డు పై వాకింగ్ చేస్తున్న వ్యక్తి మేడలో నుంచి గొలుసు లాకెళ్లిన ముగ్గురు నిందితులను మియాపూర్ పోలీసులు అరెస్టు చేసి జూవెనల్ హోమ్ కు తరలించారు. ఈనెల 23వ తేదీన రాత్రి 7 గంటల 45 నిమిషాల సమయం లో ముగ్గురు మైనర్ బాలలు ద్విచక్ర వాహనంపై చంద్రబాబు నాయుడు గెస్ట్ హౌస్ సమీపరోడులో వెళ్తున్నారు అదే రోడ్లో నార్ని ఎస్టేట్ లెగ్జీరియో రెసిడెన్సి లో నివాసముంటున్న చోప్పారపు రాజా పూర్ణచందర్రావు వాకింగ్ చేసి వెళ్తుండగా వెనుక నుండి ముగ్గురు మైనర్లు ద్విచక్ర వాహనంపై వచ్చి పూర్ణచందర్రావు మెడలో నుండి గొలుసును లాక్కుని వెళ్లిపోయారు దీంతో పూర్ణచందర్రావు మియాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ముమ్మరం చేశారు సి సి ఎస్, మియాపూర్ పోలీసుల సంయుక్త ఆధ్వర్యంలో నిందితులైన ముగ్గురు మైనర్లను అదుపులోకి తీసుకొని విచారించగా చైన్ స్నాచింగ్ కు పాల్పడింది తామేనని అంగీకరించారు. వారి వద్ద నుండి మూడు తులాల బంగారు గొలుసును స్వాధీనం చేసుకొని వారిని జువైనాల్ హోమ్ కు తరలించినట్లు తెలిపారు.

# పింఛన్లకై వృద్ధుల పడిగాపులు..తప్పని ఇక్కట్లు

**- మేడిపల్లిలో పింఛన్ల కోసం వృద్ధుల ఎదురుచూపులు**

**- పింఛన్లకు శాపంగా మారుతున్న అధికారుల నిర్లక్ష్యం**

**యాచారం, మార్చి 27 (ప్రజాజ్యోతి):**

అధికారుల నిర్లక్ష్యం పింఛనుదారులకు శాపంగా మారుతుంది. పింఛన్ల కోసం జాప్యం ఎక్కడ జరిగినా సకాలంలో పింఛన్లు ఇవ్వాల్సి ఉండగా పింఛన్ల కోసం వృద్ధులు పడిగాపులు పడుతూ ఇబ్బందులు పడక తప్పలేదు. పోస్ట్ ఆఫీస్ సిబ్బంది సకాలంలో పింఛన్లు ఇవ్వకపోవడంతో పింఛనుదారులను నిరాశకు గురి చేస్తున్నారని వృద్ధులు ఆరోపించారు. నక్కర్థ మేడిపల్లిలో గురువారం పోస్టాఫీస్ వద్ద వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు పింఛన్ల కోసం వారికి ఎదురు చూపులు తప్పలేదు. . గ్రామంలో పోస్ట్ ఆఫీస్ దూరంగా నెలకొని ఉండడంతో ఎండల తీవ్రత దృష్ట్యా వృద్ధులు తీవ్ర ఇబ్బందులకు గురైనట్లు పేర్కొన్నారు. మండు వేసవిలో చేతి కర్రతో ఊరికి దూరంగా ఉన్న పోస్ట్ ఆఫీస్ కు చేరుకోవడం గగనమే అవుతుందని వృద్ధులు నిట్టూర్చారు. కొంతమంది వృద్ధులు రెండు నెలలు పూర్తయినా పింఛను



తీసుకోవడం లేదని ఈ నెల కూడా పింఛన్లు ఇవ్వకపోతే పింఛన్ల కోసం తాము నష్టపోయే ప్రమాదం ఉందన్న భయాందోళనకు లోనవుతున్నామని పేర్కొన్నారు. ఇప్పటికైనా పోస్ట్ ఆఫీస్ సిబ్బంది సకాలంలో తమకు పింఛన్లు ఇవ్వాలని కోరారు. వృద్ధుల సౌకర్యార్థమై అధికారులు స్పందించి కనీసం తాగునీటి సౌకర్యం కల్పించాలని కోరారు. పోస్ట్ ఆఫీస్ గ్రామానికి దూరంగా ఉండడంతో గ్రామపంచాయతీ కార్యాలయంలోనే క్రమంగా పింఛన్లు ఇవ్వాలని వృద్ధులు కోరారు.

# రామోజీ ఫిలిం సిటీ భూ పోరాటంలో సిపిఎం నాయకుల

**-అక్రమ అరెస్టును ఖండిస్తున్నాం సిపిఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్**

**మొయినాబాద్ మార్చ్ 27 ( ప్రజా జ్యోతి)**

మొయినాబాద్ మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా స్థానికమైన మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని అజిత్ నగర్ చౌరస్తా వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్ హాజరై మాట్లాడుతూ గత కాంగ్రెస్ ప్రభుత్వం 2007 సంవత్సరంలో ఇబ్రహీంపట్నం మండలం నాగన్ పల్లి రెవెన్యూ పరిధిలో సర్వేనెంబర్ 189, 203 లలో 577 మంది పేదలకు ఇళ్ల పట్టాలు ఇచ్చారు అట్టి భూమిని రామోజీ ఫిలిం సిటీ యాజమాన్యం ఆక్రమించింది సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అనేకసార్లు కలెక్టర్, ఆర్డిఓ, ఎమ్మార్వో స్థాయిలో రామోజీ యాజమాన్యంతో చర్చలు జరిపి భూములకు సంబంధించి రామోజీ యాజమాన్యం ఈ భూములు పేదలకు చెందినయని రాతపూర్వకంగా రాసి ఇవ్వడం జరిగింది అయినప్పటికీ ఇళ్ల పట్టాలు పొందిన లబ్ధిదారులను భూమి దగ్గరికి రానీయకుండా ప్రహరీ గోడ ఏర్పాటు చేసి భయభ్రాంతులకు గురి చేశారు పేదలకు ఇళ్ల పట్టాల లబ్ధిదారులకు ఇళ్లస్థలాలు కేటాయించాలని శాంతియుతంగా ఆందోళన చేస్తున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ గారిని, సిపిఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య గారిని మరియు జిల్లా ముఖ్య ఇతర నాయకులను అరెస్టు



చేయడాన్ని సిపిఎం చేవెళ్ల డివిజన్ కమిటీ తీవ్రంగా వ్యతిరేకిస్తుంది వెంటనే ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించి ఇళ్ల పట్టాలు పొందిన పేదలందరికీ ఇళ్ల జాగాలు చూపియాలని ప్రభుత్వ భూమి కబ్జా చేసిన రామోజీ ఫిలిం సిటీ యాజమాన్యంపై అసైన్మెంట్ చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం మొయినాబాద్ మండల కన్వీనర్ సిహెచ్ ప్రవీణ్ కుమార్, ట్రాన్స్పోర్ట్ యూనియన్ అధ్యక్షులు డప్పు మహేందర్, రాజేందర్,రవి,సాయి, వెంకటేష్,కృష్ణ,శ్రీను, యాదగిరి, ఇస్మాయిల్, బాలు,డాన్ తదితరులు పాల్గొన్నారు,

# బొక్క నరసింహా రెడ్డిని సన్మానించిన బిజెపి నాయకులు

**- జిల్లాలో బిజెపి బలోపేతానికి నరసింహ రెడ్డి కృషి ఎనలేనిది**

**- బిజెపి మండల అధ్యక్షులు అనంత్ రెడ్డి**

**చేవెళ్ల మార్చి 27(ప్రజా జ్యోతి):**

రంగారెడ్డి జిల్లాలో బిజెపి పార్టీ బలోపేతానికి మాజీ జిల్లా అధ్యక్షుడు బొక్క నరసింహారెడ్డి ఎనలేని కృషి చేశారని చేవెళ్ల మండల బిజెపి అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి అన్నారు. గురువారం చేవెళ్ల మండల అధ్యక్షుని ఆధ్వర్యంలో చేవెళ్ల బిజెపి నాయకులు బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షుడు బొక్క నరసింహా రెడ్డిని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా అనంత్ రెడ్డి మాట్లాడుతూ... బిజెపి పార్టీలో గత తొమ్మిది సంవత్సరాలుగా జిల్లాలో ప్రతి కార్యకర్తకు



అందుబాటులో ఉంటూ ప్రతి కార్యక్రమాన్ని ముందుండి విజయవంతం చేయడంలో నరసింహారెడ్డి కీలకపాత్ర పోషించారని అన్నారు. జిల్లాలో బిజెపి పార్టీ బలోపేతానికి ఎనలేని కృషి చేశారని గుర్తు చేశారు. కావున ఆయనకు ధన్యవాదాలు తెలిపి సన్మానించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మండల మాజీ అధ్యక్షుడు పాండు రంగారెడ్డి, ఆంజనేయులు గౌడ్, డాక్టర్ వైభవ్ రెడ్డి, శర్వలింగం, ఇంద్రసేనారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, భాస్కర్, చంద్రశేఖర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, అభిలాష్ బాబు, పాగా వెంకటేష్, చేగురి ప్రవీణ్ రెడ్డి, బాల్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, జయసింహారెడ్డి, శ్రీతం, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## టేకులపల్లి శ్రీనివాస్ ను సన్మానించిన ఉపాధ్యాయులు



**చేవెళ్ల మార్చి 27(ప్రజా జ్యోతి):**

చేవెళ్ల మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్ ను గురువారం చేవెళ్ల జిటిఏ ప్రభుత్వ ఉపాధ్యాయుల సంఘం రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయనకు మెమొంటోను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమం మెమొంటో లకు తన సొంత ఖర్చులు వెచ్చించి మహిళ ఉపాధ్యాయులను సన్మానించారని గుర్తు చేశారు. మహిళా ఉపాధ్యాయులు సన్మాన గ్రహీత అయిన శ్రీనివాస్ యాదవ్ ను సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ... ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల కృషి ఎనలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నరసింహ, ప్రధాన కార్యదర్శి సుధాకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి ఉడ్ బాల్ లో క్రీడాకారుని విజయకేతనం

**- 3వ స్థానంలో రజక పతకం కైవసం చేసుకున్న వినయ్**

**- వినయ్ కు వెల్లువెత్తిన పలువురి అభినందనలు**



**యాచారం, మార్చి 27 (ప్రజాజ్యోతి):**

తన అసాధారణ క్రీడా నైపుణ్యాలతో జాతీయ స్థాయి ఉడ్ బాల్ క్రీడల్లో అత్యుత్తమంగా రాణించి పలువురిచే శభాష్ అనిపించుకున్న క్రీడాకారునికి అభినందనలు వెల్లువెత్తినాయి. మహారాష్ట్రలోని నాగపూర్ లో ఈ నెల 22 నుంచి 26 వరకు 19వ సీనియర్, 13వ సబ్ జూనియర్ జాతీయస్థాయి ఉడ్ బాల్ ఛాంపియన్షిప్ టోర్నమెంట్ పోటీలు నిర్వహించారు. టోర్నమెంటులో మండలంలోని తక్కళ్ళపల్లికి చెందిన ఎం. వినయ్ రాష్ట్రం తరపున క్రీడాకారునిగా ప్రాతినిధ్యం వహించి టోర్నమెంట్లో పాల్గొన్నారు. అండర్ -15 సబ్ జూనియర్ బాలుర విభాగంలో తెలంగాణ రాష్ట్ర జట్టు మధ్యప్రదేశ్ రాష్ట్ర జట్టు హెూరాహెూరీగా తలపడ్డాయి. వినయ్ హెూరాహెూరీగా పోరాడి అద్భుతమైన క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించి మూడవ స్థానంలో రజత పతకాన్ని కైవసం చేసుకున్నారు. పథకం సాధించిన వినయ్ ని రాష్ట్ర ఉడ్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ఆదర్శ్ ఇతరులు ప్రత్యేకంగా అభినందించారు. రజత పతకం సాధించిన వినయ్ కు పలువురి క్రీడాకారుల ప్రశంసలు వెల్లువెత్తాయి. వినయ్ అత్యుత్తమ క్రీడా ప్రతిభను కనబరిచి ఇండియా నుంచి వరల్డ్ కప్ టోర్నమెంట్ కు ఎంపికయ్యారు.

# నిర్ణిత ధర కంటే అధిక డబ్బులు వసూలు చేయకూడదు

-నూతన సేవలపై అవగాహన
-టీఎస్ టీఎస్ జిల్లా మేనేజర్ ప్రదీప్ కుమార్




కల్హే ర్. 27.మార్చ్. ప్రజా జ్యోతి...

సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖే నియోజకవర్గం లోని ప్రజా అవసరాల కొరకు ఏర్పాటు చేసిన మీసేవ కేంద్రాలలో ప్రభుత్వం నిర్ణయించిన నిర్ణిత ధరకంటే అధిక డబ్బులు వసూలు చేయకూడదని జిల్లా టీఎస్ టీఎస్ మేనేజర్ ప్రదీప్ కుమార్ అన్నారు. గురువారం మీసేవలో నూతనంగా వచ్చిన శ్రీరామ లైఫ్ ఇన్సూరెన్స్, రాజీవ్ యువ వికాస్ సేవలపై నారాయణఖేడ్ మీసేవ నిర్వాహకులకు అవగాహన కల్పించారు.గురువారం . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మీసేవ ద్వారా ప్రజలకు సేవలు మెరుగుపరచడానికి నూతన సేవలను అందుబాటులోకి తీసుకోని రావడం జరిగిందన్నారు. నూతనంగా మీసేవ లో శ్రీరామ లైఫ్ ఇన్సూరెన్స్ సేవలను అందుబాటులో వచ్చాయని, రాజీవ్ యువ వికాస్ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి కేంద్రంలో మంచినీటి సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మీసేవ నిర్వాహకులు సయ్యద్ షరీఫ్,సుధాకర్,మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## సంపంగి గ్రూప్ ఆఫ్ కంపెనీ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు


కల్హే ర్. 27. మార్చి.టప్రజా జ్యోతి



సంపంగి గ్రూప్ ఆఫ్ కంపెనీ ఆధ్వర్యంలో గురువారం నారాయణఖేడ్ పట్టణంలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ బాలుర మరియు బాలికల హాస్టల్ లో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సంపంగి గ్రూప్ ఆఫ్ కంపెనీ చైర్మన్ రమేష్ సంపంగి, సీఈఓ సురేష్ సంపంగి మాట్లాడుతూ.. నెల రోజులు ఉపవాసాలు దీక్షలు ఉంటున్న చిన్నారులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.ర

## కారులో మంటలు.. తప్పిన ప్రమాదం

చేవెళ్ల మార్చి 27(ప్రజా జ్యోతి):



రోడ్డుపై వెళ్తున్న కారులో అకస్మాత్తుగా మంటలు చెలరేగిన ఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కేసారం గ్రామానికి చెందిన కవ్వగూడం రాజశేఖర్ రెడ్డి వయసు 31 మధ్యాహ్నం 12 గంటల సమయంలో తన స్కోడా స్లావియా TS0 7జేజే 3335 లో కేసారం గేటు నుంచి హైదరాబాద్ వెళుతుండగా మార్గమధ్యలో కందవాడ గేటు సమీపంలో సడన్గా తన కారు డాష్ బోర్డులో మంటలు రాగా రాజశేఖర్ అప్రమత్తమై కారును రోడ్డు పక్కకు ఆపి ప్రమాదం నుంచి బయటపడ్డాడు. తర్వాత ఫైర్ ఇంజన్ కి కాల్ చేయగా అప్పటికే కారు మొత్తం మంటల్లో కాలిపోయింది. ఇంజన్ నుంచి మంటలు వచ్చి ప్రమాదం జరిగిందని యజమాని తెలిపారు.

# పండుగలు కలిసిమెలిసి సామరస్యంగా జరుపుకోవాల





-ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే సంజీవరెడ్డి

కల్హే ర్ 27.మార్చ్ ప్రజా జ్యోతి

రంజాన్,ఉగాది పండుగలు ఒకేసారి వస్తున్నాయని, పండుగలు హిందూ, ముస్లింలు అందరూ కలిసి మెలిసి సామరస్యంగా జరుపుకోవాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. గురువారం నారాయణఖేడ్ పట్టణంలోని సాయిబాబా ఫంక్షన్ హాల్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా రెవిన్యూ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే పాల్గొని ఖర్జూర పండుతో ఉపవాస దీక్ష విరమించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి ప్రధాన కార్యదర్శి శేఖర్ రెడ్డి ఉమ్మడి జిల్లా ప్రణాళిక సంఘం మాజీ సభ్యులు నగేష్ షెట్కర్, టిపిసిసి సభ్యులు కె.శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు రాకేష్ షెట్కార్, ఖేడ్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షెట్కార్, మాజీ వైస్ చైర్మన్ దారం శంకర్, ఆయా మండలాల తహసిల్దార్లు, రెవెన్యూ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తాహేర్, ముంతాజ్, సద్దాం, మైనోద్దీన్ ఖురేషి, యునూస్, సుబ్బూర్, వాజిద్, షారుఖ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# అలంపూర్ సమస్యలను అసెంబ్లీలో తెలిపిన ఎమ్మెల్యే విజయుడు

-అలంపూర్ రైతులకు రుణమాఫీ పూర్తిస్థాయిలో చేయాలి
-రైతులకు మిర్చి మద్దతు ధర 20,000రూ కేటాయించాలి
-అలంపూర్ చౌరస్తాలోని మినీ బస్ డిపో ఏర్పాటు చేసి ప్రతి గ్రామానికి బస్సులు నడుపాలి
-గ్రామీణ రోడ్లకు నిధులు కేటాయించాలి



అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) మార్చ్ 27:

అలంపూర్ ఎమ్మెల్యే విజయూడు,అసెంబ్లీ సమావేశాలలో ఎమ్మెల్యే విజయుడు అలంపూర్ నియోజకవర్గంలో ఉన్న సమస్యలను శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కు తెలిపారు.ఎమ్మెల్యే విజయుడు అసెంబ్లీలో మాట్లాడుతూ,అలంపూర్ నియోజకవర్గంలోని రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ పూర్తిస్థాయిలో జరగలేదని,ఆ రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలని తెలిపారు. అలాగే అల్లంపూర్ నియోజకవర్గంలో నల్లరేగడి భూములు అధికంగా ఉండడం చేత మిరప పంటను రైతులు అధిక మొత్తంలో పండించి గిట్టుబాటు ధర లేక దిగులు చెందుతున్నారు. ప్రభుత్వం తరఫున మిర్చి పంటకు 20 వేల రూపాయల మద్దతు ధర కల్పించి రైతులను ఆదుకోవాలని ఎమ్మెల్యే విజయుడు కోరాడు. అలంపూర్ చౌరస్తాలో ఆర్టీసీ బస్సు డిపో ఏర్పాటు చేసి ప్రతి గ్రామానికి పూర్తిస్థాయిలో ఆర్టీసీ ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా బస్సులను నడుపాలి ఎమ్మెల్యే విజయుడు శాసనసభ లో గడ్డం ప్రసాద్ దృష్టికి తీసుకొని వెళ్లారు.తెలంగాణ రాష్ట్ర చివరి సరిహద్దు నియోజకవర్గం అల్లంపూర్ కావడంతో బీటీ రోడ్లు లేక ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు.రోడ్డు ప్రమాదాల బారిన పడి ప్రాణలను కోల్పోవాల్సిన దుస్థితి నెలకొన్నది. కావున మా నియోజకవర్గం మీద ప్రత్యేక దృష్టి కేటాయించి ప్రత్యేక నిధులు కేటాయించి రోడ్లను బాగు చేయాలని ఎమ్మెల్యే విజయుడు అసెంబ్లీలో తన ప్రసంగంలో వినిపించారు.అలంపూర్ నియోజకవర్గంలో ఉన్నటువంటి ప్రతి సమస్యను అసెంబ్లీలో ఎమ్మెల్యే విజయూడు స్పీకర్ కు తెలియజేసినందుకు ఎమ్మెల్యేను అభినందించిన అలంపూర్ నియోజకవర్గ ప్రజలు బిఆర్ఎస్ పార్టీ నాయకులు.

# అట్టడుగు వర్గాలకు అండగా ఉంటా కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ మార్చ్ 27(ప్రజా జ్యోతి)

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో లిమాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద రోజువారి కార్యాచరణలో భాగంగా నియోజకవర్గం ప్రజలను కలిసి వారి సమస్యలు తెలుసుకున్నారు..అనంతరం పలు ఆహ్వానాలు,వినతి పత్రాలను స్వీకరించి సానుకూలంగా స్పందించారు..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. నియోజకవర్గం ప్రజల సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.. మన కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాలకు అండగా ఉంటుందన్నారు..నియోజకవర్గం అభివృద్ధే నా ఆకాంక్ష అన్నారు..ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు, యువజన నాయకులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు..



# పోలీస్ సిబ్బందికి ఆధునాతన ట్రాఫిక్ పరికరాలు అందజేసిన జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు










**గద్వాల మార్చి 27(ప్రజా జ్యోతి ప్రతినిధి):** జోగులాంబ గద్వాల జిల్లా పరిధిలో రోడ్డు ప్రమాదాలను నియంత్రించడంలో బాగంగా అమలు పరిచే ట్రాఫిక్ నియమాలను మరింత పకడ్బందీ గా అమలు పరుచటకు అధునాతన పరికరాలు పోలీస్ సిబ్బందికి అందుబాటులోకి తీసుకురావడం జరిగిందనీ జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు తెలిపారు. అందుకు సంబంధించిన ఫ్లెక్సబుల్ ఐరన్ బారికేడ్స్-10,రిఫ్లెక్ట్ జాకెట్స్ -10,బ్రీత్ అనలైసర్స్ -09,బొల్లార్డ్స్-50,బాటమ్స్ -20,రేడియం టేప్ రోలర్స్ -25 పరికరాలను జిల్లా ఎస్పీ గురువారం తన ఛాంబర్ లో ట్రాఫిక్ ఎస్సై బాల చందర్ కు అందజేశారు.ఈ సందర్బంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ,జిల్లా లో ట్రాఫిక్ నియమాలను మరింత పకడ్బందీగా అమలు పరచడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు అధునాతన ట్రాఫిక్ పరికరాలను ట్రాఫిక్ మరియు పోలీస్ సిబ్బందికి అందుబాటులోకి తేవడం జరిగిందనీ అన్నారు.గతం లో ఉన్నా బ్రీత్ ఆనలైసర్ స్థానంలో మార్పులు జరిగి నాబ్ లేకుండానే కేవలం బ్లో చెయ్యడం ద్వారా నే అది సెన్సార్ తో పని చెయ్యడం ద్వారా మద్యం సేవించిండా లేదా అనేది ఈ నూతన పరికరం ద్వారా కన్ఫర్మ్ చేసుకోవచ్చని అన్నారు.కాలానుగుణంగా పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని నియంత్రించడానికి,ప్రజలు రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా సురక్షితంగా గమ్యస్థానాలకు చేరడానికి మరియు ట్రాఫిక్/పోలీస్ సిబ్బంది ఎఫెక్టివ్ గా విధులు నిర్వహించడానికి ఈ ట్రాఫిక్ పరికరాలు ఎంతగానో ఉపయోగపడతాయని జిల్లా ఎస్పి అన్నారు.ఈ కార్యక్రమంలో కార్యాలయ ఏ ఒ సతీష్ కుమార్,ట్రాపిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# మిస్సయిన లగేజ్ బ్యాగ్,సెల్ ఫోన్ బ్లూ కోట్స్ పోలీసులకు సులువైంది






**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి మార్చ్ 27 (ప్రజా జ్యోతి):** లగేజి బ్యాగ్ లో సెల్ ఫోన్ ఉంచడంతో మతి మరుపుతో తప్పిపోయిన బ్యాగుని బ్లూకోట్స్ పోలీసులకు లోకేషన్ తో ట్రెస్ చేసి యాత్రికురాలుకు వస్తువులను అప్పగించిన సంఘటన శుక్రవారం ఉదయం మఖ్తల్ లో చోటు చేసుకుంది. మహారాష్ట్ర బొంబాయికి చెందిన శోబమ్మ దత్తాత్రేయ స్వామి దర్శించుకునేందుకు గురువారం మక్తల్ బస్టాండ్ లో దిగి ఆటో ఎక్కే అడహుడిలో లగేజ్ బ్యాగు మర్చిపోవడం తేరుకున్న మహిళ తిరిగి బస్టాండ్ కు వచ్చి వెతికీన లగేజ్ బ్యాగ్ కనిపించక పోవడంతో పోలీసులను ఆశ్రయించగా బ్లూకోట్స్ హెడ్ కానిస్టేబుల్ బలరాం,నరేష్ బ్యాగులో ఉన్న సెల్ ఫోన్ ఆధారంగా గుడిగండ్లకు చెందిన ఆశప్ప వద్ద బ్యాగ్ ఉన్నందని గుర్తించి రికవరీ చేసుకొని బ్యాగులో ఉన్న సెల్ ఫోన్, నాల్గు వేల నగదు.విలువైన వస్తువులు బాదిత శోబమ్మకు అప్పగించారు ఇందుకు శోబమ్మ ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. దత్తాత్రేయుడే పోలీసుల రూపంలో తన లగేజిని తనకు దక్కాయని ఆమె ఆనందభాష్పాలు రాల్చింది. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ బలరాం, కానిస్టేబుల్ నరేష్ ఓయ్ సిబ్బంది పాల్గొన్నారు.

# యువత స్వయం ఉపాధి రంగాల్లో రాణించాలి

**-మాజీ ఉపసర్పంచ్ మూడెడ్ల గోవర్ధన్ రెడ్డి**

**- ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ను ప్రారంభించిన గోవర్ధన్ రెడ్డి**





**యాచారం, మార్చి 27 (ప్రజాజ్యోతి):** నందివనపర్తి గ్రామానికి చెందిన పంది వంశీ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ను నేలకొల్పారు. నెలకొల్పిన ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ను గురువారం ఆ గ్రామ మాజీ ఉపసర్పంచ్ మూడెడ్ల గోవర్ధన్ రెడ్డి పాల్గొని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. యువత స్వయం ఉపాధి రంగంలో రాణిస్తూనే స్వయం ఉపాధిలో ఉన్నతంగా ఎదుగుతూనే వినియోగదారుల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విహెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ళ జంగయ్య, ముచర్ల వెంకట్ రమణ, యంజాల అంజయ్య, కొండాపురం జంగయ్య, తెలగమళ్ళ ప్రవీణ్, నిట్టి బీరప్ప,యంజాల చంద్రకాంత్, తెలగమళ్ళ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు. పలువురు వంశీకి అభినందనలు తెలిపారు.

# 25 శాతం రిబెట్ తో ప్లాట్ల క్రమబద్ధీకరణకు చివరి మూడు రోజులే అవకాశం



**గద్వాల మార్చి 27 (ప్రజాజ్యోతి ప్రతినిధి):** ఎల్ఆర్ఎస్ స్కీం క్రింద ప్లాట్ల క్రమబద్ధీకరణ కొరకు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారుల కొరకు ప్రభుత్వం కల్పించిన 25 శాతం రిబేట్ ఈనెల 31 వరకు అవకాశం కల్పించిందని,ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎల్ ఆర్ ఎస్ ప్లాట్ల క్రమబద్ధీకరణకు మరో మూడు రోజుల గడువు మాత్రమె ఉన్నందున జిల్లాలోని అన్ని మున్సిపల్ గ్రామ పంచాయతీలలో ఫీజును చెల్లించి తమ ప్లాట్లను క్రమబద్ధీకరించు కోవాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,గడువు ముగిసిన తర్వాత 25 శాతం రిబేటు వర్తించదని తెలిపారు.ఈ అవకాశం కొద్ది రోజులే ఉన్నందున దీనిని సద్వినియోగం చేసుకోనాలన్నారు.చెల్లింపులు చేసిన వారికి రెండు లేదా మూడు రోజులలో అనుమతులు మంజూరు చేయబడతాయని తెలియజేశారు.

## ఉపాధ్యాయురాలుని సన్మానించిన ఏకే రాజు



నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మార్చి 27:

అంతర్జాతీయ మహిళ దినోత్సవంను హిందీ ప్రచార సభ హైదరాబాద్ వారు నిర్వహించిన కార్యక్రమంలో మద్దూర్ మండలంలో బాలికల ఉన్నత పాఠశాల లో ఉపాధ్యాయరలుగా పని చేస్తున్న,ఈ,పారిజాతకి విశిష్ట మహిళా ప్రతిభ పురస్కర్,అవార్డుతో తెలంగాణ హిందీ ప్రచార సభ సెక్రటరీ,ఏకే, రాజు ప్రశాంసా పత్రాలను అందించి సన్మానిచ్చారు,ఈ కార్యక్రమం లో యమ్ ఈ ఓ కిష్టప్ప,పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు నరసింహారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు,ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న సోమనాద్రి

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) మార్చ్ 27:



అలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండలం కొండేరు గ్రామంలో కటికె శ్రీనివాసరావు ఆహ్వాన మేరకు పదవి విరమణ సన్మాన కార్యక్రమానికి హాజరైన ఎర్రవల్లి మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సొమనాద్రి పోతురాజు కొండేరు గ్రామం నందు కటికె శ్రీనివాసరావు రిటైర్మెంట్ ఫంక్షన్ జరిగిన సందర్భంగా శ్రీనివాసరావు కి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో కె. బీచుపల్లి,యుగేందర్, బజరన్న,జాకీర్ పాషా,సిరాజ్ మిరాజ్,వెంకటస్వామి గౌడ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## కోస్గి రోడ్డు విస్తరణ పనులను పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి మార్చి27:

నారాయణపేట జిల్లాలోని కోస్గి మున్సిపాలిటీ పరిధిలో రోడ్డు విస్తరణ లో మిగిలిన పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో కలెక్టర్ కోస్గి రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా స్థల సేకరణకు వచ్చిన అభ్యంతరాలను వీలైనంత త్వరగా పరిష్కరించుకోవాలన్నారు. నోటిఫికేషన్ జారీ చేసిన గడువు 60 రోజులకు మరో వారం రోజులే గడువు ఉందని అంతలోపు అభ్యంతరాలను క్లియర్ చేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ బేన్ షాలోమ్, ఆర్డీవో రామచందర్ నాయక్, ఆర్ అండ్ బి డి ఈ రాములు,కొస్గి తహసిల్దార్ బక్క శ్రీనివాస్, కమిషనర్ నాగరాజు పాల్గొన్నారు.

# ఎర్రవల్లి చౌరస్తాలో ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మించాలి





**-2012 వ సంవత్సరంలో వేయవలసిన ఫ్లైఓవర్ ఇంతవరకు వేయడం లేదు**

**-ప్రజలు ఆయా గ్రామాలకు వెళ్లాలంటే హైవే దాటేటప్పుడు ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని వెళ్లాల్సి వస్తుంది**

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) మార్చ్ 27:

జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి ఎన్ హెచ్ 44 ఎర్రవల్లి చౌరస్తాలో ట్రాఫిక్ పెరిగిపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడాల్సి వస్తుంది.గతంలో 2012వ సంవత్సరం ఏప్రిల్ నెలలో ఫ్లైఓవర్ వేయాలని గత ప్రభుత్వం అనగా కాంగ్రెస్లో ఎక్సమినేషన్ వేయడం జరిగింది,అయితే ఇంతవరకు ఆ పనులు ఏమాత్రం ప్రారంభించలేదు ఎర్రవల్లి చౌరస్తా ప్రాంతం అభివృద్ధి లేకపోవడం ఇక్కడ బెటాలియన్ ఏర్పాటు కావడం మండలం కావడం జరిగింది. మండలం ఏర్పాటైన తర్వాత రవాణా సౌకర్యం ఎక్కువ కావడంతో ప్రజలు ఆయా గ్రామాలకు వెళ్లాలంటే హైవే దాటాలంటే భయం ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని దాటవలసి వస్తుంది కాబట్టి అప్పట్లో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం గత గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో పనులు అయితాయి అనుకున్నారు కానీ ఇంతవరకు కాలేదు అప్పట్లో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం అదే ప్రభుత్వం ఇప్పుడు ఉన్నది కాబట్టి ఈ ప్రభుత్వంలోనైనా ఈ పనులను ప్రారంభించి ప్రజలకు తమ తమ గ్రామాలకు సురక్షితంగా వెళ్లే రహదారులు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు జాతీయ రహదారిపై వేల వాహనాలు కర్నూలు హైదరాబాద్ వైపు ఇక్కడి గ్రామాల షేక్ పల్లి పల్లెపాడు తదితర గ్రామాల ప్రజలు రోడ్డు దాటడానికి నానా ప్రయాస పడాల్సి వస్తున్నది. జాతీయ రహదారి మధ్యలో జిబ్రా గుర్తులు వేసి ట్రాఫిక్ నియంత్రణ చేసినా వాహనాల రాకపోకల ఇబ్బంది తప్పడం లేదు. గతంలో మాజీ ఎంపీ డాక్టర్ మంద జగన్నాథం ఫ్లైఓవర్ నిర్మించాలని డిమాండ్ చేసిన విషయం తెలిసిందే. ఇప్పటికైనా ఫ్లైఓవర్ నిర్మించి ఇక్కడి గ్రామాల ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# భవన నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్





నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మార్చి27:

నారాయణపేట జిల్లా మహిళా సమాఖ్య భవన నిర్మాణ పనులను గురువారం సాయంత్రం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పరిశీలించారు. రూ. 5 కోట్ల నిధులతో జిల్లా కేంద్ర సమీపంలోని సింగారం మలుపు దారి వద్ద గల నూతన కలెక్టరేట్ సముదాయం వెనక వైపు స్థలంలో జిల్లా మహిళా సమాఖ్య భవన నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. గురువారం స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గ్యాంగ్వర్ తో కలిసి కలెక్టర్ సమాఖ్య భవన నిర్మాణ పనులను పరిశీలించి, నిర్ణీత సమయంలోపు నిర్మాణ పనులను పూర్తి చేయించాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ మొగులప్ప, అడిషనల్ డిఆర్డిఏ అంజయ్య, పీ ఆర్ ఈఈ హీర్యా నాయక్, ఏ. ఈ ధర్మరాజు పాల్గొన్నారు.

## సామాజిక మాధ్యమాల్లో అనుచిత పోస్టులు చేయరాదు:జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్


నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి మార్చి27:



నారాయణపేట జిల్లా పరిధిలో సామాజిక మాధ్యమాల్లో విద్వేషాలు,రెచ్చగొట్టే వ్యాఖ్యలు, దుష్ప్రచారం మరియు ఇతరుల మనోభావాలు దెబ్బతీసే విధమైన పోస్టులు పెట్టేవారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ...రాజకీయంగాను, కుల,మత, ప్రాంతీయంగాను ప్రజల భద్రతకు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేవిగా ఉన్న వాటిని సామాజిక మాధ్యమాలలో షేర్ చేసిన చట్టప్రకారం తీవ్రమైన చర్యలు ఉంటాయని తెలిపారు. సామాజిక మాధ్యమాలు అయిన Facebook, Twitter, ఇన్స్టాగ్రామ్, వాట్సప్ గ్రూపులలో ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా, ఒక వర్గానికి కించపరిచే విధంగా ఉన్న, తమకు తెలియని వీడియోలు, ఫోటోలు పోస్టులు చేసిన, వాటిని ఇతరులకు ఫార్వర్డ్ చేసిన ఆ గ్రూపు అడ్మిన్ నీ బాధ్యుడిగా చేస్తూ, ఫార్వర్డ్ చేసిన వారిపైన కేసులు నమోదు చేయబడుతాయి అని తెలిపారు. సామాజిక మధ్యమాలను మంచి పనులకు తప్ప వేరే రకంగా వినియోగించే వాళ్లపైన ప్రత్యేకంగ నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు..జిల్లాలో ఈ తరహా కార్యకలాపాలకు పాల్పడే వారిని అనుక్షణం పోలీసులు గమనిస్తూ ఉండాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది కావున ఈ తరహా నేరలకు పాల్పడే వారిని వెంటనే పట్టుకొని అట్టి వారిపై కేసులు నమోదు చేయాలని పోలీసులకు సూచించారు. పోలీసులు నిరంతరం 24/7 పరిశీలిస్తుంటారని తెలిపారు. సోషల్ మీడియాలో ఎవరైనా పోస్టులు చేసిన, ఫార్వర్డ్ చేసిన జాగ్రత్తగా గమనించి చేయాలని ఎస్పీ సూచించారు.

# సెర్ఫ్ లక్ష్యాల సాధనకు కట్టుదిట్టమైన చర్యలు




**-రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్**
**-పెండింగ్ కమీషన్ బకాయిలు ఐకెపి కేంద్రాలకు చెల్లించేలా చర్యలు**
**-స్టిచ్చింగ్ కేంద్రాల ద్వారా ప్రైవేటు**
**-ఆర్డర్లు సైతం చేపట్టాలిలి**
**-నవంబర్ వరకు జిల్లా సమైక్య భవనాల నిర్మాణం పూర్తి చేయాలి**
**-సెర్ఫ్ కార్యక్రమాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన పంచాయతీరాజ్ కార్యదర్శి**

**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మార్చి27:**

సెర్ఫ్ సంస్థ నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనకు కట్టుదటమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్ అన్నారు.గురువారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి, సెర్ఫ్ కార్యక్రమాల పై సెర్ఫ్ సీఈఓ దివ్య తో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి మాట్లాడుతూ యాసంగి మార్కెటింగ్ సీజన్ లో సెర్ఫ్ ద్వారా ఏర్పాటు చేయబోయే ఐకెపి కొనుగోలు కేంద్రాల సంఖ్య గణనీయంగా పెంచాలని రాష్ట్ర ముఖ్య మంత్రి నిర్ణయించారని తెలిపారు.ప్రస్తుతం 33 శాతం ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఈ సీజన్ నుంచి 50 శాతానికి పెంచేలా ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు.జిల్లాలలో ఇతర శాఖల ద్వారా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాలు చేయలేని పక్షంలో ఆ కేంద్రాలను ఐకెపి లకు బదిలీ చేయాలని, అదనపు వరి ధాన్యం దిగుబడి నేపథ్యంలో నూతన కేంద్రాల ఏర్పాటు సైతం స్వశక్తి మహిళా సంఘాలచే ప్రారంభించాలని కలెక్టర్ లకు తెలిపారు. ఐకెపి కొనుగోలు కేంద్రాలకు అవసరమైన తేమ శాతం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, వేయింగ్ యంత్రాలు, ఇతర సామాగ్రి అందించాలని అన్నారు.నూతనంగా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల మహిళా సంఘాల సభ్యులకు అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేసినందుకు పౌరసరఫరాల శాఖ నుంచి రావాల్సిన కమీషన్ మహిళా సంఘాలకు అందడం లేదని దీనిపై జిల్లా స్థాయిలో కలెక్టర్లు సమీక్ష నిర్వహించి పెండింగ్ కమీషన్ చెల్లింపులు పూర్తయ్యేలా చూడాలని, గన్ని బ్యాగులు రీకన్సిలేషన్ ప్రక్రియ చేపట్టాలని అన్నారు. స్వశక్తి మహిళా సంఘాలచే రైస్ మిల్లుల ఏర్పాటు ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. పౌర సరఫరాల శాఖ, సెర్ఫ్ సమన్వయంతో భారత ఆహార సంస్థకు బియ్యం సరఫరా చేసే దిశగా కార్యాచరణ తయారు చేసుకోవాలని అన్నారు.దివ్యాంగులకు యూ.డి.ఐ.డి. కార్డుల జారీ ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షించి దివ్యాంగులకు నిర్ధారణ పరీక్షల నిర్వహణ కోసం స్లాట్ బుకింగ్ ప్రక్రియ ప్రారంభించాలని అన్నారు.నిర్ధారణ క్యాంపుల నిర్వహణ కోసం ఆసుపత్రిలో అవసరమైన సదుపాయాల కల్పనకు ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ లకు సూచించారు. దివ్యాంగులకు ప్రభుత్వ కార్యాలయాల్లో అవసరమైన వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని, అవసరమైన నిధులు విడుదల చేయడం జరుగుతుందని అన్నారు.కుటుంబంలో వృద్ధాప్య పింఛన్ పొందుతున్న వృద్దులు ఎవరైనా మరణిస్తే, వారి జీవిత భాగస్వామికి అర్హత ఉంటే వెంటనే పెన్షన్ మంజూరు చేయాలని కలెక్టర్ లకు సూచించారు. డిఆర్డిఓ, ఎంపిడిఓ, పంచాయతీ కార్యదర్శి, మున్సిపల్ కమీషనర్లతో సమావేశం నిర్వహించి ఇటువంటి కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు.3 నెలలు పింఛన్ తీసుకోని లబ్ధిదారులు వలస వెళ్లినట్లు సిస్టమ్ నమోదు చేస్తుందని అన్నారు. వలస వెళ్లినట్లు నమోదు అయిన వివరాలను అధికారులు పరిశీలన చేసుకొని పెన్షన్ తీసుకోక పోవడానికి గల కారణాలు తెలుసుకోవాలని, లబ్ధిదారులు మరణిస్తే వివరాలను అప్ డేట్ చేయాలని అన్నారు.ప్రతి ప్రభుత్వ పాఠశాలను స్వశక్తి మహిళా సంఘాలతో ట్యాగింగ్ చేసి స్కూల్ యూనిఫాం కుట్టు ప్రక్రియ సకాలంలో జరిగేలా చూడాలని అన్నారు. స్కూల్ యూనిఫాం కుట్టు పనులకు సంబంధించి అవసరమైన కటింగ్ మిషన్,ఇతర పరికరాలు సిద్ధం చేసుకోవాలని, మహిళా సంఘాల ద్వారా కుట్టు పనులు వేగవంతం అయ్యేలా చూడాలని, జూన్ నెల వరకు ఈ పనులు పూర్తి కావాలని అన్నారు.స్కూల్ యూనిఫామ్ కుట్టు పనులకు సంబంధించి కూలీ క్రింద 50 రూపాయలు మాత్రమే వచ్చినట్లు మహిళా సంఘాల సభ్యులు చెబుతున్నారని, దీనిని క్షేత్రస్థాయిలో కలెక్టర్లు పరిశీలన చేసి పెండింగ్ చెల్లింపులకు సంబంధించిన బిల్లులు సమర్పించేలా చూడాలని, ప్రభుత్వానికి సమర్పించిన ప్రతి బిల్లు చెల్లింపు పూర్తవుతుందని అన్నారు.స్వశక్తి మహిళ సంఘాల ద్వారా సృష్టించబడిన స్టిచ్చింగ్ సెంటర్ లు పూర్తి స్థాయిలో వినియోగించేలా ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాలకు యూనిఫామ్ కుట్టిన తర్వాత ప్రైవేట్ గా కూడా కుట్టు పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ బంకులను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించారని, ముందుగా జిల్లా స్థాయిలో పెట్రోల్ బంకుల ఏర్పాటుకు అనువైన భూములు గుర్తించాలని అధికారులకు సూచించారు. అసెంబ్లీ నియోజకవర్గాలు, మండల కేంద్రాల స్థాయిలలో కూడా పెట్రోల్ బంకుల ఏర్పాటుకు కార్యాచరణ ఉంటుందని ఆయన అధికారులకు తెలిపారు.మహిళలచే చేపట్టే పెట్రోల్ బంక్ లలో ఎలక్ట్రిక్ వాహనాల చార్జింగ్ స్టేషన్, పిల్లలు ఆడుకునేందుకు ఆట స్థలం, క్యాంటీన్, చిన్న హోటల్ ఏర్పాటు చేసేందుకు వీలుగా ఉండాలని అన్నారు.మహిళా శక్తి మాల్స్ ఏర్పాటు కూడా అవకాశాలు కల్పించాలని అన్నారు. జిల్లా సమాఖ్య భవన నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు.ఇందిరా మహిళా శక్తి బజార్ కింద షాప్స్ ఏర్పాటుకు ప్రతి జిల్లాకు లక్ష్యాలు నిర్దేశించడం జరిగిందని అన్నారు. ఇందిరా మహిళా శక్తి బజార్ లలో ప్రజలకు అవసరమైన సామాగ్రి అందుబాటులో ఉండాలని, బజార్ ఎల్లప్పుడూ ప్రజలతో కిటకిటలాడేలా ఏర్పాటు చేయాలని అన్నారు.జిల్లాలలో వివిధ సమయాలలో నిర్వహించిన తనిఖీలలో అవకతవకలు గమనించి లైసెన్స్ రద్దు చేసిన పెట్రోల్ బంక్ లను మహిళా సంఘాలకు కేటాయించాలని అన్నారు. మహిళా సంఘాల సభ్యులకు ప్రమాద బీమా, సాధారణ బీమా పథకం ప్రభుత్వం అమలు చేస్తుందని, మరణించిన మహిళా సంఘాల సభ్యుల సరైన డాక్యుమెంట్ లను పరిశీలించి సరైన లబ్ధిదారులకు ఈ సహాయం అందేలా చూడాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షించి జిల్లాలో ఎంతమంది మహిళా సంఘాల సభ్యులు మరణించారు, వారిలో ఎంత మందికి ప్రమాద బీమా, సాధారణ భీమా అమలు అవుతుంది పరిశీలించి సంబంధిత లబ్ధిదారులకు సహాయం అందజేయాలని అన్నారు. ఈ వీడియో సమావేశం లో అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంచిత్ గంగవార్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పల్లె ప్రగతి బిజెపితోనే సాధ్యం

**-బోల్గం నరేందర్ గౌడ్**



**కల్వకుర్తి,మార్చ్ 27 (ప్రజా జ్యోతి):**

పల్లె ప్రగతి బిజెపి పార్టీతోనే సాధ్యమని మాజీ వార్డు సభ్యులు నరేందర్ గౌడ్ అన్నారు. గురువారం ఊరుకొండ మండల పరిధిలోని మాదారం గ్రామంలోని 4వ వార్డులోని సిసి రోడ్డు పనిని ప్రారంభించిన మాజీ వార్డు సభ్యులు బొల్గం నరేందర్ గౌడ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూమహబూబ్ నగర్ పార్లమెంటు సభ్యురాలు డికె అరుణమ్మ కృషితో మాధారం గ్రామానికి సీసీ రోడ్డు నిర్మాణానికి కేంద్ర నిధులు కేటాయించడం పట్ల హర్ష వ్యక్తం చేసిన మాధారం గ్రామస్తులు.రానున్న రోజుల్లో బీజేపీ పార్టీ తోనే గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు నోచుకోని సుస్థిరమైన పాలనతో కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న వివిధ రంగాల్లో ఉన్న సంక్షేమ పథకాలను ప్రజలకు సమకూర్చే విధంగా నరేంద్ర మోడీ పాలన కొనసాగిస్తున్నారన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు గ్రామస్తులు యువకులు పెద్దలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తిమ్మాపూర్ లో ఉపాధి జాతర



**జగదేవపూర్: మార్చి27(ప్రజాజ్యోతి)**

పొద్దున్నే ఉపాధి హామీ కూలీలు తట్ట పార పట్టుకుని పనులకు బయలు దేరుతున్నారు. యాళ్ల పూటనే పనులు ముగించుకుని ఇంటిబాట పడుతున్నారు. జగదేవపూర్ మండలంలో మొత్తం 29 గ్రామాలు ఉన్నాయి. ఎండాకాలం ప్రారంభం నుండి ఆయా గ్రామాల్లో ఉపాది హామీ పనులను ప్రారంభించారు. జగదేవపూర్ మండలంలో తిమ్మాపూర్ గ్రామంలో ఉపాధి హామీ పనులు జోరుగా కొనసాగుతున్నాయి. మండలంలో మిగతా గ్రామాల కంటే కూలీలు ఎక్కువగా పనులు వెళుతున్నారు. గత వారం ముందు రైతుల భూమి చదును పనులు చేపట్టారు. నాలుగైదు రోజులుగా చెరువులో పూడికతీత పనులు కొనసాగుతున్నాయి. పది ట్రాక్టర్లు మట్టిని రైతుల పొలాలలో పోస్తున్నారు. మొత్తం 144 మంది కూలీలు పనులకు పోతున్నారు. అలాగే యువకులు కూడా ఉపాధి బాట పడుతున్నారు. కూలీలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారు. కూలీలకు ఎండ నుండి ఉపశమనం కలుగ డానికి టెంట్ ఏర్పాటు చేశారు. అలాగే నీళ్ల వసతి, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో పెట్టామని ఫీల్డ్ అసిస్టెంట్ యాదగిరి తెలిపారు. ఎండ ముదరకముందే పనులు ముగించుకుని కూలీలు ఇంటికి చేసుకుంటున్నారు.

# ఎంఈఓలకు ఎస్ఎస్ఏ ఉద్యోగులు సన్మానం




జగదేవపూర్:మార్చి27(ప్రజాజ్యోతి)

జగదేవపూర్ మండలం విద్యాధికారిగా పనిచేసి బదిలీపై ములుగు మండలానికి వెళ్లిన ఉదయభాస్కార్ రెడ్డికి, నూతనముగా జగదేవపూర్ కు వచ్చిన విద్యాధికారి మాధవరెడ్డిలకు జగదేవపూర్ మండల సమగ్ర శిక్ష ఉద్యోగుల ఆధ్వర్యంలో గురువారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగులకు బదిలీలు సహజమని, పనిచేసే చోట చేసిన సేవలే గుర్తింపు ఇస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగ అధ్యక్షులు మల్లని దయానంద్, ప్రధాన కార్యదర్శి ఆకుల కరుణాకర్, కోశాధికారి రమణ కుమార్, నర్సింలు, బాలు, గోవర్దన్, ఉపాధ్యాయ సంఘాల నేతలు శంకర్, వెంకట్రామిరెడ్డి, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# జగదేవపూర్ లో మురుగు పరుగు

**- ఇబ్బందులు పడుతున్న ప్రజలు**

**- పట్టించుకోని అధికారులు**





జగదేవపూర్:మార్చి27(ప్రజాజ్యోతి)

జగదేవపూర్ లో మురుగు పరుగు పెడుతుంది. కాలనీలో మురికి కాలువలో నీరు నిలిచి అద్వానంగా తయారయింది. పట్టించుకోవాల్సిన అధికారులు తమకేమి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. దీంతో కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారు. మండల కేంద్రమైన జగదేవపూర్ లో 13 వ వార్డులో గత కొన్ని రోజులుగా మురుగునీరు రోడ్డుపై పారుతుంది. మురికి కాల్వలు నిండి కంపు కొడుతుందని దీంతో అన్నం తినలేని పరిస్థితి ఉందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే మ్యాన్ హోల్స్ తెరుచుకొని ఉన్నాయి. ఎప్పుడు ఏ ప్రమాదం చోటు చూసుకుంటుందో తెలియని పరిస్థితి ఏర్పడిందని వాపోతున్నారు. పట్టించుకోవాల్సిన ప్రత్యేక అధికారులు తమకేమి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని ఎన్నిసార్లు చెప్పినా బాగు చేస్తామని సమాధానం తప్ప బాగు చేయడం లేదని కాలనీవాసులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మురుగు సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

# వసతి గృహాలలో కనీస సౌకర్యాలు కల్పించాలి





**-పిల్లలకు నాణ్యతతో కూడిన ఆహారం అందించాలి**

**-మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచాలి**

**-వసతి గృహ తనఖీలో జడ్జి జి.సబిత**



నాగర్ కర్నూల్,మార్చి 27 ప్రజా జ్యోతి

వసతి గృహాలలో కనీస సౌకర్యాలు కల్పించాలని అనాధ బాలికలకు నాణ్యతతో కూడిన పౌష్టికాహారాన్ని అందించాలని జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ సెక్రటరీ జడ్జి జి.సబితా అన్నారు. గురువారం నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలోని కొల్లాపూర్ చౌరస్తాలోగల వాత్సల్య అనాధ బాలికల వసతి గృహాన్ని, సరస్వతి టెంపుల్ లోని అనాధ ఆశ్రమాన్ని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ జి.సబితా ఆకస్మికంగా తనకి చేశారు. ఈ సందర్భంగా వసతి గృహంలో ఉన్న పిల్లలతో నేరుగా మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. పిల్లలకు ఆహారం సరిగా అందించడం లేదని,డోనర్స్ సఎవరైనా డొనేట్ చేసిన వస్తువులను బీరువాల్లో ఉంచి పిల్లలకు వాటిని అందించడం లేదని,ఎవరైనా డోనర్స్ వస్తే విరి విరివిగా అవే వస్తువులను చూపిస్తున్నారని, బాత్రూంలో అపరిశుభ్రంగా ఉన్నాయని పిల్లలు పడుకునే డెర్మేటరి ఏరియా కూడా పరిశుభ్రంగా లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉండేవిధంగా చర్యలు చేపట్టాలని సూపర్వైజర్ ను ఆదేశించారు. సమస్యలను పరిష్కరించకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనాధ పిల్లలతో మాట్లాడుతూ ఏమైనా సమస్యలు, అసౌకర్యం కలిగితే జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదిస్తే వారి సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని,నిర్లక్ష్యం వహించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం సరస్వతీ టెంపుల్ ఆవరణలో ఉన్న బాలుర నానాధ ఆశ్రమాన్ని సందర్శించి అక్కడ వారికి కల్పిస్తున్న వసతుల గురించి సూపర్వైజర్ను అడిగి తెలుసుకున్నారు. వసతి గృహపరిసరాలను శుభ్రంగా ఉంచాలన్నారు.





# కోటి తలంబ్రాల దీక్షలో పాల్గొన్న జడ్జి ప్రియాంక

**-గోటితో వడ్లను ఓలిచి రామకోటి రామరాజుకు అందజేశారు**

**-రామయ్య కల్యాన తలంబ్రాలలో పాల్గొనడం నా అదృష్టం జడ్జి ప్రియాంక**

**-రామకోటి రామరాజు కృషి అమోగం జడ్జి ప్రియాంక**



రాయపోల్ మార్చి 27 ప్రజాజ్యోతి



భద్రాచల సీతారాముల కళ్యానానికి శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ అందించే కోటి తలంబ్రాల దీక్షలో గురువారం నాడు అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి బి. ప్రియాంక పాల్గొని శ్రీ రామనామ స్మరణ చేస్తూ గోటితో వడ్లను ఓలిచి సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజుకు తన నివాసంలో అందజేసి రామభక్తిని చాటుకున్నారు. అనంతరం జడ్జి ప్రియాంక గారు మాట్లాడుతూ మొదటి సారిగా నేను ఈ గోటి తలంబ్రాల కార్యక్రమంలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందన్నారు. మనము భద్రాచలం వెళ్లలేకపోయినా కూడా మన చేతులతో ఓలిచిన తలంబ్రాలు భద్రాచల సీతారాముల కల్యానానికి వెళ్లడం అదృష్టం అన్నారు. ప్రతి ఒక్కరూ కూడా హిందూ సనాతన ధర్మాన్ని కాపాడాలన్నారు. ఇలాంటి పుణ్య కార్యక్రమంలో మమ్మల్ని కూడా బాగా స్వాములను చేసిన రామకోటి రామరాజు కృషి, పట్టుదల అమోగం అన్నారు. బిజీగా ఉన్నా కూడా రామభక్తికి సమయం ఇచ్చినందుకు జడ్జి గారికీ రామకోటి సంస్థ ద్వారా సీతారాముల జ్ఞాపికను అందజేసి రామకకోటి రామరాజు సన్మానించారు

# అప్పుల బాధతో యువకుడు ఆత్మహత్య.





రాయపోల్ మార్చి 27 ప్రజా జ్యోతి.

అప్పుల బాధ భరించలేక పురుగుల మందు తాగి యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన రాయపోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం చోటుచేసుకుంది. పోలీసులు, మృతుని భార్య తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రం రాయపోల్ గ్రామానికి చెందిన మహమ్మద్ షాదుల్లా (33). బిజినెస్ చేస్తూ జీవిస్తూ%శీ%దేవాడు. గత కొన్ని రోజుల క్రితం షాదుల్లా ఇంటి నిర్మాణం కోసం ఓ ప్రైవేట్ బ్యాంకులో రూ.7 లక్షలు అప్పుగా తీసుకున్నాడు. ఇట్టి రూపాయలు నెలకు బ్యాంకుకు రూ.18 వేలు చెల్లించాలి. కానీ వ్యాపారం నడవకపోవడం వల్ల నెలనెలకు అప్పు కట్టడం ఇబ్బందికరంగా మారింది. దీంతో బాధపడుతూ ఉండేవాడు. మంగళవారం మధ్యాహ్నం ఇంట్లో నుండి బయటకు వెళ్ళాడు. ఎంతకీ తిరిగి రాకపోవడంతో భార్య షాదుల్లాకు ఫోన్ చేసింది. అతని ఫోను వేరే వ్యక్తి లిఫ్ట్ చేసి మీ భర్త మంతూరు గ్రామ శివారులో పురుగుల మందు సేవించి పడి ఉన్నాడని అతడిని 108 అంబులెన్స్ ద్వారా గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తున్నామని తెలిపారు. వెంటనే భార్యతో పాటు కుటుంబ సభ్యులు గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లారు. అక్కడ చికిత్స అందించిన తర్వాత మెరుగైన వైద్యం కోసం సికింద్రాబాద్లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందిన అనంతరం బుధవారం డిశ్చార్జి చేశారు. గురువారం తెల్లవారుజామున ఆరోగ్యం మళ్లీ క్షీణించడంతో సికింద్రాబాద్ లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ అదే రోజు మధ్యాహ్నం మృతి చెందారు. మృతుని భార్య మహమ్మద్ సల్మా బేగం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రఘుపతి తెలిపారు. చిన్నతనంలో షాదుల్లా మృతి చెందడంతో రాయపోల్ గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. వారిది నిరుపేద కుటుంబం రెక్కాడితే కానీ డొక్కాడని నిరుపేద కుటుంబం భార్యతో పాటు ఇద్దరు కూతుర్లు ఉన్నారు. అంత్యక్రియలు చేయడానికి కూడా ఆర్థిక స్తోమత లేని పరిస్థితి. ఎవరైనా దాతలు మానవీయ కోణంలో ఆలోచించి తమరికి తోచిన సహాయాన్ని అందించాలని కోరుతున్నారు.

# ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య




రాయపోల్ మార్చి 27 ప్రజా జ్యోతి.

రాయపోల్ మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో యువకుడు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటుచేసుకుంది మద్యం సేవిస్తున్నాడని భార్య భర్త ను మందలించడంతో ఓ వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన రాయపోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం చోటుచేసుకుంది. మృతుని భార్య, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రాయపోల్ మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన ఎంకొల్ల కుమార్ (35). వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తు%శీ%దేవాడు. బుధవారంకుమార్ మద్యం సేవించి ఇంటికి వచ్చాడు. దీంతో భార్య మద్యం ఎందుకు తాగి వచ్చావని మందలించి, అమ్మమ్మ గారి ఊరైన చేగుంట మండలం అన్నసాగర్ గ్రామానికి వెళ్ళింది. భర్త కుమార్ అదే రోజు సాయంత్రం 4.30 కు ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇంట్లో ఫ్యానుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. చుట్టుపక్కల వారి ద్వారా సమాచారం తెలుసుకున్న భార్య వెంటనే ఇంటికి చేరుకొని చూడగా ఇంట్లో ఊరు వేసుకొని ఆత్మహత్య ఈ విషయం పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు శవాన్ని దించి పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుని భార్య ఎంకొల్ల మహంకాళి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రఘుపతి తెలిపారు. మృతునికి భార్యతో పాటు ఇద్దరు పిల్లలు ఉన్నారు.

## అకాల వర్షానికి దెబ్బతిన్న నాలుగు ఎకరాల మొక్కజొన్న పంట



రాయపోల్ మార్చి 27 ప్రజా జ్యోతి.

రాయపోల్ మండల కేంద్రం రాయపోల్ లో వారం రోజుల క్రితం శుక్రవారం కురిసిన అకాల వడగండ్ల వర్షానికి రాయపోల్ మండల కేంద్రంలోని అనాజిపూర్ గ్రామానికి చెందిన రైతు ఎం వెంకటి కి చెందిన సుమారు 4 ఎకరాల మొక్కజొన్న పంట పూర్తిగా దెబ్బతిన్నదని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. 15 రోజుల్లో పంట చేతికి వచ్చేదని, ఇలాంటి సమయంలో అకాల వర్షం కురవడంతో మొక్కజొన్న పంట నేలమట్టం అయ్యిందని వాపోయారు. ప్రభుత్వం, వ్యవసాయ శాఖ అధికారులు సర్వే నిర్వహించి తమను ఆదుకోని తమకు నష్టపరిహారం చెల్లించాలని రైతు ఆవేదన వ్యక్తం చేశారు

## అంబేడ్కర్ విగ్రహాం ధ్వంసం చేసిన వ్యక్తి అరెస్ట్



ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కొండపాక :

అంబేడ్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వ్యక్తిని గురువారం కుకునూరు పల్లి పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... కొండపాక మండలం దమ్మక్క పల్లి బస్టాండ్ వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి త్వరలో ఆవిష్కరించడానికి సిద్దం చేసి ఉంచారు. గ్రామానికి చెందిన జింక తిరుపతి అనే వ్యక్తి గురువారం విగ్రహం గద్దె పైన కూర్చుని కట్టెతో అంబేద్కర్ విగ్రహం చేతిని కొట్టాడు. ఇది గమనించిన గ్రామస్తులు అడ్డుకునే ప్రయత్నం చేయగా వారిని నానా బూతులు తిడుతూ వారి పైన దాడి చేసి అంబేడ్కర్ విగ్రహాన్ని కట్టెతో కొట్టడంతో విగ్రహం చేయి విరిగింది. ఈ విషయాన్ని గ్రామస్తులు పోలీసులకు తెలపడంతో కుకునూరుపల్లి ఎస్సై శ్రీనివాస్ సంఘటనా స్థలానికి చేరుకుని విగ్రహం ధ్వంసం చేసిన తిరుపతిని అదుపులోకి తీసుకున్నారు.



# విద్యుత్ షాక్ తో రైతు మృతి

**- ఎల్లారెడ్డిపేటలో ఘటన**

తొగుట మార్చ్27 (ప్రజా జ్యోతి ):



విద్యుత్ గతంతో యువరైతు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని ఎల్లారెడ్డిపేట గ్రామంలో గురువారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఎల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన మనీ లోకేందర్ (28) గురువారం ఉదయం పాడి పశువులకు గడ్డి కోయడానికి తమ పొలం కాడికి వెళ్లాడు. గడ్డి కోస్తున్న క్రమంలో కరెంటు వైర్ తగిలి విద్యుత్ షాక్ కు గురై కింద పడిపోయాడు. పక్కనే రైతు చూసి వెంటనే కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. కుటుంబ సభ్యులు గ్రామస్తులు పొలం కాడికి చేరుకున్నారు. అప్పటికే రైతు లోకేందర్ మృతిచెంది ఉన్నారు. మృతి చెందిన లోకేందర్ ను చూసి భార్య శైలజ లబోదిబ్బ మంది కన్నీటి పర్యతమైంది. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతి గల కారణాలను తెలుసుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.౦

# యామలింగం అకాల మరణం బాధాకరం

**-మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి**



తొగుట మార్చ్ 27 (ప్రజా జ్యోతి ):

మండలంలోని వెంకట్రావుపేట కు చెందిన యామ లింగం (40) అకాల మరణం చెందడం బాధాకరమని తొగుట మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి విచారం వ్యక్తం చేశారు.. యామ లింగం బుధవారం అర్ధరాత్రి మరణించగా ఆయన మృత దేహానికి నివాళి అర్పించి సంతాపం ప్రకటించారు...యామ లింగం భార్య లక్ష్మి, కుమారుడు మధు లను ఓదార్చి తన వంతుగా రూ 2500 ఆర్థిక సహాయం అందించారు..దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి సహకారం తో వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు..పరామర్శించిన వారిలో నాయకులు పిట్ల వెంకటయ్య, బండారు స్వామి గౌడ్, మత్స్య సహకార సంఘం చైర్మన్ కత్తుల నరేష్, ఎంగలి సత్తయ్య, రాములు, లక్ష్మణ్, సుతారి రాంబాబు, ఆంజనేయులు, పులిగారి లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

# హుస్నాబాద్ లో పాలిసెట్ ఫ్రీ కోచింగ్

**-ఏబీవీపీ సిద్దిపేట జిల్లా కన్వీనర్ సావుల ఆదిత్య**

హుస్నాబాద్, మార్చి 27 (ప్రజా జ్యోతి):




పేద, మధ్యతరగతి విద్యార్థులకు నైపుణ్య విద్య కోసం ఏబీవీపీ ఆధ్వర్యంలో పాలిసెట్ ఫ్రీ కోచింగ్ నిర్వహిస్తున్నం అని సిద్దిపేట జిల్లా కన్వీనర్ సావుల ఆదిత్య అన్నారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ హుస్నాబాద్ శాఖ ఆధ్వర్యంలో గురువారం స్థానిక సీవీ రామన్ హై స్కూల్ లో సమావేశం నిర్వహించారు. అనంతరం ఏబీవీపీ జిల్లా కన్వీనర్ సావుల ఆదిత్య మాట్లాడుతూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కేవలం విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఆందోళన కార్యక్రమాలు, పేద మధ్యతరగతి విద్యార్థుల కోసం న్యాయ పోరాటాలు చేసే సామాన్య విద్యార్థి సంఘం మాత్రమే కాదని, విద్యార్థులలో దేశభక్తి జాతీయ భావాలను పెంపొందించే దిశగా ముందుకు వెళ్తున్న దేశంలోనే అతిపెద్ద విద్యార్థి సంస్థగా సమాజం కోసం ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తుందని అన్నారు. అందులో భాగంగానే పాలిటెక్నిక్ ఎంట్రన్స్ పరీక్ష రాసే విద్యార్థులకు ఫ్రీ కోచింగ్ తరగతులు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈ పాలిసెట్ ఎంట్రన్స్ ఫ్రీ కోచింగ్ తరగతులు స్థానిక నవభారత్ హై స్కూల్ లో నిర్వహించనున్నట్లు తరగతులు ఏప్రిల్ 15 తేదీన ప్రారంభమవుతాయని అన్నారు. కావున అవకాశాన్ని విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంసాని రాకేష్, నగర ఉపాధ్యక్షులు రాజేష్, రాజు, నగర సంయుక్త కార్యదర్శులు రాహుల్, చరణ్, నగర ఎస్ఎఫ్డి కన్వీనర్ సంతోష్, జూనియర్ కళాశాల కార్యదర్శి అంజి, శివ మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# -తాజా మాజీ సర్పంచులను ముందస్తు అరెస్టులను ఖండించిన






**-సర్పంచ్ల జాయింట్ యాక్షన్ కమిటీ(జేఏసీ )రాష్ట్ర కార్యదర్శి బొడ్డు నరసింహులు**

తొగుట మార్చ్ 27 (ప్రజా జ్యోతి):

మండలంలోని కొంత మంది మాజీ సర్పంచ్ లను ముందస్తు అరెస్ట చేసి తొగుట పోలీసు స్టేషన్లో నిర్బందించడం జరిగింది,అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైనప్పటి నుండి ఇప్పటి వరకు నాలుగైదు సార్లు అరెస్టులు చేయడం సరికాదు మాజీ సర్పంచ్ లను చూసి భయపడుతున్న సీఎం రెవంత్ రెడ్డి ప్రభుత్వం,పరిపాలన వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ అసెంబ్లీ సమావేశాలలో ప్రజా సమస్యలు పట్టించుకోకుండా ప్రజలను తప్పు దోవ పట్టిస్తున్నారు.ఈ దుర్మార్గపు కాంగ్రెస్ పాలనలో మాజీ సర్పంచ్ లకి పెండింగ్ బిల్లులు ఇప్పించకుండా మాజీ సర్పంచ్ లకు అన్యాయం చేస్తున్నారు. పెండింగ్ బిల్లులు విడుదల చేస్తాము అని గొప్పలు చెప్పుకుంటున్న అబద్దాల కాంగ్రెస్ పార్టీ మంత్రులు మాటలతో పబ్బం గడుపుతున్నరని ఏద్దేవ చేశారు.పేరుకేమో ప్రజాపాలన గొప్పలు చెప్పుకుంటూ పాటిస్తున్నది మాత్రం రాక్షస పాలనల పరిపాలిస్తున్నారు.ఇప్పటికైన ప్రజా ప్రభుత్వం కళ్ళు తెరిచి మాజీ సర్పంచ్లు ధర్నాలు రాస్తారోకోలు చేయకుండా తక్షణమే పెండింగ్ బిల్లులు మంజూరు చేసి గ్రామాలలోని ప్రజలు ఏదురు కుంటున్న సమస్యలని తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ.చేయాలేని పక్షంలో అన్ని గ్రామాల మాజీ సర్పంచ్లము అందరం ఏకమై కాంగ్రెస్ ప్రభుత్వం పై మరోభారీ ఎత్తున్న ఉద్యమానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరిస్తున్నామని చందాపూర్ మాజీ సర్పంచ్ బొడ్డు నర్సింలు,లింగంపేట మాజీ సర్పంచ్ మంగ రేణుక నరసింహులు హెచ్చరించారు.

# తాజా మాజీ సర్పంచ్ అరెస్ట్ చేసిన పోలీసులు

రాయపోల్ మార్చి 27 ప్రజా జ్యోతి



ముస్లిం సోదరులందరూ రంజాన్ పర్వదినాన్ని సంతోషంగా జరుపుకోవాలని ఉద్దేశంతో నిరుపేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ కానుకలు పంపిణీ చేయడం జరిగిందని ఉమ్మడి దౌల్తాబాద్ మైనార్టీ సెల్ మాజీ మండల అధ్యక్షులు మహమ్మద్ జహంగీర్ అన్నారు. గురువారం రాయపోల్ మండలం సయ్యద్ నగర్ గ్రామంలో నిరుపేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ కానుకలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం సోదరులకు రంజాన్ ఎంతో పవిత్రమైన అతిపెద్ద పండుగ. మీ పండుగను ముస్లింలందరూ భక్తిశ్రద్ధలతో కుటుంబ సభ్యులతో అందరితో ఆనందంగా జరుపుకుంటారు. ఈ రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు నెల రోజులు భక్తిశ్రద్ధలతో ఉపవాసం ఉంటారు. ముస్లిం సోదరులు ఎంతో పవిత్ర మాసంగా భావించే రంజాన్ నెలలో పేద ధనిక తేడా లేకుండా అందరూ పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఉద్దేశంతో సయ్యద్ నగర్ గ్రామంలో తన వంతు సహకారంగా పేద కుటుంబాలకు రంజాన్ కానుకలు అందజేయడం జరిగిందన్నారు. అలాగే గ్రామాలలో చాలామంది ముస్లిం కుటుంబాలు పేదరికంతో మగ్గుతున్నాయని మానవత్వంతో దాతలు సహకరించి పేద ముస్లిం కుటుంబాలకు సహాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ సయ్యద్ బాబు, షాదుల్, తదితరులు పాల్గొన్నారు.

# నూతన చట్టాలు మహిళల రక్షణకు పెద్దపీట







-అవసరమైన మేరకే సోషల్ మీడియా ఉపయోగించాలి
-చదువుకునే సమయంలో ఎలాంటి చెడు ఆలోచనలకు తావియ్య కూడదు
-గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే ఎలాంటి వివరాలు తెలుపవద్దు
-సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలి
-హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్

హుస్నాబాద్, మార్చి 27 (ప్రజా జ్యోతి):

నూతన చట్టాలు మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరుగుతుందని హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్ అన్నారు. గురువారం పట్టణంలోని సెంట్ జోసెఫ్ హై స్కూల్ హుస్నాబాద్ విద్యార్థినీ విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సైబర్ నేరాల గురించి, గుడ్ టచ్ బాడ్ టచ్, గంజాయి ఇతర మత్తు పదార్థాలు, ఈవిటీజింగ్ నూతన చట్టాల గురించి హుస్నాబాద్ షీ టీమ్ బృందం తోకలిసి అవగాహన ఈ సందర్భంగా సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా మహిళల రక్షణకు పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం ప్రత్యేక షెడ్యూల్లో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థి దశ చాలా కీలకం మీ దశను మీరే మార్చుకునే అవకాశం మీ చేతుల్లో ఉంటుందన్నారు. ఇష్టపడి చదివి ఉన్నత స్థానానికి వెళ్లాలన్నారు. సమయము దొరికినప్పుడల్లా మంచి మంచి మహానుభావుల చరిత్ర చదువుతూ ఉండాలని అన్నారు. కుటుంబంలో ఒక మహిళా చదువుకుంటే ఆ కుటుంబం మొత్తం బాగుపడుతుందన్నారు. ఈ రోజులలో మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని, జన్మనిచ్చిన తల్లిదండ్రులను, విద్య నేర్పిన గురువులను గౌరవిస్తూ ఉండాలన్నారు. తలదించుకొని చదివి తలెత్తుకుని బతకాలన్నారు. సోషల్ మీడియా వాట్సప్, ఫేస్బుక్, ట్విట్టర్, ఇన్స్టాగ్రామ్, వాట్సప్ స్టేటస్ లలో మీకు మీ కుటుంబానికి సంబంధించిన ఫోటోలు పెట్టి ఇబ్బందులకు గురికావద్దన్నారు. అవసరం మేరకే సోషల్ మీడియాను వాడుకోవాలని, ప్రతి విద్యార్థికి చదువు చాలా ముఖ్యం, ఎవరికన్నా ఏదైనా జరిగితే మనకెందుకులే అని నిర్లక్ష్యం నిర్లక్ష్యం చేయకుండా పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. ఉన్నతంగా చదువుకుని పై స్థాయికి వెళ్ళాలని ఒక మనిషికి రూపం ముఖ్యం కాదని గుణము, వ్యక్తిత్వం చాలా ముఖ్యం అన్నారు. ఇష్టపడి చదివి మంచి ర్యాంకు సాధించాలని కుటుంబ సమస్యలను చదువుతూ ముడి పెట్టవద్దని, ఉపాధ్యాయులు గురువులు అంటే భయం భక్తి ఉన్నవారు జీవితంలో వారు అనుకున్న గోల్ సాధిస్తారన్నారు. ఉపాధ్యాయులు చెప్పింది శ్రద్ధగా వినడం చాలా ముఖ్యం, సైబర్ నేరాలు మన తప్పిదాల వల్లే జరుగుతున్నాయన్నారు. గుర్తుతెలియని వ్యక్తులు పంపించే లింకులు ఓపెన్ చేయవద్దని, మీరు కానీ మీకు తెలిసిన వారు కానీ, మీ బంధువులు కానీ, ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే జాతీయ సైబర్ సెల్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. షీటీమ్ దాని యొక్క ప్రాముఖ్యత నిర్వహించే విధుల గురించి, ఫోక్సో చట్టాలు మరియు బాల్య వివాహాలు దాని యొక్క పరిణామాల గురించి, ఇవి టీజింగ్, గుడ్ టచ్, బాడ్ టచ్ తదితర అంశాల గురించి, సోషల్ మీడియా దాని యొక్క పరిణామాల గురించి, సైబర్ సెక్యూరిటీ, మైనర్ డ్రైవింగ్, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుండి ఎలా రక్షణ పొందాలి అనే అంశాల గురించి, సెల్ఫ్ కాన్ఫిడెన్స్, సెల్ఫ్ డిఫెన్స్, మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాల గురించి, ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే డయల్ 100 లేదా సిద్దిపేట షీటీమ్ నెంబర్ 8712667434 కాల్ చేసి సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ విజయ్ రెడ్డి, ఉపాధ్యాయులు,హుస్నాబాద్ షీటీమ్ బృందం సదయ్య,మహిళా కానిస్టేబుల్ ప్రశాంతి, కానిస్టేబుల్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ కానుక పంపిణీ చేసిన

-దౌల్తాబాద్ మండల మాజీ మైనార్టీ సెల్ అధ్యక్షులు జహంగీర్

రాయపోల్ మార్చి 27 ప్రజా జ్యోతి



ముస్లిం సోదరులందరూ రంజాన్ పర్వదినాన్ని సంతోషంగా జరుపుకోవాలని ఉద్దేశంతో నిరుపేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ కానుకలు పంపిణీ చేయడం జరిగిందని ఉమ్మడి దౌల్తాబాద్ మైనార్టీ సెల్ మాజీ మండల అధ్యక్షులు మహమ్మద్ జహంగీర్ అన్నారు. గురువారం రాయపోల్ మండలం సయ్యద్ నగర్ గ్రామంలో నిరుపేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ కానుకలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం సోదరులకు రంజాన్ ఎంతో పవిత్రమైన అతిపెద్ద పండుగ. మీ పండుగను ముస్లిలందరూ భక్తిశ్రద్ధలతో కుటుంబ సభ్యులతో అందరితో ఆనందంగా జరుపుకుంటారు. ఈ రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు నెల రోజులు భక్తిశ్రద్ధలతో ఉపవాసం ఉంటారు. ముస్లిం సోదరులు ఎంతో పవిత్ర మాసంగా భావించే రంజాన్ నెలలో పేద ధనిక తేడా లేకుండా అందరూ పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఉద్దేశంతో సయ్యద్ నగర్ గ్రామంలో తన వంతు సహకారంగా పేద కుటుంబాలకు రంజాన్ కానుకలు అందజేయడం జరిగిందన్నారు. అలాగే గ్రామాలలో చాలామంది ముస్లిం కుటుంబాలు పేదరికంతో మగ్గుతున్నాయని మానవత్వంతో దాతలు సహకరించి పేద ముస్లిం కుటుంబాలకు సహాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ సయ్యద్ బాబు, షాదుల్, తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లులు చెల్లించకుంటే ఇంకా ఆత్మహత్యలే

-జె. ఏ. సి. స్టేట్ కార్యదర్శి మాజీ సర్పంచ్ నెమలి. సుభాష్ గౌడ్ అరెస్ట్

చిన్నకోడూర్ ,మార్చి 27 (ప్రజా జ్యోతి):




పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని జే.ఏ.సీ. స్టేట్ కార్యదర్శి మాజీ సర్పంచ్ నెమలి. సుభాష్ గౌడ్ .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమ అరెస్టులు చేయడం సరియైన నిర్ణయం కాదని ఆయన ఆవేదన చేశారు. గ్రామాలలోని డంపింగ్ యార్డ్. స్మశాన వాటిక. బృందావనం. సిసి రోడ్డు .ఇంకుడు గుంతలు బ్రిడ్జి. పంచాయతీ భవనాలు .కమ్యూనిటీ హాలు . రైతు వేదిక.అనేక అభివృద్ధి పనులు చేసిన బిల్లుల కోసం ఎదురుచూస్తున్న మన్నారు. గ్రామాలలో అభివృద్ధి పనులు చేసేందుకు ప్రైవేటు వడ్డీ వ్యాపారం వద్ద అప్పులు తెచ్చి పెట్టిన అని వాపోయారు. బిల్లు రాకపోతే వడ్డీ కట్టలేక మానసికంగా కుళ్ళిపోతున్నాం కొత్త ప్రభుత్వం వచ్చి సంవత్సరం గడిచిన గ్రామాలలోకి పరిస్థితి అభివృద్ధి. చెల్లింపులు. పారిశుద్ధ్యం నిర్వహణపై దృష్టి సాధించలేక పోవడం దురదృష్టకరం అన్నారు.

# శ్రీ పెద్దమ్మ పులి విక్రమ రాజుల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షులు బైరి. శంకర్ ముదిరాజ్



చిన్నకోడూర్ మార్చి 27 (ప్రజా జ్యోతి):

మండలపరిధికొండంగలగుట్ట,బిక్కుబండ, కమ్మర్లపల్లి గ్రామంలో శ్రీ పెద్దమ్మ పులి విక్రమ రాజుల కల్యాణ మహోత్సవం భాగంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బైరి .శంకర్ ముదిరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి పంటలు ,ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని దేవుని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు తోడుపూర్ నూరి వెంకటేశం, మండల ప్రధాన కార్యదర్శి అక్కి సంతోష్ కుమార్, జిల్లా, నాయకులు ,జనార్ధన్ ,శ్రీనివాస్, సునీల్, బూత్ అధ్యక్షులు రామచంద్రం, యాదగిరి ,రాజు ,రంజిత్ ,సంపత్, రామచంద్రం, ప్రశాంత్ ,రోహిత్, రఘు ,వేణు యాదగిరి, బన్నీ, లక్ష్మణ్ ,సంతోష్, ముదిరాజ్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్లను ముందస్తు అరెస్టు చేసిన పోలీసులు



రాయపోల్ మార్చి 27 ప్రజా జ్యోతి.

రాయపోల్ మండలం లోని పలు గ్రామాల మాజీ సర్పంచులను రాయపోల్ పోలీసులు గురువారం ముందస్తు గా అరెస్టు చేసారు. మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులను చెల్లించాలని డిమాండ్ చేస్తూ చలో అసెంబ్లీ కార్యక్రమానికి పిలుపునిచ్చిన నేపథ్యం లో పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. మౌనిక,రామోల్ల స్వామి,కర్నాకర్,బుచ్చమ్మ, తదితరులు అరెస్ట్ అయిన వారిలో ఉన్నారు.

## మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు





హుస్నాబాద్, మార్చి 27 (ప్రజా జ్యోతి):

హుస్నాబాద్ పట్టణంలో 10వ వార్డులో ఏబిసి మల్లయ్య, 4వ వార్డ్ లో ఈదులకంటి ఓదయ్య ఇటీవలే మృతిచెందగా గురువారం మృతుల కుటుంబ సభ్యులను స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. పరామర్శించిన వారిలో సిద్దిపేట జిల్లా గ్రంథాల చైర్మన్ కేడం లింగమూర్తి, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చిత్తారి రవీందర్, 7వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ చిత్తారి పద్మ, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళ కార్యదర్శి నాయిని రజిత, హుస్నాబాద్ వ్యవసాయ కమిటీ మార్కెట్ డైరెక్టర్ లావుడియా బిక్య నాయక్, కాంగ్రెస్ పార్టీ 10వ వార్డు ఇంచార్జి పచ్చిమట్ల రాధ, బూరుగు కృష్ణస్వామి తదితరులు ఉన్నారు.

## బస్వాపూర్ గ్రామంలో వారసంత, దుకాణ సముదాయాలకు బహిరంగ వేలం

కోహెడ, మార్చి 27 (ప్రజా జ్యోతి):

కోహెడ మండలంలోని బస్వాపూర్ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో 2025-26 సంవత్సరానికి గాను వారసంత, దుకాణ సముదాయాల బహిరంగ వేలం ఈ నెల 29న (శనివారం) నిర్వహించనున్నట్లు గ్రామ ప్రత్యేక అధికారి ఎంపిడివో కృష్ణయ్య మరియు పంచాయతీ కార్యదర్శి రేఖ ప్రకటించారు. ఈ వేలం ప్రక్రియ పూర్తి పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా జరుగుతుందని, ఆసక్తి ఉన్న వ్యాపారులు, దుకాణదారులు, పాల్గొనాలని అధికారులు సూచించారు. ఆసక్తి ఉన్నవారు పూర్తి వివరాల కోసం గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని సంప్రదించాలని తెలిపారు.

## కోహెడ మండల బిఎస్పి పార్టీ అధ్యక్షుడిగా ఖాతా శ్రీకాంత్ నియామకం

కోహెడ, మార్చి 27 (ప్రజా జ్యోతి):


హుస్నాబాద్ బిఎస్పి పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్, గురువారం కోహెడ మండల బిఎస్పి పార్టీ అధ్యక్షుడిగా ఖాతా శ్రీకాంత్‌ను నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వచ్చే జడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచ్ ఎన్నికల్లో పార్టీ విజయాన్ని సాధించేందుకు కష్టపడాలని సూచించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కుల వెంకన్న ముఖ్య అతిథిగా హాజరై పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మల్లేశం, ప్రధాన కార్యదర్శి ఎలగందుల శంకర్, జిల్లా కార్యవర్గ సభ్యులు తిరుపతి, సీనియర్ నాయకుడు సుధాకర్, నియోజకవర్గ అధ్యక్షుడు వెలుపుల రాజు, పార్టీ మహిళా నాయకురాలు రమాదేవి, బోయిని బాబు, భూసమల్ల రాజు తదితరులు పాల్గొన్నారు.



## కోహెడ మండల NHRC (NGO) అధ్యక్షుడిగా ఆరె కిశోర్ నియామకం

కోహెడ, మార్చి 27 (ప్రజా జ్యోతి):

నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ (NHRC) NGO కోహెడ మండల అధ్యక్షుడిగా సముద్రాల గ్రామానికి చెందిన ఆరె కిశోర్ నియమితులయ్యారు. గురువారం, NHRC NGO జాతీయ చైర్మన్ ఐలేని శ్రీనివాసరావు మరియు రాష్ట్ర అధ్యక్షుడు నక్క గంగారం ఆదేశాల మేరకు సిద్దిపేట జిల్లా NHRC NGO అధ్యక్షుడు పెందోట భూ శంకరాచారి ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని తెలిపారు.ఐఈ సందర్భంగా నూతన మండల అధ్యక్షుడు ఆరె కిశోర్ మాట్లాడుతూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ పౌరహక్కుల పరిరక్షణకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే, నేషనల్ వుమెన్ రైట్స్ కౌన్సిల్ (NHRC) NGO బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. రాజ్యాంగ పరంగా వచ్చే ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా ముందుకు సాగుతానని, తనకు మద్దతుగా ఉన్న జాతీయ, రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా అధ్యక్షుడు పెందోట భూ శంకరాచారి మాట్లాడుతూ, మండల కేంద్రంలో సామాన్య ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి, వారి సమస్యలను సంబంధిత అధికారులకు తీసుకెళ్లి



పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పెందోట భూ శంకరాచారి, జిల్లా నియోజకవర్గ అధ్యక్షుడు ఎదులాపురం నవీన్, జిల్లా ఉపాధ్యక్షులు పొలోజు రవీంద్ర చారి, జిల్లా ప్రధాన కార్యదర్శి గద్దల రమేష్, హుస్నాబాద్ నియోజకవర్గ కన్వీనర్ పంజా సంపత్, కో కన్వీనర్ బొమ్మగాని హరిబాబు, జిల్లా మీడియా సెల్ కన్వీనర్ జాల శ్రీనివాస్, జిల్లా లీగల్ సెల్ అడ్వైజర్ కొడముంజ జగత్ పాల్ తదితరులు పాల్గొన్నారు.

## సాగు చేసుకుంటున్న రైతుల భూములకు ప్రభుత్వం రక్షణ ఇవ్వాలి

**-ఫారెస్ట్ అధికారుల వేధింపులు నిలిపివేయాలని ప్రస్తావన**

**-అటవీశాఖ మంత్రిని కోరిన ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి**

తాండూరు మార్చి 27 ప్రజాజ్యోతి:-

తెలంగాణ శాసనమండలి సమావేశంలో సాగిన స్పెషల్ మెన్షన్స్ అంశాలపై జరిగిన చర్చలో భాగంగా వికారాబాద్ జిల్లాలోని అటవీ ప్రాంతాలలో గిరిజన రైతులు,ఇతర సామజిక వర్గానికి చెందిన రైతుల భూముల సమస్యలను ప్రభుత్వం రక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్సీ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి శాసనమండలిలో ప్రస్తావించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాండూర్ నియోజకవర్గంలోని పెద్దేముల్, యాలాల, బషీరాబాద్ మండలాలతో పాటు వికారాబాద్ పరిసర మండలాల్లోనూ అటవీ భూములను రైతులు గత 30 నుంచి 40 ఏడ్లుగా సాగు చేసుకుంటు జీవనోపాధి పొందుతున్నారని గుర్తు చేశారు. ఏళ్ల తరబడి సాగు చేసుకుంటున్న రైతుల భూములను అటవీశాఖ అధికారులు స్వాధీనం చేసుకునేందుకు



ప్రయత్నిస్తున్నారన్నారని గుర్తు చేశారు. అట్టి విషయంపై ప్రభుత్వం రైతులకు బాసటగా నిలవాలని కోరారు. గతంలో తాము పరిష్కారం కోసం ప్రయత్నించామని ప్రస్తుతం మరోసారి రైతుల పక్షాన నిలవలసిన పరిస్థితి ఏర్పడిందని అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ దృష్టికి తీసుకెళ్లారు. రైతులకు ఇబ్బందులు తొలిగేలా భూమిపై యాజమాన్యపు హక్కులను రైతులకు కల్పించాలని శాసనమండలిలో అయన కోరారు.

## ద్విచక్ర వాహనంపై గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తుల అరెస్ట్

**-వివరాలు వెల్లడిస్తున్న ఎస్సై విఠల్ రెడ్డి**

తాండూర్ మార్చి 27 ప్రజా జ్యోతి :-

తాండూర్ మండలం కరన్ కోట్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకొన్నట్లు ఎస్సై విఠల్ రెడ్డి వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనంపై ఇద్దరు వ్యక్తులు గంజాయి తరలిస్తున్నట్లు వచ్చిన నమ్మదగిన సమాచారం మేరకు కరన్ కోట్ పోలీసు, అదేవిదంగా జిల్లా టాస్క్ పోలీసులు సంయుక్తంగా వాహన తనిఖీలు చేస్తుండగా టిఎస్ 08 జేవై 1433 గల ద్విచక్ర వాహనంపై ఇద్దరు వ్యక్తులు ఇందిరా నగర్ కు చెందిన వినోద్ కుమార్ తండ్రి గుండప్ప, రాజీవ్ కాలనీకి చెందిన మహమ్మద్ హర్షద్ తండ్రి మహమ్మద్ లు గంజాయి తరలిస్తున్నట్లు గుర్తించమన్నారు. అట్టి వ్యక్తుల వద్ద నుండి గంజాయితో పాటు ద్విచక్ర వాహనాన్ని స్వాధీన చేసుకున్నట్లు వివరించారు . ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.



# రైతులకు రూ. 5.80 కోట్ల రూపాయల చెక్కుల పంపిణీ

**- ప్రభుత్వం అందిస్తున్న నష్టపరిహారాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి**

**- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



వికారాబాద్ ప్రతినిధి, మార్చి 27(ప్రజా జ్యోతి): ప్రభుత్వం అందజేస్తున్న నష్టపరిహారాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. గురువారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు కొడంగల్ నియోజకవర్గం, దుద్యాల మండలం, హకీంపేట కు సంబంధించిన పట్టా భూమి కలిగిన రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సమ్మతి తెలిపిన రైతులకు తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ లతో కలిసి నష్ట పరిహార చెక్కులను జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ... పారిశ్రామిక పార్కులో భూములను కేటాయించిన రైతులకు ఒకే విడత లో నష్టపరిహార చెక్కులను అందజేయడం జరిగిందన్నారు. భూములు కోల్పోయిన రైతులు నష్టపరిహారం ద్వారా తమ కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. దుద్యాల మండలం, హకీంపేటలో పట్టా భూమి కలిగిన 32 మంది రైతులు 29 ఎకరాల భూమిని పారిశ్రామిక పార్క్ కు తమ భూములను కేటాయించేందుకు సమ్మతి తెలుపనైనది. పారిశ్రామిక పార్కు కు భూములను కేటాయించిన రైతులకు నష్టపరిహారం కింద రూ. 5,80,00,000 కోట్ల రూపాయల చెక్కులను అందజేయడం జరిగిందన్నారు..ఈ కార్యక్రమం లో దుద్యాల మండలం తహసీల్దార్ కిషన్, జి సెక్షన్ సూపరింటెండెంట్ నాఫీస్ ఫాతిమా, టీ ఎస్ ఐ ఐ సి అసిస్టెంట్ మేనేజర్ అనురాధ, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## మోమిన్ పెట్ శిక్షణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్విజ్ కాంపిటేషన్ పోటీ లో



మోమిన్ పెట్ మార్చి 27 (ప్రజా జ్యోతి) మోమిన్ పెట్ మండలంలోని ఎంపీపీ ఎస్ బూరుగుపల్లి మూడవ స్థానంలో నిలిచి ట్రోఫీ ని కైవసం చేసుకోన్నారు . ఈ కార్యక్రమానికి వికారాబాద్ జిల్లా విద్యాశాఖ మానిటర్ రాము హాజరు అయిన మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభను అభినందించారు అలాగే విద్యార్థులకు మేమేంటోస్ ట్రోఫీలను బహుకరించడం జరిగింది. పాఠశాల ఉపాధ్యాయులు వీరేశం, ప్రేమల పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆపరేషన్ మేనేజర్ కాశీనాథ్ ,జిల్లా సీనియర్ మెంటర్లు నాగరాజ్, రాజు, చిరంజీవి, సత్యానందం, రమేష్, యాదయ్య, లక్ష్మీనారాయణ మరియు వివిధ మండలాల మెంటర్లు పాల్గొన్నారు .అలాగే వివిధ పాఠశాల నుంచి విచ్చేసిన ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

# ప్రైవేట్ కు దీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు రాణించడం హర్షించదగ్గ విషయం



**- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



వికారాబాద్ ప్రతినిధి, మార్చ్ 27 (ప్రజా జ్యోతి): ప్రైవేటు పాఠశాల విద్యార్థులకు దీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఆంగ్ల బోధన గావించి , పిల్లలు ఆంగ్లం లో ధారాళంగా మాట్లాడటం హర్షించదగిన విషయమని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. గురువారము కలెక్టరేట్ సమావేశము హాలు నందు జరిగిన యంగ్ ఓరేటర్స్ క్లబ్ మరియు బోస్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విద్యా కదంబం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. జిల్లాలో ఈ విద్యా సంవత్సరంలో ఏర్పాటుచేసిన వై ఓ సి యంగ్ ఓటర్స్ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా లో ఉన్నటువంటి ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ బోధించడం జరిగిందని ఇంగ్లీష్ కు సంబంధించి విద్యార్థులు దారాళంగా ఇంగ్లీషు మాట్లాడడానికి ఉపాధ్యాయులు వివిధ రకాల కృత్యాలు మరియు యాక్టివిటీస్ ద్వారా ఇంగ్లీష్ నేర్పించడం జరిగిందని , ఇంగ్లీష్ మాట్లాడడానికి ఉపాధ్యాయులు బోధన జరిపించడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వై ఓ సి చేస్తున్నటువంటి సేవలు కొనియాడారు. అదేవిధంగా వైఓసి క్లబ్ ద్వారా పిల్లలు ఇంగ్లీషులో మాట్లాడటం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. రాబోవు రోజుల్లో ఇంగ్లీష్ పట్ల మరింత శ్రద్ధను చూపిస్తూ పిల్లలకు ఇంగ్లీషు భాష పట్ల ఆసక్తిని కలిగించేలా భోధించాలని సూచించారు. విద్యార్థులు మాతృభాషతో పాటు ఇంగ్లీష్ భాషను కూడా కచ్చితంగా నేర్చుకుని ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన నాటికను తిలకించి సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాదికారి రేణుక దేవి, వై ఓ సి సభ్యులు, డిఆర్పీలు విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి జూడో పోటీలకు కోహెడ మోడల్ స్కూల్ విద్యార్థి శ్రీ చరణ్ ఎంపిక



కోహెడ, మార్చి 27 (ప్రజా జ్యోతి): కోహెడ మండలం నాగసముద్రల (PM SHRI) తెలంగాణ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్ ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం (CEC) విద్యార్థి శ్రీ చరణ్ జాతీయ స్థాయిలో తన ప్రతిభను ప్రదర్శించేందుకు సిద్ధమయ్యాడు. హైదరాబాద్‌లో 24వ తేదీన జరిగిన రాష్ట్ర స్థాయి జూడో పోటీల్లో – 100kg వెయిట్ కేటగిరీలో బంగారు పతకం సాధించి, జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈనెల 28 నుండి 31 వరకు ఉత్తరాఖండ్, డెహ్రాడూన్‌లోని పిస్టల్ వీడ్ స్కూల్ లో జరిగే జాతీయ స్థాయి జూనియర్ జూడో పోటీల్లో పాల్గొననున్నాడు. ఈ విషయాన్ని సిద్దిపేట జిల్లా జూడో అధ్యక్షులు నంట శ్రీనివాస్ రెడ్డి, సెక్రటరీ భరత్ రెడ్డి ప్రకటించారు. విద్యార్థి శ్రీ చరణ్ విజయంపై కళాశాల ప్రిన్సిపాల్ నర్సింలు, ఉపాధ్యాయ బృందం, కోచ్ చామంతుల భరత్, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు, వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు, కోచ్లు, తోటి విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు.

## పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి రోడ్డు ప్రమాదం కాదు, హత్యే - పాస్టర్ ఇస్సాక్



కోహెడ, మార్చి 27 (ప్రజా జ్యోతి): ఆంధ్రప్రదేశ్‌లోని రాజమండ్రి సమీపంలో ఈ నెల 25న అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రఖ్యాత క్రైస్తవ ధార్మిక బోధకుడు పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి చెందలేదని, ఇది ఒక హత్య అని కోహెడ పాస్టర్ ఇస్సాక్ ఆరోపించారు. పాస్టర్ ప్రవీణ్‌ను హత్య చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేసి, న్యాయం జరిగేలా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. గురువారం రాత్రి స్థానిక అంబేద్కర్ స్టాచు వద్ద పాస్టర్ ప్రవీణ్ పగడాలకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ జోసఫ్, పాస్టర్ తిమోతి కర్ణాకర్, ప్రేమ్, స్టీవెన్, శాంతి దయాకర్, కల్పన, కరిష్మా తదితరులు పాల్గొని పాస్టర్ ప్రవీణ్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## బషీరాబాద్ తై బజార్ రూ 4,57,500 దక్కించుకున్న అబ్దుల్ రజాక్



బషీరాబాద్ మార్చి 27 ప్రజా జ్యోతి

బషీరాబాద్ గ్రామపంచాయతీ 20 25-26 సంవత్సరంనకు సంబంధించిన తై బజార్ బహిరంగ వేలం తేదీ 27 గురువారం రోజు బషీరాబాద్ మండల కేంద్రం గ్రామపంచాయతీ కార్యాలయం నందు గ్రామ కార్యదర్శి (ఎంపీ ఓ) జయకర్ ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహించడం జరిగింది. ఇట్టి వేలంపాటలో ఇద్దరు వ్యక్తులు తొల్లి మాధోజి, అబ్దుల్ రజాక్ మాత్రమే పాల్గొన్నారు. అబ్దుల్ రజాక్ 4,57, 500 రూపాయలకు కైవసం చేసుకున్నాడని పంచాయతీ కార్యదర్శి జయకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పవన్ ఠాకూర్, నరేష్ చౌహాన్, సాయిలు గౌడ్, బసప్ప, కాజా, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.ద

## తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులుగా గంటి సురేష్ కుమార్

కొడంగల్ మార్చ్ 27 ప్రజా జ్యోతి న్యూస్:



తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులుగా వికారాబాద్ జిల్లాకు చెందిన గంటి సురేష్ కుమార్ ఎన్నికైనట్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు, ఈనెల 25, 26, 27 తేదీలలో నిజామాబాద్ లో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర మహాసభలు మూడు రోజులపాటు నిర్వహించారు, అనంతరం తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నూతన కమిటీ ఎన్నుకోవడంతో కమిటీలోకి రాష్ట్ర కమిటీ సభ్యులుగా సురేష్ కుమార్ ను ఎన్నుకున్నట్లు తెలిపారు, రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఎన్నికైన సురేష్ కు రాష్ట్ర తెలంగాణ రైతు సంఘం నాయకులు, జిల్లా రైతు సంఘం నాయకులు, స్నేహితులు అభినందనలు తెలిపారు.

## కొత్తపల్లి మర్రిచెట్టులో మంటలు





చౌడాపూర్ మండల్ ( ప్రజా జ్యోతి ) మార్చ్ 27 :

వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో పురాతన కాలం నాటి అతిపెద్ద మర్రి చెట్టులో అనుకోకుండా రాత్రి 8:30 గంటల సమయంలో భారీగా అగ్ని ప్రమాదం జరిగింది. గమనించిన గ్రామస్తులు అక్కడికి చేరుకొని చాలాసేపు శ్రమించి మంటలు అదుపు చేసేందుకు చాలా ప్రయత్నం చేశారు.ఆ సమయంలో అక్కడ ఎలాంటి ప్రాణం నష్టం జరగలేదు.

# గొర్రెల దొంగలు చిక్కారు





**-దొంగలను గుర్తించేందుకు అనేక కోణాల్లో అన్వేషణ**

**-ముగ్గురు అరెస్ట్ మరో ఇద్దరు పరార్**

**-పోలీసులను అభినందించిన ఎస్పీ, డి.ఎస్.పి**

తాండూర్ మార్చి 27 ప్రజా జ్యోతి:-

వికారాబాద్ జిల్లా తాండూరు మండలం కరణ్కోట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన గొర్రెల దొంగతనం కేసును చేదించేందుకు కరన్ కోట్ ఎస్సై విఠల్ రెడ్డి నేతృత్వంలో ప్రత్యేక పోలీసు బృందంతో పరిశీలించి నేరస్థులను కటకటలోకి పంపడం జరిగిందని తాండూరు డిఎస్పి బాలకృష్ణ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి మాట్లాడుతూ గౌతాపూర్ గ్రామంలో జరిగిన గొర్రెల దొంగల కదలికలను గుర్తించేందుకు 15 పోలీస్ స్టేషన్ల పరిధిలోని 80 సీసీ కెమెరాలను పరిశీలించడం జరిగిందన్నారు. సిసి కెమెరాలలో నమోదైన రికార్డ్ ప్రకారం నేరస్థులను చేరుకోవడానికి సుమారు 120 కిలోమీటర్ల ప్రయాణం సాగిందన్నారు.. తాండూరు సబ్ డివిజన్ పరిధిలోని కరణ్ కోట్ పోలీస్ స్టేషన్ లో ఈ నెల మార్చి 6న గౌతాపూర్ గ్రామస్థుడైన మల్లికార్జున్ తన దొడ్డిలో భద్రపర్చిన గొర్రెలలో 6 ఆరుంటిని అపహరించకొని వెంట తెచ్చుకున్న స్కార్పియో వాహనంలో వెళ్లినట్లు కరణ్ కోట్ పోలీసులు గుర్తించినట్లు చెప్పారు. అప్పట్లో గ్రామంలోని సిసి కెమెరాలు పరిశీలించి చూడగా రాత్రి అందాజ 12 గంటల 30 నిమిషాల సమయంలో ఒక నల్లని స్కార్పియో వాహనం అక్కడికి వచ్చి వెళ్లినట్టు గుర్తించిన పోలీసులు వాహనాన్ని క్షుణంగా గుర్తించేందుకు తాండూరు పట్టణం , దారుర్, వికారాబాద్, మన్నెగూడ,చేవెళ్ల, మొయినాబాద్, నార్సింగ్,లంగర్ హౌస్, హుమాయున్ నగర్, మాసబ్ ట్యాంక్, పంజాగుట్ట, నాంపల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, పరిసర ప్రాంతాలతో పాటుగా హైదరాబాదులోని కమాండ్ కంట్రోల్ లో సీసీ కెమెరాలు పరిశీలించిన పోలీసుల బృందం గొర్రెలను అపహరించకపోయిన స్కార్పియో వాహనం నెంబర్ ఓఆర్ 02ఏజి 1007 గా గుర్తించడం జరిగిందని వెల్లడించారు. దీంతో అసలు విషయం వెలుగులోకి రావడంతో నిందితులను గుర్తించి, బోరబండలోని ఓ ప్రాంతంలో నిందితులను అతి కష్టం మీద అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. ఒరిస్సా రాష్ట్రం పరిమిటితో ఉన్న బ్లాక్ స్కార్పియో వాహనంలో వచ్చి బోరబండ ప్రాంతంలో తిష్ట వేసి, హైదరాబాద్ పరిసర ప్రాంతాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో గొర్రెలను దొంగిలిస్తు ఒక దొంగల ముఠాగా ఏర్పాటునట్లు వెల్లడించారు. నేరస్తులలో ఏ 1 బబులి వయస్సు 30 సంవత్సరాలు, ఏ 2 దీపు వయస్సు 31 సంవత్సరాలు, ఏ 3 తమిమిమ్ వయస్సు 35 సంవత్సరాలు, ఏ 4 సాజిద్ , వయస్సు 33 సంవత్సరాలు, ఏ 5 ముస్తఫా వయస్సు 24 సంవత్సరాల వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు డి.ఎస్.పి బాలకృష్ణ రెడ్డి వెల్లడించారు.

పైన పేర్కొనబడిన అందరూ కూడ ఒరిస్సా రాష్ట్రానికి చెందిన వారిగా గుర్తించి అందులో ముగ్గురిని ఏ 3 , ఏ 4, ఏ 5 నేరస్థులను అరెస్ట్ చేసి అట్టి వాహనాన్ని సీజ్ చేసి తదుపరి నాలుగు గొర్రెలను స్వాధీన పరుచుకొని కోర్టులో హాజరు పరిచయం జరిగినదని చెప్పారు. ఇట్టి నేరస్థులను పట్టుకున్న కరణ్కోట్ ఎస్సై విఠల్ రెడ్డి, హెచ్ సి శ్రీనివాస్, పీసీ మహేష్, లను జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, తాండూరు డిఎస్పి బాలకృష్ణ రెడ్డిలు అభినందించారు.

## పాస్టర్ పగడాల ప్రవీణ్ ఆత్మకు శాంతి చేకూరాలని క్యాండిల్ ర్యాలీ

కొడంగల్ మార్చి 27 ప్రజా జ్యోతి న్యూస్ :


పగడాల ప్రవీణ్ కుమార్ మరణం యాక్సిడెంట్ గా చిత్రీకరించడం దుర్మార్గం ఆయన మిస్టరీ మర్డర్ పై సమర్థవంతమైన విచారణ జరిపి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని సంఘం నాయకులు అన్నారు . కోడంగల్ లోను గురువారం ఎమ్మార్వో కార్యాలయం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు క్రైస్తవ సంఘం ఆధ్వర్యంలో క్రైస్తవులు పగడాల ప్రవీణ్ మరణం బాధాకరమని శాంతియుతంగా క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు, పగడాల ప్రవీణ్ మరణం యాక్సిడెంట్గా చిత్రీకరించడం దుర్మార్గమని బాధాకరమన్నారు, క్రైస్తవులకు రక్షణ కల్పించాలని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. తక్షణమే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్పందించి దర్యాప్తును వేగవంతం చేయాలన్నారు, క్రైస్తవులపై, దళితులపై, చర్చిలపై, మహిళలపై దాడులు దౌర్జన్యాలు ఎక్కువగా జరుగుతున్నాయని, క్రైస్తవులకు రక్షణ కల్పించాలన్నారు, మత స్వేచ్ఛ, హక్కుల రక్షణ కల్పించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలని డిమాండ్ చేశారు. పగడాల ప్రవీణ్ అంతర్జాతీయ సువార్తికునిగా




ఎంతో మంచి పేరు ప్రఖ్యాతలు ఉన్నాయని తెలిపారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు, అనంతరం పగడాల ప్రవీణ్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాస్టర్లు, క్రైస్తవులు, పాల్గొన్నారు.

## పట్టపగలు మారుతి నగర్ లో చోరీ

మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి మార్చ్ 27 (ప్రజా జ్యోతి):



మక్తల్ పట్టణంలోని న్యూ మారుతి నగర్ లో నివాసం ఉంటున్న రాజేష్ గౌడ్ ఇంట్లో శుక్రవారం సాయంత్రం అంజదా మూడు, నాలుగు గంటల ప్రాంతంలో గుర్తుతెలియని వ్యక్తులు తలుపులు విరగొట్టి ఇంట్లో ప్రవేశించి దాదాపు లక్ష 30 వేల నగదును ఎత్తు కెళ్ళి నట్టు సమాచారం. విషయంపై బాదితుడు పోలీసులకు ఫిర్యాదు మక్తల్ ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని బాధితులతో విషయాన్ని తెలుసుకున్నారు. దొంగతనం జరిగిన ప్రదేశంలో ఎవర్ని ప్రవేశించకుండా ఫింగర్ ప్రింట్స్ తీసుకునేందుకు క్లూస్ టీం వారి రంగంలో దించి తనిఖీలు చేస్తున్నారు, ఈ దొంగతనంలో బంగారం.నగదు ఇంకా ఎంత అన్నవివరాలు తెలియాల్సి ఉంది. అయితే గురువారం ఉదయం రాజేష్ గౌడు రిజిస్ట్రేషన్ ఆఫీస్ దగ్గర ఓ ఫ్లాట్ విక్రయంతో వచ్చిన పెద్ద మొత్తం డబ్బును బ్యాగులో ఉంచుకుని సంచరించడం జరిగిందని. ఈ వ్యవహారాన్ని గమనించిన గుర్తుతెలియని వ్యక్తులు, ఆయన్ను ఫాలో అయ్యారని, అయితే ఆయన మధ్యాహ్నం ఇంటికొచ్చి వెళ్ళాక ఆ వ్యవహారంలో సంబంధించిన డబ్బులు ఇంట్లో ఉంచి ఉండొచ్చని గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనానికి పాల్పడి ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారంపై పూర్తి దర్యాప్తు చేసేందుకు చుట్టు పక్కల ఉన్న సిసి ఫుటేజ్లను పరిశీలించాల్సి ఉంటుందని పోలీసులు ఇంటి వారితో అన్నట్టుకు సమాచారం

# వసతి గృహాలను పరిశీలించిన సంక్షేమ శాఖ అధికారులు

**-మల్లేశం, కమలాకర్ రెడ్డి**

కొడంగల్ మార్చి 27 ప్రజా జ్యోతి న్యూస్::

కోడంగల్ పట్టణంలోని ప్రభుత్వ ఎస్సీ, బీసీ, ఎస్టి బాలుర, బాలికల వసతి గృహాలను జిల్లా సంక్షేమ శాఖ అధికారులు మల్లేశం, కమలాకర్ రెడ్డి గురువారం పరిశీలించారు, విద్యార్థులు తింటున్న ఆహారాన్ని పరిశీలించారు, విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు, పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు ఏ విధంగా రాస్తున్నారని పరీక్షలకు ఎలా చదువుతున్నారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు, ప్రభుత్వం అందించే సౌకర్యాలను అందిపుచ్చుకొని మంచి స్థాయిలో స్థిరపడాలని విద్యార్థులకు సూచించారు, భౌతిక శాస్త్రం ప్రాధాన్యతను వివరిస్తూ నేటి సమాజానికి భౌతిక శాస్త్రం ఉపయోగపడే తీరును వివరించారు, వసతి గృహాలలో మైనర్ రిపేర్లను, పెయింటింగ్ పనుల పురోగతిని పరిశీలించారు, వసతి గృహాలలో ఏదైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి




తీసుకు రావాలని సూచించారు, ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్లు పాల్గొన్నారు.

# హంస వాహనంపై తిరు మాడవీధుల్లో దర్శనమిచ్చిన వెంకటేశ్వరుడు



కొడంగల్ మార్చి 27 ప్రజా జ్యోతి న్యూస్:

శ్రీమత్ కొడంగల్ శ్రీ మహాలక్ష్మి వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవములు 25.03.2025 నుండి 03.04.2025 వరకు 9 రోజుల పాటు అత్యంత వైభోపేతముగ జరుగును అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడై పేదల తిరుపతిగా ప్రసిద్ధి చెందిన కొడంగల్ పట్టణము నందు కొలువుతీరిన శ్రీ మహాలక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి నవాహ్నిక దీక్షాయుత బ్రహ్మోత్సవాలలో భాగంగా 2వ రోజు రాత్రి ఆచార్యస్వాములు స్వామివారిని హంస వాహనం పై శ్రీ సరస్వతీ దేవి గా అలకరించి తిరుమాడవీధులులో ఉత్సవం గావించారు ముందుగా ఆలయ అనువంశిక ధర్మకర్తలు నందారం వంశీయులు స్వామి వారికి మంగళ నీరాజనాలు సమర్పించారుపిమ్మట భక్తజన సందోహముల నడుమన మంగళవాయిద్యాలతో గోవింద నామస్మరణలతో పురవీధుల్లో స్వామివారిని ఉత్సవము గావించి ఆస్థాన మంటపమున కొలువుచేసి ఆరాధనాదులు నిర్వించారు.



# ఘనంగా ఆవుల రాజిరెడ్డి జన్మదిన వేడుకలు



నర్సాపూర్ (ప్రజాజ్యోతి)

కాంగ్రెస్ పార్టీ టిపిసిసి ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి పుట్టినరోజు వేడుకలను ఆ పార్టీ శ్రేణులు గురువారం ఘనంగా నిర్వహించారు.ముందుగా గుమ్మడిదల పరిధిలోని టోల్ ప్లాజా నుండి నర్సాపూర్ ప్రధాన కూడలి వరకు ర్యాలీ నిర్వహించి గజమాలతో సన్మానించారు.అనంతరం నర్సాపూర్ పట్టణ పరిధిలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో కాంగ్రెస్ కార్యకర్తలు,నాయకుల మధ్య కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు రక్తదానం చేశారు.అనంతరం ఆవుల రాజిరెడ్డి పాటను సిడి రూపంలో ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో వివిధ మండలాల





అధ్యక్షులు,నియోజకవర్గ స్థాయి నాయకులు,కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నాగసముందర్ తైబజార్ వేలం పాట,



ధారూర్ మర్చి 27(ప్రజా జ్యోతి)

మండల పరిధిలోని నాగసముందర్ గ్రామంలో ప్రతి మంగళవారం నాడు తై బజార్ కూరగాయల సంత ఉదయం 6 గంటల నుండి 10 గంటల వరకు కొనసాగుతుంది,దీనికి గాను గురువారం నాడు గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్ వేలంపాట నిర్వహించారు.ఈ వేలం పాటలో ఆరు మంది పాల్గొనగా కావాలి రాములు 68 వేల రూపాయలకు వేలంపాట పాడి దక్కించుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.చ


# తిరుమల తిరుపతి దేవస్థానం వారి శేష వస్త్ర సమర్పణ

**-లక్ష్మీ వెంకటేశ్వర స్వామికి శేష వస్త్రం సమర్పించిన టీటీడీ తరపున డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ లోకనాథం**

కొడంగల్ మార్చి 27 ప్రజా జ్యోతి న్యూస్ :

వికారాబాద్ జిల్లా పేదల తిరుపతిగా ప్రసిద్ధి చెందిన కొడంగల్ లోని శ్రీ మహ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవాలయం లో వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా టీటీడీ తిరుమల తిరుపతి దేవస్థానం వారి తరుపున పట్టు వస్త్రాలు సమర్పించడం విశేషం. గతా 54 సంవత్సరాల నుండి అనాది గా వస్తున్న శేష వస్త్ర సమర్పణ. తిరుమల వేంకటేశ్వర స్వామి కొడంగల్ వచ్చినట్టు గ ఇక్కడ భక్తుల నమకం. దేవాలయ ధర్మకర్తలు తిరుమల తిరుపతి వారి బృందం కి స్వాగతం పలికారు. టీటీడీ E.O తరుపున డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ మూర్తులకు శేష వస్త్రం (మెయిల్స్ కెల్పత్ ) సమర్పించారు.దేవాలయ అర్చకులు టిటిడి అధికారుల కి వేద ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలు అందజేసారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు , ఆలయ ఈవో భక్తజనులు తదితరులు పాల్గొన్నారు.





## బడంపేట శ్రీ రాచణ్ణ స్వామి ఆలయ 77 రోజుల హుండీ లెక్కింపు

జహీరాబాద్, మార్చ్ 27( ప్రజా జ్యోతి న్యూస్ )




నియోజకవర్గ మండల శ్రీ రాచణ్ణ స్వామి వారి దేవస్థానం బడంపేట గ్రామం కోహీర్ మండలం సంగారెడ్డి జిల్లా లో ఈరోజు మధ్యాహ్నం రెండు గంటలకు హుండీ కానుకల లెక్కింపు ప్రారంభమైంది ఇట్టి హుండీ తేదీ 03-01-2025 నుండి 27-03-2025 వరకు 77 రోజుల హుండీ ఆదాయం 341801/- అక్షరాల మూడు లక్షల నలుబది ఒక్క వేయి ల ఎనిమిది వందల ఒక్క రూపాయిలు ఆదాయం వచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ సూపరింటెండెంట్ శివరాజ్ ఆలయ కార్య నిర్వహణాధికారి శివరుద్రప్ప ఆలయ కమిటీ సభ్యులు దయానంద్ పటేల్, శ్రీపాల్, అశోక్, గోపాల్ గ్రామ పంచాయతీ కార్యదర్శి కృష్ణ గ్రామ పెద్దలు రాజయ్య, రాచయ్య, ప్రతాప్, శంకరయ్య స్వామి, భక్తులు ఆలయ అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు

## అంగరంగ వైభవంగా లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణోత్సవం

అల్లాదుర్గం మార్చి 27 (ప్రజాజ్యోతి)




అల్లాదుర్గం. అల్లాదుర్గం మండలంలోని బహిరన్ దిబ్బ గ్రామంలో వెలిసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి 26వ వార్షికోత్సవం పురస్కరించుకొని గురువారం స్వామివారికి ఘనంగా కళ్యాణం నిర్వహించారు. సందర్భంగా ఈశ్వరునికి రుద్రాభిషేకం, నవగ్రహ ఆరాధన, కాలభైరవ పూజ, ఆంజనేయ స్వామికి చంద్రం, సత్యనారాయణ వ్రతం, తో పాటు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహెూత్సవానికి గ్రామస్తులు వందల సంఖ్యలో తరలివచ్చి స్వామి వారి కల్యాణోత్సవం తిలకించారు. ఆలయ సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ప్రవీణ్ రెడ్డి , నాయకులు ప్రభు, చెన్నప్ప, వీరన్న, మల్లికార్జున్ పటేల్ , మల్లయ్య, వివిధ గ్రామాల భక్తులతో పాటు గ్రామ పెద్దలు, యువకులు, పాల్గొన్నారు.



## అంబేద్కర్ ఆశయాల కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి ఎమ్మెల్యేలు గడ్డం వివేక్,డాక్టర్ సంజీవ్ రెడ్డి





నారాయణఖేడ్:

అంబేద్కర్ రాసిన రాజ్యాంగం పరిరక్షణ కొరకు మరియు వారి ఆశయాల సాధన కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎమ్మెల్యేలు గడ్డం వివేక్ వెంకటస్వామి, సంజీవరెడ్డి అన్నారు. గురువారం మనూర్ మండలం కమలాపూర్ లో డా బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించి గజమాల వేసిన చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి , ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవ్ రెడ్డి ముందుగా నారాయణఖేడ్ పట్టణంలోని భవాని మందిర్ నుండి భారీగా బైక్ ర్యాలీతో డిజె సాంగ్ లతో యువత డాన్స్ చేస్తూ ర్యాలీగా వెళ్లారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యేలు మాట్లాడుతూ అంబేద్కర్ ఫలాలు పొందిన అన్ని రంగాల్లో ఉన్న మేధావులు, ప్రభుత్వ ఉద్యోగులు ఒకరు పదిమంది కుటుంబాల చొప్పున విద్య పరంగా,ఆర్థిక పరంగా సాయ సహకారాలు చేయాలన్నారు. బాబాసాహెబ్ ఆశయం అణగారిన వర్గాలు చదువుతోనే తలెత్తుకునే విధంగా ఎదుగుతారన్నారు. డా బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహ మన దేశం కోసం రాజ్యాంగాన్ని రచించి ప్రపంచంలోనే ఒక గొప్ప వ్యక్తిగా నిలిచారని చేసిన సేవలు మనం ఎప్పుడు మరచిపోనివన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని, బాబాసాహెబ్ అంబేద్కర్ ని కించపరిచే విధంగా పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా మాట్లాడిన తీరును ప్రజల గమనించాలని బిజెపి చేస్తున్న కుట్ర రాజకీయాలను తిప్పి కొట్టాలని అన్నారు. రాజ్యాంగ రక్షణ కోసం అందరం కలిసికట్టుగా పోరాటం చేయాలని అన్నారు. ఇప్పటివరకు 120 అంబేద్కర్ విగ్రహాలు సాయం చేశానన్నారు. మా నాన్న వెంకటస్వామి 75 వేల మందికి ఇంటి స్థలాలు ఇప్పిచ్చారన్నారు. మొన్న ఢిల్లీకి వెళ్తే మీ నాన్న మాకు సహాయం చేసిన గొప్ప వ్యక్తి అని కొని ఆడారన్నారు. ఆయన చేసిన స్ఫూర్తితో నా శక్తి సామర్థ్యాల మేరకు సహాయం చేయడంలో ముందుంటానన్నారు. అంబేద్కర్ పేరు మీద నిరుపేద విద్యార్థులకు విద్య దానం చేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమం లో ఎ. మారుతి మాజీ ఆత్మకమిటీ రాష్ట్ర డైరెక్టర్, అంబేద్కర్ విగ్రహ దాత నల్లా అదృష్ట సూర్య ప్రకాష్ అవిష్కరణ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి చెన్నురు ఎమ్మెల్యే ఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ళ సంజీవరెడ్డి ,మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ఎమ్మెల్యే సోదరుడు పట్లోళ్ళ చంద్రశేఖర్రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి, గుర్రపు మచ్చెందర్ జి ఎం ఆర్ సంస్థ చైర్మన్,ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్ తనయుడు రాకేష్ శెట్కార్, వనం మహేందర్ లీమ్ ఆరీ రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ ప్రధాన వక్తలు, దిగంబర్ కాంబ్లే సమత సైనిక్ దళ్ జాతీయ ప్రధాన కార్యదర్శి, రవిందర్ బౌద్ , మత సైనిక్ దళ్ రాష్ట్ర అధ్యక్షులు, విశ్వానాథ్ మాలమహానాడు,ఖేడ్ నియోజక వర్గ అధ్యక్షులు, నర్సింగ్ రావ్ ద్వికట్ సంగారెడ్డి, అనంతయ్య రిటైర్డ్ ప్రిన్సిపాల్, మల్లేశం మాలమహానాడు సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, దుర్గా ప్రసాద్ ఆల్ ఇండియా అంబెద్కర్ సంఘం జిల్లా ఆధ్యక్షులు, దేవయ్య ఎస్ సి కార్పొరేషన్, భలరాం కాంబ్లే బీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షులు, జి యస్ ప్రభాకర్ కురుమ సంఘం అధ్యక్షులు, రాములు విజయ డైరీ మేనేజర్, మనోహర్, ఆర్ టి సి కాంట్రాక్టర్, భీమసేనా అంబేద్కర్ ఇంచార్జీ ఖేడ్, రామచందర్ భీమవంశి కళాబృంధం జహీరాబాద్, అనుముల తుకారాం భీమ్ ఆర్మీ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల జయంతోత్సవాలను ఘనంగా నిర్వహించాలి

-కలెక్టర్ కార్యాలయంలో ఏప్రిల్ 05.11.14 తేదిలలో జరిగే మహనీయుల జయంతోత్సవాలకు సంబంధించిన సన్నాహక సమావేశం

-అడిషనల్ కలెక్టర్ మాధురి గారి అధ్యక్షతన జరిగింది

సంగారెడ్డి జిల్లా ప్రజా జ్యోతి మార్చ్ 27



ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కాశపాగ ఇమ్మయ్య మాట్లాడుతు మన మహనియులైన బాబు జగ్జీవన్ రామ్ గారు మహాత్మ జ్యోతిబా పూలే గారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి జయంతోత్సవాలను ఘనంగా నిర్వహించాలని సూచించడం జరిగింది మహనీయుల విగ్రహాల దగ్గర పర్మానేంట్ గా లైట్లను ఏర్పాటు చేయాలనీ చూచించడం జరిగింది మున్సిపల్ సిబ్బంది విగ్రహాల దగ్గర ఎప్పటికప్పుడు పరిశు భ్రంగా ఉంచడానికి ప్రయత్నం చేయాలనీ తెలియచేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ అఖిలేష్ రెడ్డి గారు బీసీ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ జగదీష్ గారు ఎస్సీ కార్పొరేషన్ ఏడి రమణ చారి గాయి సంగారెడ్డి జిల్లాలోని పలువురు దళిత బహుజన సంఘాల నాయకుల పాల్గొన్నారు ఈదె సందర్భంగా బహుజన సంఘాల నాయకులు పుల్కల్ మండలం లోని గొంగళూరు గ్రామం లో పల్లె సంజీవయ్య వారి కుటుంబ సభ్యుల పై జరిగిన దాడిని కండిస్తూ వెంటనే %ూణ% యాక్ట్ నమోదు చేసి మురళికృష్ణ ను అరెస్ట్ చేసి చట్ట పరంగా శిక్షించాలని అడిషనల్ కలెక్టర్ గారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది

## మహిళ రైతులకు రాయితీపై వ్యవసాయ పరికరాలు

వ్యవసాయధికారి శ్వేత కుమారి

కొల్చారం (ప్రజాజ్యోతి ) మార్చి 27,



మహిళా రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పరికరాలను ఇవ్వడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి శ్వేతా కుమారి తెలిపారు. రైతులకు వ్యవసాయ శాఖ ద్వారా 2024 -25 ఆర్థిక సంవత్సరానికి గాను జనరల్ , ఎస్సీ , ఎస్టీ రైతులకు 50 శాతం మరియు ఇతర రైతులకు 40 శాతం రాయితీపై వ్యవసాయ మరియు ట్రాక్టర్ పనిముట్లు రాయితీ పై ఇవ్వడం జరుగుతుంది అన్నారు. కోల్చారం మండలానికి హ్యాండ్ ఆపరేటర్ స్ప్రేయర్- 3 అందులో జనరల్ -2,ఎస్సీ - 1 , పవర్ స్ప్రేయర్ -4 ,జనరల్ - 3,ఎస్సీ/ ఏస్టి - 1, డిస్క్ హ్యారో - 2జనరల్ -1,ఎస్సీ- 1,రోటవేటర్ -1జనరల్ - 1, స్ట్ర బలర్ - 1, జనరల్ -1 కేటాయించడం జరిగింది. కావున ఆసక్తి ఉన్నటు వంటి మహిళ రైతులు వారి పేరు మీద ఉన్నటువంటి ట్రాక్టర్ యొక్క రిజిస్ట్రేషన్ పేపర్లు, ఆధార్ కార్డ్ జిరాక్స్, భూమి పట్టా పాస్ బుక్ వివరాలు , ఒరిజినల్ డిడి తో పాటుగా దరఖాస్తు ఫారాన్ని ఈ నెల 29 వ తేదీ లోపు కొల్చారం మండల వ్యవసాయ అధికారి కార్యాలయం నందు సంప్రదించవలసినదిగా వెల్లడించారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

# ఘనంగా ఆవుల రాజిరెడ్డి. జన్మదిన వేడుకలు

-కస్తూర్బా పాఠశాలలో పార్టీ శ్రేణుల పండ్ల పంపిణీ
-అపద్భాందవుడు రాజిరెడ్డి
-మండల అధ్యక్షులు మల్లేష్ గౌడ్



కొల్చారం( ప్రజాజ్యోతి )మార్చి 27,

ఆపద్బాంధవుడు ఏ ఆపద వచ్చింది నేనున్నాను అంటూ ప్రతినిత్యం నర్సాపూర్ నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండే మనసున్న మారాజు ఆవుల రాజిరెడ్డి అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేశం గౌడ్ అన్నారు. గురువారం నాడు పీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి జన్మదినం సందర్భంగా మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో ఏడుపాయల వన దుర్గ మాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండల కేంద్రమైన కొల్చారం కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం నర్సాపూర్ నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించే జన్మదిన కార్యక్రమానికి భారీగా తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ముత్యం గారి గోవర్ధన్, ట్రెజరర్ చందాపురం మధుసూదన్ రెడ్డి, సీనియర్ నాయకులు దేవన్న గారి శేఖర్, మైనార్టీ విభాగం నాయకుడు సయ్యద్ అక్రమ్, మాజీ సర్పంచ్ లక్ష్మీపతి, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండోమెంట్ మాజీ డైరెక్టర్ పంతులు సంగమేశ్వర్, పోతంశెట్టిపల్లి మాజీ సర్పంచ్ నాగరాణి నర్సింలు, గడ్డమీద శ్రీను, డాక్టర్ బాలరాజ్, నాగరాజు, నాగం రమేష్, నవీన్, దొంకన శేఖర్,విఠల్ గౌడ్, ఖలీమ్, సోహెల్, తదితరులు పాల్గొన్నారు.



# ఇసుక వేలం పాట.....!!

-ఏప్రిల్ 3వ తేదీన అక్రమంగా నిల్వ చేసిన ఇసుక వేలం...




వెల్దుర్తి ప్రజా జ్యోతి మార్చి 27.

వెల్దుర్తి మండల కేంద్రంలో ఫిబ్రవరి నెలలో అక్రమంగా నిల్వ చేసిన ఇసుకను రెవెన్యూ అధికారులు సీజ్ చేసిన విషయం విదితమే. దీంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండల రెవెన్యూ అధికారులు ఏప్రిల్ 3వ తేదీన ఉదయం 11 గంటలకు అట్టి ఇసుక కుప్పలను ప్రభుత్వ ఆదేశానుసారం, ఉప్పల కిషన్ పొలం వద్దనే వేలం నిర్వహిస్తున్నామని, వేలంపాటలో పాల్గొనాలనుకునేవారు ముందుగానే 2000 రూపాయలు డిపాజిట్ చేయవలసిందిగా వెల్దుర్తి మండల రెవెన్యూ అధికారి కృష్ణ మీడియా సమావేశంలో గ్రామస్తులకు తెలియజేశారు. ఆసక్తి గల వారు ఎవరైనా ఈ వేలం పాటలో పాల్గొనవచ్చు అన్నారు..

# ఘనంగా జననేత ఆవుల రాజిరెడ్డి జన్మదిన వేడుకలు




-కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నకాంగ్రెస్ నాయకులు




వెల్దుర్తి (ప్రజా జ్యోతి) మార్చి 27

మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ టి పి సి సి రాష్ట్ర కార్యదర్శి ఆవుల రాజు రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తల మధ్యలో కేక్ కట్ చేసి కార్యకర్తలు మిఠాయిలు పంచుతూ సంబరాలు చేసుకున్నారు. నర్సాపూర్ నియోజకవర్గ ప్రజలు మరియు కార్యకర్తలకు అను నిత్యం అండగా ఉంటున్న కాంగ్రెస్ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజి రెడ్డి కలకాలం ఆయురారోగ్యాలతో ఉండాలని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు నరేందర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, నరసింహారెడ్డి, మాజీ జెడ్పీటీసి సభ్యుడు ఆంజనేయులు,మహేష్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు అవుసుల మల్లేష్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# డివైఎఫ్ఐ క్యాలెండర్ ఆవిష్కరించిన డిఎస్పి రామ్మోహన్ రెడ్డి




జహీరాబాద్, మార్చ్ 27( ప్రజా జ్యోతి న్యూస్ )

భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) క్యాలెండర్ జహీరాబాద్ డిఎస్పి రామ్మోహన్ రెడ్డి ఆవిష్కరించారు. గురువారం డీఎస్పీ కార్యాలయంలో ఈ క్యాలెండర్ను ఆవిష్కరించిన సందర్భంగా మాట్లాడు తూ... యువత పెడదారి పట్టకుండా ఉండాలని, మంచి మార్గంలో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డి.వై.ఎఫ్.ఐ జహీరాబాద్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు దుర్గాప్రసాద్ శ్రీకాంత్ నాయకులు మహేశ్వర్ మల్లేష్ మహేష్ కృష్ణ వినోద్ కుమార్ తదితరులు, ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా అధ్యక్షుడు ఎస్ మైపాల్, తదితరులున్నారు.

# పని అనుభవ కార్యక్రమం ద్వారా విద్యార్థుల నైపుణ్యం పెంపొందుతుంది

-గ్రామీణ అంచనా పని అనుభవ కార్యక్రమం ముగింపు ప్రదర్శన సందర్భంగా విజ్ఞాన కలశాల అసోసియేట్ డీన్ డా.వి. విజయలక్ష్మి



అందోలు, మార్చ్27 (ప్రజాజ్యోతి):

పని అనుకోవ కార్యక్రమం ద్వారా విద్యార్థుల నైపుణ్యం పెంపొందుతుందని కార్యక్రమం ముగింపు ప్రదర్శన సందర్భంగా సామాజిక విజ్ఞాన కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ విజయలక్ష్మి పేర్కొన్నారు. మండలంలోని కన్సాన్ పల్లి లో గురువారం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం సామాజిక విజ్ఞాన కళాశాల విద్యార్థుల పని అనుభవ ముగింపు మరియు ప్రదర్శన ప్రోగ్రామ్ నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థులు గత కొన్ని రోజులుగా గ్రామంలో చెసిన పని అనుభవాన్ని మూల్యాంకనం చెసారు. కార్యక్రమంలో సామాజిక విజ్ఞాన కలశాల అసోసియేట్ డీన్ డా.వి. విజయలక్ష్మి , డిఎటిటిసి కోఆర్డినేటర్ రాహుల్ విశ్వకర్మ, ఎడీ ప్రతినిధి డా.కె.శ్వేత, డా.లక్ష్మి చల్లా డా. సుప్తా సర్కార్, డాక్టర్ ప్రెట్టీ రాణి, డాక్టర్ సంధ్య గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ మాణిక్యరెడ్డి, మహిపాల్, గ్రామ ఏఈవో మౌనిక, మాజీ ఎంపీటీసీ బాలయ్య, నాయకులు, గజెందర్ రెడ్డి తధితరులు అధిక సంఖ్యలో పాల్గోని ఈ కార్యక్రమం విజయవంతం చేసారు.

# ధాన్యం తూకంలో పారదర్శకంగా ఉండాలి

మెదక్ (ప్రజాజ్యోతి) మార్చి -27

యాసంగి 2024-25 వరి పంట కొనుగోలు నిమిత్తం ధాన్యము కొనుగోలు కేంద్రాలను ఏప్రిల్ మాసంలో అవసరానికి తగ్గట్టుగా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా పౌర సరఫరా శాఖ ఆధ్వర్యంలో

ఏర్పాటు చేసిన యాసంగి ధాన్యం కొనుగోలు పై అదనపు కలెక్టర్ నగేష్ తో కలిసి సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ

కొనుగోలు కేంద్రాల్లో తప్పనిసరిగా తాగు నీరు, విద్యుత్ వసతి కల్పించాలని, టార్పాలిన్లు, ప్యాడీ క్లీనర్లు, తూకం వేసే యంత్రాలు అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు.

ధాన్యం తూకంలో పారదర్శకంగా ఉండాలని, నిర్దేశించిన విధంగా కొనుగోళ్లు చేయాలని సూచించారు. నిర్దేశించిన బరువుకంటే ఎక్కువ ఎట్టి పరిస్థితుల్లోనూ చేయవద్దని ఆయన స్పష్టం చేశారు.

**మద్దతు ధరకే విక్రయించాలి**

రైతులు తాము కష్టపడి పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని పిలుపు నిచ్చారు. రైతులు తమ ధాన్యాన్ని తాలు, తప్ప లేకుండా, తేమ శాతం 17 ఉండేలా చూసుకుని,నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూకేంద్రాలకు తరలించాలని సూచించారు. ప్రభుత్వం గ్రేడ్ ఏ రకం ధాన్యానికి క్వింటాలుకు రూ.2320 , సాధారణ రకానికి రూ.2300 నిర్ణయించినందని వెల్లడించారు. నిబంధనల మేరకు రైతులు తమ ధాన్యాన్ని శుభ్రంగా తీసుకువచ్చి, మద్దతు ధర పొందాలని సూచించారు.

**ఏప్రిల్ 1 నుంచి ప్రారంభం**

రబీ సీజన్ కోతలు మొదలవుతున్న దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని 21 మండలాల్లో ఏప్రిల్ మాసం నుండి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నట్లు తెలిపారు. . ధాన్యాన్ని సేకరించేందుకు 480 కేంద్రాలు ప్రారంభించనున్నట్లు వివరించారు.. రైతులకు టోకెన్లు ఇవ్వాలని, దాని ప్రకారం

కొనుగోళ్లు చేయాలని సూచించారు. , ధాన్యం కొనుగోలు చేసినప్పుడు రైతు ఐరిస్ కూడా తీసుకోవాలని సూచించారు. ఆయా కొనుగోలు కేంద్రాలకు కేటాయించిన రైస్ మిల్లులకు ధాన్యాన్ని తరలించాలని, రైతులకు ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా శాఖల అధికారులు కొనుగోళ్లు నిత్యం పర్యవేక్షించాలని ఆదేశించారు.

అందుబాటులో పరికరాలు

జిల్లాలో అవసరం మేరకు అన్ని పరికరాలు అందుబాటులో ఉన్నాయని అదనపు కలెక్టర్ వెల్లడించారు.

టార్పాలిన్లు 14919, తూకం వేసే యంత్రాలు 700, ప్యాడీ క్లీనర్లు 500 తేమ శాతం చూసే మెషిన్లు 700 అందుబాటులో ఉన్నాయని తెలిపారు. జిల్లాలోని రైతులు వీటిని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ మద్దతు ధరకే ధాన్యాన్ని విక్రయించాలని అదనపు కలెక్టర్ సూచించారు.

జిల్లా వ్యవసాయ అధికారి , వినయ్ డి ఎం సివిల్ సప్లై జగదీష్ కుమార్, జిల్లా పౌరసరఫల అధికారి సురేష్ రెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి, యాదయ్య,డి.సి.ఒ , కరుణాకర్, లీగల్ మెట్రాలజీ అధికారి, సుధాకర్, ఆర్డీవోలు మెదక్ రమాదేవి, తూఫ్రాన్ జై చంద్ర రెడ్డి, నర్సాపూర్ మహిపాల్ రెడ్డి ఐకెపి, పిఎ సి.ఎస్, మార్కెట్ చైర్మన్లు, రైస్ మిల్లర్స్, అసోసియేషన్ రవాణా, శాఖ తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో క్షుద్రపూజల కలకలం

**వరంగల్ :** మంత్రాలకు చింతకాయలు రాలవు అని కొందరు అంటారు కదా.. ఎందుకు రాలవో చూస్తామంటున్నారు కొందరు మాయగాళ్లు. ప్రజలను నమ్మించి, మాటల్తో మాయ చేసి ఓం భీమ్ భుష్ అని మంత్రాలు మాత్రం మారడం లేదు. ప్రస్తుతం అంతరిక్షంలో రాకెట్లు దూసుకెళుతున్నాయి. అరచేతిలోనే ప్రపంచాన్ని చూడగలుగుతున్నారు. సాంకేతిక కొత్త పుంతలు తొక్కుతున్నాయి. కానీ ఇలాంటి మూఢ నమ్మకాలు రాజ్యం ఏలుతున్నాయి. చేతబడి, క్షుద్రపూజల పేరుతో జనాలను భయ భ్రాంతులకు గురిచేస్తున్నారు. తాజాగా జనగామ జిల్లాలో క్షుద్ర పూజలు కలకలం రేపాయి. ఏకంగా యువతి లోదుస్తులు క్షుద్ర పూజలలో కనిపించడంతో ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు.పాలకుర్తి గ్రామ శివారు దర్దపల్లి వాగులో గుర్తు తెలియని వ్యక్తులు క్షుద్ర పూజలు చేశారు. కోడిని బలిచ్చి, పసుపు, కుంకుమ నిమ్మకాయలతో పూజలు చేసినట్లు ఆనవాళ్లు ఉన్నాయి. క్షుద్రపూజలు చేసిన స్థలంలో యువతి లోదుస్తులు లభించాయి. యువతికి చేతబడి చేసినట్లుగా స్థానికులు అనుమానిస్తున్నారు.అయితే అర్ధరాత్రి సమయంలో మంత్రాల శబ్దాలు విని కొందరు రైతులు.. ఘటనా స్థలానికి చేరుకున్నట్లు గ్రామస్థులు చెబుతున్నారు. అక్కడ రైతులను చూసి ముగ్గురు వ్యక్తులు పారిపోయినట్లు వారు తెలిపారు. వెంటనే గ్రామస్థులు పోలీసులకు సమాచారం అందించడంతో.. ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. దీని వెనుక ఎవరున్నారు. ఆ ముగ్గులో ఉన్న దుస్తులు ఎవరివి అన్న కోణంలో పరిశీలిస్తున్నారు. ఎవరైనా యువకులు కావాలనే వశీకరణం పేరుతో ఇలాంటి చర్యలకు పాల్పడవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారుఎవరు చేశారో ఎందుకు చేశారో తెలీదు. కానీ రోడ్లపై ఇలా భయంకరమైన పద్ధతిలో పూజలు చేయడం గ్రామాల్లో సంచలనంగా మారింది. స్త్రీ ఆకారంలో ముగ్గు వేయడం.. అందులో ఓ యువతి లో దుస్తులు ఉండటం చూసి స్థానికులు



భయాందోళనకు గురవుతున్నారు. ఈ సైకో పూజలు చేస్తుంది ఎవరు? చేయిస్తుంది ఎవరు పట్టుకుని జైల్లో వేస్తే.. వీళ్ల పవర్ ఏంటో తెలుస్తుందని ప్రజలు పోలీసులను కోరుతున్నారు.మంత్రాల శబ్దం వస్తున్న వైపు నెమ్మెదిగా.. అడుగుల శబ్దం రాకుండా జాగ్రత్తగా వెళ్తున్నారు. ముందుకు వెళ్తున్నా కొద్దీ మంత్రాలు మరింత గట్టిగా వినిపిస్తున్నాయి. స్టెతస్కోప్ అవసరం లేకుండానే.. వాళ్ల గుండె చప్పుడు వాళ్లకే వినిపించేంతగా భయం పెరుగుతోంది. అయినా సరే.. వెనక్కి వెళ్లకుండా ఈ మంత్రాల సంగతేంటో తెలుసుకోవాలని నిర్ణయించుకుని ముందుకే సాగారు. కాస్త దూరం వెళ్లిన తర్వాత ఓ పొలం దగ్గర.. ముగ్గురు వ్యక్తులు కూర్చుకుని కనిపించారు. వాళ్లు అక్కడ ఏం చేస్తున్నారో తెలుసుకునేందుకు కాస్త వేగంగా అడుగులు వేసేసరికి.. ఆ అలజడి విన్న ముగ్గురు రైతులను చూశారు. ఇంకేముంది.. అన్నీ అక్కడే వదిలేసి మెరుపు వేగంతో అక్కడి నుంచి పారిపోయారు. వాళ్లను పట్టుకునేందుకు రైతులు కూడా ప్రయత్నించారు కానీ.. ఫలితం లేకపోయిందిఅప్పటివరకు ఆ ముగ్గురు కూర్చున్న దగ్గరి సన్నివేశం చూసి.. రైతులకు గుండెలు కడుపులోకి జారిపోయాయి. అక్కడ ఆ ముగ్గురు చేసింది.. మీరనుకున్నట్టుగానే క్షుద్రపూజే. అచ్చంగా పొలిమేర సినిమాలో చేసినట్టుగానే.. పసుపు, కుంకుమ, గులాల్‌తో ముగ్గేసి.. అందులో నిమ్మకాయలు పెట్టి, కోడిని కూడా బలిచ్చారు. అవన్నీ చూసి రైతులు భయపడగా.. అక్కడున్న మరో ఐటమ్ చూసి ఆశ్చర్యం కలిగింది. అదే.. అమ్మాయి లోదుస్తులు. అక్కడ క్షుద్రపూజ చేస్తున్నారు అందులో అమ్మాయికి చెందిన లోదుస్తు లు ఉన్నాయంటే.. వాళ్లు ఎవరో యువతి మీద ఈ బ్లాక్ మ్యాజిక్ ప్రయోగిస్తున్నారని రైతులకు అర్థమైంది.గుండెలు గులాబ్ జాములయ్యే ఈ ఘటన.. జనగామ జిల్లాలోని పాలకుర్తి గ్రామ శివారు దర్దపల్లి వాగులో చోటుచేసుకుంది. ఈ క్షుద్ర పూజల విషయం గ్రామంలో తెలియటంతో.. గ్రామస్తులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. అసలు ఆ క్షుద్రపూజలు చేసిన ముగ్గురు వ్యక్తులు ఎవరూ..? వాళ్లు ఏ అమ్మాయి మీద బ్లాక్ మ్యాజిక్ చేశారన్నది.. ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.ప్రపంచమంతా విజ్ఞానంతో అంతరిక్షంలోకి వెళుతుంటే.. మన వాళ్లు మాత్రం ఇప్పటికీ పసుపు, కుంకుమ, నిమ్మకాయలు, నల్లకోడి, వెంట్రుకలు అంటూ క్షుద్రపూజలు, బ్లాక్ మ్యాజిక్ అంటూ ఇంకా అర్ధరాత్రులు భయపెట్టే విన్యాసాలు చేస్తూనే ఉన్నారు. వాటిని చూస్తూ జనాలు భయపడుతూనే ఉన్నారు. అందులోనూ.. ఈ తాజా ఘటనలో ఓ అమ్మాయికి చెందిన లోదుస్తులతో క్షుద్రపూజలు చేస్తున్నారంటే.. ఎంతకు దిగజారిపోయారన్నది అర్థం చేసుకోవచ్చు ముగ్గులు, నిమ్మకాయలు వేసి క్షుద్ర పూజలు చేయడం ఇటీవల ఎక్కడ బడితే అక్కడ దర్శనమిస్తున్నాయి. ఇదంతా ఓ పెద్ద మూఢ నమ్మకం అని వివరించనా.. కొంత మంది మాత్రం మూర్ఖంగా వ్యవహరిస్తూ.. ఇలాంటి పూజలు నిర్వహిస్తున్నారు. గుప్త నిధుల కోసం, ప్రత్యర్థులను నాశనం చేయడం కోసం క్షుద్రపూజలకు పాల్పడుతున్నారు కొందరు మూర్ఖులు.